


నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
ఖమ్మం
గురువారం | 02 నవంబర్ 2023 | www.navatelangana.com

## రేపు నామినేషన్స్ ప్రక్రియ షురూ

- పకడ్బందీ ఏర్పాట్లు చేసిన రిటర్నింగ్ అధికారులు
- ఉదయం 11 గంటల నుండి మధ్యాహ్నం 3 వరకు నామినేషన్లు స్వీకరణ

5లో...



## పాలస్తీనాపై ఇజ్రాయిల్ యుద్ధం ఆపాలి

- బుగ్గవీటి సరళ, బొంతు రాంబాబు
- జిల్లా ప్రజా సంఘాల ఐక్య వేదిక ఆధ్వర్యంలో మానవహారం

4లో...





### సీతారామా ప్రాజెక్టు ద్వారా ఇల్లందు, టేకులపల్లికి

# నీరందిస్తాం..

- మోటర్లకు మీటర్లు పెట్టకపోతే బడ్జెట్ కట్ చేస్తామన్నది కేంద్రం
- తల తెగిపడినా ఆ పనిచేయను
- ధరణి పోర్టల్‌లో ఎవరి భూమి వారిపేరనే ఉంది
- కొమరారం మండలం చేస్తాం
- హరిప్రియ నా బిడ్డలాంటిది.. ప్రజల కోసం పనిచేస్తోంది
- ఇల్లందు ప్రజా ఆశీర్వాద సభలో సీఎం కేసీఆర్

**నవతెలంగాణ-ఇల్లందు**

"ఉద్యమాల గడ్డ ఇల్లందు. ఎన్నికలొస్తాయి పోతాయి. ఎవరో ఒకరు ఎన్నిక కావడం ఖాయం. 75 ఏండ్ల స్వాతంత్ర్యంలో రాజకీయ పరిణతి రావాలి. ఒక ఒరవడిలో ఉండాలి. ప్రలోభాలకు గురికాకుండా ఆలోచించి ఓటు వేయాలని సీఎం కేసీఆర్ అన్నారు. సీతారామ ప్రాజెక్టుకు లిఫ్ట్ పెట్టాలని టేకులపల్లి, ఇల్లందు మండలాలకు నీరందించాలని హరిప్రియ కోరుతున్నారని ఎత్తున్న మండలాలు తడుపుతామన్నారు. మండల పరిధిలోని సుదిమళ్ళ సమీపంలో బుధవారం ఏర్పాటు చేసిన ప్రజా ఆశీర్వాద సభలో ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. సత్యం అసత్యం తెలుసుకుని ఓటు వేస్తే ప్రజలు గెలుస్తారు. లేకపోతే రాష్ట్రం బాగుపడదు. తెలంగాణ కోసం పోరాడి గెలిచినందునే చెబుతున్నా.

మిగతా 2లో...







### ఎన్నికలైన తెల్లారే

# దళిత బంధు ఇస్తాం

- 'సీతారామ' నా గుండెకాయ లాంటిది
- ఉమ్మడి ఖమ్మానికి వరప్రదాయిని కానుంది
- బీఆర్ఎస్ విజయాన్ని ఏ శక్తి ఆపలేదు
- మూడోసారి నేనే సీఎం, నాలుగోసారి సండ్రే విన్
- జిల్లాలో ఇద్దరు కరటక దమనకుల వల్ల ఏమీ కాదు
- సత్తుపల్లి నియోజకవర్గ ప్రజా ఆశీర్వాద సభలో కేసీఆర్



**నవతెలంగాణ-సత్తుపల్లి**

ఎన్నికలయిన తెల్లారినుంచే సత్తుపల్లి నియోజకవర్గంలో దళితబంధు పథకాన్ని షురూ చేస్తామని, ఎంపికయిన లబ్ధిదారులకు 100శాతం అందిస్తామని రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ స్పష్టం చేశారు. ఎన్నికల కోసం తీసుకొచ్చిన పథకం కాదన్నారు. అసలు దళితబంధు పెట్టమని నన్నెవరూ అడగలేదన్నారు. గతంలో సిద్దిపేటలో నేను చేపట్టిన దళిత చైతన్యజ్యోతి కార్యక్రమ స్ఫూర్తితోనే దళితబంధును తీసుకొచ్చానని కేసీఆర్ తెలిపారు. బుధవారం కల్లూరులో జరిగిన సత్తుపల్లి నియోజకవర్గ ప్రజా ఆశీర్వాద సభలో కేసీఆర్ ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. స్వాతంత్ర్యం వచ్చాక 75 యేండ్ల క్రితం దళితులు వివక్షకు గురయ్యారని, వారి ఆర్థిక స్థితిగతులను మార్చే ఆలోచన ఏ పార్టీ చేయలేదన్నారు. 50 యేండ్లకు పైగా పాలించిన కాంగ్రెస్ కూడా దళితలను పట్టించుకున్న పాపాన పోలేదని

మిగతా 2లో...



8లో...

## ఈ గడ్డ మీద పుట్టిన మీ బిడ్డను ఆశీర్వదించండి

# పాలేరు బరిలో సీపీఐ(ఎం)

- ఎర్రజెండా ఔన్నత్యాన్ని చాటండి
- పాలేరు ప్రజలు ధన రాజకీయాలను తిప్పి కొట్టాలి
- సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు సభ్యులు బండి రమేష్




**నవతెలంగాణ-ఖమ్మం**

రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో పాలేరు నియోజకవర్గం నుండి సీపీఐ(ఎం) పోటీ చేస్తుందని పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బండి రమేష్ తెలియజేశారు. బుధవారం స్థానిక సుందరయ్య భవనం నందు జరిగిన పాలేరు నియోజకవర్గ స్థాయి సోషల్ మీడియా కమిటీ సమావేశంలో వారు ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ రానున్న ఎన్నికల్లో ప్రజలు బీఆర్ఎస్ కాంగ్రెస్ అభ్యర్థులు అవలంబిస్తున్న ధన రాజకీయాలను తిప్పి కొట్టాలని పిలుపునిచ్చారు. పాలేరులో పార్టీ అభ్యర్థి విజయానికి ప్రతి కార్యకర్త కృషి చేయాలని అన్నారు. ఎర్రజెండా

మిగతా 3లో...

## బీఆర్ఎస్‌తోనే మధిర అభివృద్ధి

బీఆర్ఎస్ అభ్యర్థి లింగాల కమల్ రాజు

4లో...



నవతెలంగాణ
ఖమ్మం
2
గురువారం | నవంబర్ 02 2023 | www.navatelangana.com

# టీఎస్‌పీఎస్సీ వైఫల్యం వల్లే ప్రవళిక ఆత్మహత్య

- కాంగ్రెస్ ఖమ్మం అభ్యర్థి తుమ్మలకు సంపూర్ణ మద్దతు
- తెలంగాణ యువజన సింహగర్జన మహాసభలో ప్రొఫెసర్ కోదండరాం



**నవతెలంగాణ-ఖమ్మం**

టీఎస్‌పీఎస్సీ వైఫల్యం అవినీతి ప్రభుత్వం వల్ల ప్రవళిక ఆత్మహత్య చేసుకుందని, కాంగ్రెస్ ఖమ్మం అభ్యర్థి తుమ్మలకు సంపూర్ణ మద్దతు తెలుపుతున్నామని ప్రొఫెసర్ కోదండరాం అన్నారు. బుధవారం ఖమ్మంలోని తెలంగాణ యూత్ జాయింట్ యాక్షన్ కమిటీ తెలంగాణ యువజన సింహ గర్జన మహాసభ నిర్వహించారు. ఈ సభలో కోదండరాం మాట్లాడుతూ కాంగ్రెస్ ఖమ్మం అభ్యర్థి తుమ్మలకు సంపూర్ణ మద్దతు ఉంటుందని, తుమ్మల విజయం కోసం సంఘీ భావంగా ఈ సభకు వచ్చామని తెలిపారు. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటుతో జీవితాలు మారుతాయని కలలు కన్న యువతకు కేసీఆర్ అన్యాయం చేశారని ఆరోపించారు. టీఎస్‌పీఎస్సీ వైఫల్యం అవినీతి ప్రభుత్వం వల్ల ప్రవళిక ఆత్మహత్య చేసుకున్నారని తెలిపారు. యువత భవిష్యత్తు నాశనం చేస్తూ ఊరూరా బెల్ట్ షాప్‌లు పెట్టి మద్యంకు బానిసలుగా మార్చారన్నారు. అవినీతి అరాచక నియంత కేసీఆర్ ప్రభుత్వాన్ని గద్దెదించాలని పిలుపునిచ్చారు. కాంగ్రెస్ పార్టీ గెలుపుతోనే ప్రజాస్వామిక తెలంగాణ సాధ్యం అన్నారు. మాజీ మంత్రి, కాంగ్రెస్ ఖమ్మం అభ్యర్థి తుమ్మల నాగేశ్వరరావు మాట్లాడుతూ తనకు మద్దతు ప్రకటించిన ప్రొఫెసర్ కోదండరాంకి కృతజ్ఞతలు తెలిపారు. తెలంగాణ ఉద్యమానికి రథ సారధిగా కోదండరాం చరిత్రలో నిలిచారని, పదవుల కోసం పాకులాడే వ్యక్తి కాదని, నిరంతరం తెలంగాణ ప్రయో జనం కోసం పాటుపడే మేధావి కోదండరాం నినదించిన ప్రజాస్వామిక తెలంగాణ కాంగ్రెస్ గెలుపుతోనే సాధ్యమన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నగర అధ్యక్షులు జావిద్, మాజీ ఎమ్మెల్సీ బాలసాని లక్ష్మీనారాయణ, కార్పొరేటర్ కమర్తపు మురళి తదితరులు పాల్గొన్నారు.

## ఇజ్రాయిల్ దాడులను ఖండిస్తూ ప్రదర్శన

**నవతెలంగాణ-తల్లాడ**

పాలస్తీనాపై ఇజ్రాయిల్ దాడులను ఖండిస్తూ.. దాడులను నిలిపివేయాలని మండల కేంద్రంలో ప్రజాసంఘాల ఆధ్వర్యంలో బుధవారం ప్రదర్శన నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా రైతు సంఘం అధ్యక్షులు, తల్లాడ మండల ఇంచార్జ్ మాదినేని రమేష్ మాట్లాడారు. వెంటనే ప్రపంచ దేశాలన్నీ ముక్తకంఠంతో ఈ దాడులను ఖండించి శాంతిని నెలకొల్పి బాధితులను ఆదుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రైతు సంఘం జిల్లా నాయకులు శీలం సత్యనారాయణరెడ్డి, శీలం పకీరమ్మ, నల్లమోతు మోహన్‌రావు, అయినాల రామలింగేశ్వరరావు, పులి వెంకట నరసయ్య తదితరులు పాల్గొన్నారు.

## బీఆర్ఎస్ విస్తృత ప్రచారం

**నవతెలంగాణ-వైరాటౌన్**



బీఆర్ఎస్ వైరా నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి బానోత్ మదన్ లాల్ విజయాన్ని కాంక్షిస్తూ వైరా మున్సిపాలిటీ పరిధిలోని 12, 13 వార్డులలో బుధవారం ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వైరా మున్సిపాల్టీ వైస్ చైర్మెన్ ముల్లపాటి సీతారాములు, కట్ట కృష్ణార్జునరావు, వనమా విశ్వేశ్వరరావు, మాదినేని సునీత, డాక్టర్ కోటయ్య, మద్దెల రవి, బాణాలు వెంకటేశ్వరరావు, షేక్ బీబాసాహెబ్ మాదినేని ప్రసాదరావు, మిట్టపల్లి సత్తిబాబు తదితరులు పాల్గొన్నారు.

## విద్యుత్ షాక్‌తో రైతు మృతి

**నవతెలంగాణ-పెనుబల్లి**



పెనుబల్లి మండల కేంద్రంలోని సోమలా నాయక్ తండాకు చెందిన రాంబాబు(40) బుధవారం విద్యుద్ఘాతంతో మృతి చెందారు. సాగర్ కాల్వ వద్ద ఉన్న తన మోటార్ స్విచ్ ఆన్ చేయడంతో మోటార్ బోర్డుకు విద్యుత్ ప్రవహించి షాకుకు గురై అక్కడికక్కడే మృతి చెందాడు. తనకున్న కొద్దిపాటి భూమిని వరి పంట వేయడంతో పాటు మరో మూడు ఎకరాల భూమిని కౌలుకు తీసుకొని సేద్యం చేస్తున్నాడు. మృతునికి ముగ్గురు కుమార్తెలు, భార్య ఉన్నారు. మృతదేహాన్ని పెనుబల్లి ప్రభుత్వ వైద్యశాలకు తరలించి పంచనామా నిర్వహించారు. ఈ సంఘటనపై పెనుబల్లి ఎస్ఐ సూరజ్ కేసునమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

మహారాజశ్రీ స్పెషల్ అసిస్టెంట్ ఏజెంట్
మరియు సబ్ డివిజనల్ మేజిస్ట్రేట్
మొబైల్ కోర్టు భద్రాచలం
ఒ.యస్ నెంబర్ : 313/2023
బిట్వీన్ :
వాదం వరలక్ష్మి @ పల్లి వరలక్ష్మి
....వాది
మరియు
ఎవరికీ సంబందించినచో వారికి
....ప్రతి వాదులు
యావన్మందికి తెలియజేయునది ఏమనగా మా క్లయింట్ అయిన వాదం వరలక్ష్మి @ పల్లి వరలక్ష్మి భర్త సత్యం ఇంటి నెంబర్ :1-94 సూరవీడు (G.P) సూరవీడు గ్రామం వెంకటాపురం మండలం ములుగు జిల్లా పైన తెలిపిన నా క్లయింట్ యొక్క అమ్మ గారు అయిన పల్లి పావమ్మ గారు ది :22-5-2021న అనారోగ్యంతో/వృధాప్యం కారణం గా మరణించినారు కావున నా క్లయింట్ అయిన వాదం వరలక్ష్మి @ పల్లి వరలక్ష్మి బ్యాంకు నగదు ఇన్సూరెన్స్ మరియు రెవిన్యూ రికార్డ్స్ నందు పేరు నమోదు చేయించుట కొరకు గాను పిటిషనర్ వారసులుగా ధ్రువీకరించుటకు గాను లీగల్ హేర్స్ కొరకు పై దావా నెంబర్ : 313/2023 ను దావా దాఖాలు చేసియున్నారు. అట్టి దావా కోర్టు ఉత్తర్వులమేరకు ప్రకటన తెలియజేయుచున్నాము ఇట్టి దావా విషయంలో ఎవరికైనా ఎట్టి ఆక్షేపణలు కానీ అభ్యంతరములు కానీ ఉన్న యెడల ది : 23-11-2023 న ఉదయం 10-30 గంటలకు పై కోర్టు నందు స్వయంగా గాని న్యాయవాది ద్వారా గాని అభ్యంతరములు తెలియచేసుకొనవచ్చును లేనిచో కోర్టు వారు పిటిషనర్ కు వారసులుగా సర్టిఫికెట్ మంజూరు చేయగలదు
//కోర్టు వారి అనుమతితో //
ఇట్లు
యం.వి. రమణ @ రమ
భద్రాచలం — అడ్వకేట్, భద్రాచలం
ది:1-11-2023 — సెల్ : 6281668514



## బాలోత్సవ్ బ్రోచర్ ఆవిష్కరణ

**నవతెలంగాణ-మధిర**

రామభక్త సీతయ్య కళాపరిషత్ మధిర వారి 26వ" జాతీయ మధిర బాలోత్సవ్ - 2023" పోటీల బ్రోచర్‌ను బుధవారం అధ్యక్షులు పుతుంబాక శ్రీకృష్ణ ప్రసాద్, సెక్రటరీ మధిర బాబ్లా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా నవంబర్ 13,14 తేదీలలో, బంజారా కాలనీలో ఉన్న శ్రీ వేంకటేశ్వర స్వామి వారి కళ్యాణ మండపంలో, పోటీలు నిర్వహిస్తున్నట్టు తెలిపారు. 13వ తేదీ ఉదయం 10 గంటలకు శాస్త్రీయ నృత్యాలు, జానపద నృత్యాలు ఉంటాయన్నారు. 14వ తేదీన, నీతి పద్యాలు, నీ సత్తా చాటుకో, పోటీలు జరుగుతాయని తెలిపారు.

# ఎన్నికలైన తెల్లారే దళిత బంధు ఇస్తాం...





**మొదటి పేజీ తరువాయి**

కేసీఆర్ మండిపడ్డారు. అందుకే తాను దళితుల తలరాతను మార్చేందుకు ఈ పథకాన్ని తీసుకురావడం జరిగిందన్నారు. ఈ నేపథ్యంలో నా దళిత సోదరులు బీఆర్ఎస్ ప్రభుత్వాన్ని మళ్లీ అధికారంలోకి తీసుకురావడనికి బాధ్యత తీసుకోవాలని సత్తుపల్లి సభ ద్వారా దళిత సోదరులకు కేసీఆర్ విజ్ఞప్తి చేశారు. సీతారామ ప్రాజెక్టు అనేది నా మదినుంచి వచ్చిన ఆలోచనన్నారు. ఉమ్మడి ఖమ్మం జిల్లాకు సీతారామ వరప్రదాయిని కానుందన్నారు. యేడాదిలోగా సీతారామను పూర్తిచేసి ఆ నీళ్లను పాలేరు రిజర్వాయరు ద్వారా ఉమ్మడి జిల్లాను సస్యశ్యామలం చేయడం జరుగుతుందన్నారు. బీఆర్ఎస్ విజయాన్ని ఆపే శక్తి ఎక్కడా ఉండదన్నారు. వచ్చేది బీఆర్ఎస్సేనని మూడోసారి నేనే సీఎం, సత్తుపల్లి ఎమ్మెల్యేగా నాలుగోసారి సండ్ర వెంటవీరయ్యేనని కేసీఆర్ కుండబద్దలగొట్టారు. ఈ జిల్లాలో ఇద్దరు కరటక దమనకులున్నారని, వారివల్ల ఈ జిల్లాలో ఊడేదేదీ లేదన్నారు. నాలుగు డబ్బులు సంపాదించగానే కండ్లునెత్తికెక్కి మాట్లాడుతున్నారన్నారు. అందులో ఒకరు అసెంబ్లీ గేట్ దాటనీయయని ప్రగల్భాలు పలుకుతున్నారని, వారి ఆటలు సాగవన్నారు. సభకు వచ్చిన ప్రజలను బట్టిచూస్తే నాకో విషయం అర్థమవుతుందని, సండ్ర వెంకటవీరయ్య 70 నుంచి 80వేల ఓట్ల మెజార్టీతో విజయం సాధిస్తాడని ఇందులో డౌటే లేదన్నారు. సత్తుపల్లి నియోజకవర్గం చైతన్యవంతమైన ప్రాంతమన్నారు. ఇక్కడి ప్రజలు చైతన్యవంతంగా ఆలోచన చేస్తారన్నారు. ఎన్నికల్లో ఎవరెవరో పోటీచేస్తారని, అందులో మనం ఎన్నుకొనే వ్యక్తి వ్యక్తిత్వం, మంచితనం, ప్రజల బాగోగులు గురించి ఆలోచిస్తాడా అనే విషయాలను పరిగణలోకి తీసుకొని ఓటెయ్యాలన్నారు. అంతేగాని ఎవడో చెప్పాడని, మా కులపోడని ఓట్లేసే పద్దతి ప్రతి ఓటరు ఆలోచన చేయాలన్నారు. సండ్ర వెంకటవీరయ్యను సత్తుపల్లి ప్రజలు అత్యధిక ఓట్ల మెజార్టీతో గెలిపించి సత్తుపల్లి సత్తాను చాటాలని కేసీఆర్ ప్రజలను కోరారు.

**15 యేండ్లుగా సాధారణ కార్యకర్తలా సేవలందించా... సండ్ర వెంకటవీరయ్య**

మూడుసార్లు ప్రజలిచ్చిన అవకాశాన్ని నియోజకవర్గ అభివృద్ధికి పాటుపడ్డానని, ప్రజలకు 15 యేండ్లుగా ఓ సాధారణ కార్యకర్తలా సేవలందించుకుంటూ మీ కుటుంబంలో ఒకడిగా ఉన్నానని సత్తుపల్లి అసెంబ్లీ బీఆర్ఎస్ అభ్యర్థి సండ్ర వెంకటవీరయ్య అన్నారు. నియోజకవర్గాన్ని అభివృద్ధిలో మరింత ముందుకు తీసుకెళ్లడానికి కేసీఆర్ ఇచ్చిన పిలుపుకు ఆయనతో కలిసి నడిచానన్నారు. సత్తుపల్లి నియోజకవర్గ అభివృద్ధికి రూ. 1000కోట్లు ఇచ్చిన అభివృద్ధి ప్రదాత కేసీఆర్ అన్నారు. సత్తుపల్లిలో 100 పడకలు, కల్లూరు, పెనుబల్లిలో 50 పడకల చొప్పున ఆసుపత్రులు ఇచ్చిన కేసీఆర్ గొప్ప మానవతావాది కేసీఆర్ అని అన్నారు. సమాజంలో ఉన్న అన్ని సామాజిక వర్గాలకు కమ్యూనిటీ భవనాలు నిర్మించి ఇచ్చిన కేసీఆర్ అభినవ అంబేద్కర్‌డని కొనియాడారు. 30వేల దళిత కుటంబాలకు దళితబంధు అందించనున్న దళిత బాంధవుడు కేసీఆర్ అని సండ్ర స్పష్టం చేశారు. కేసీఆర్ ఏ పథకాన్ని తీసుకొచ్చినా అందులో మానవీయ కోణం ఉంటుందన్నారు. ఈ సభలో రవాణా మంత్రి పువ్వాడ అజయకుమార్, ఎంపీ నామ నాగేశ్వరరావు, రాజ్యసభ సభ్యులు బండి పార్థసారధిరెడ్డి, ఎమ్మెల్సీ, బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు తాతా మధు, ఎమ్మెల్సీలు మధుసూదనాచారి, రఘోత్తమరెడ్డి, జిల్లా గ్రంథాలయ సంస్థ ఛైర్మెన్ కొత్తూరు ఉమామహేశ్వరరావు, డీసీఎంఎస్ ఛైర్మెన్ రాయల శేషగిరిరావు, మున్సిపల్ ఛైర్మెన్ కూసంపూడి మహేశ్, ఐదు మండలాల ఎంపీపీలు దొడ్డా హైమవతిశంకరరావు, లక్కినేని అలేఖ్యవినీల్, పగుట్ల వెంకటేశ్వరరావు, దొడ్డా శ్రీనివాసరావు, నాయకులు, కార్యకర్తలు భారీ సంఖ్యలో సుమారు 35వేల మంది ప్రజలు ఈ సభలో పాల్గొన్నారు.



మధుప్రియ ఆటాపాట

## సీతారామా ప్రాజెక్టు ద్వారా ఇల్లందు, టేకులపల్లికి నీరందిస్తాం..

**మొదటి పేజీ తరువాయి**

అభ్యర్థి చరిత్ర వెనుక ఉన్న పార్టీ ఏమిటి ఆలోచించాలన్నారు. మంచివారు గెలిస్తే మంచి ప్రభుత్వం వస్తుంది. చెడ్డవారు గెలిస్తే చెడు ప్రభుత్వం ఏర్పడుతుంది గోల్‌మాల్ కావద్దన్నారు. కూరగాయలు చూసి ఏరుకుంటాం. కుండ కొట్టి చూస్తాం. అమూల్యమైన ఓటు కూడా సన్యాసికా మంచి మనిషిగా అనేది ఆలోచించి చూడాలన్నారు.

**పదేళ్లలో వంద మంచి పనులు చేశాం**

'ప్రభుత్వం ఏర్పడిన పదేళ్ళలో వంద మంచి పనులు చేశాం. మాన్యిఫెస్టోలో లేనివి ఎన్నో పథకాలు అమలు చేశామన్నారు. వాటిలో దళిత బంధు, మంచినీరు, రైతు భీమా అమలు చేశామన్నారు. గతంలో కరెంట్ ఎప్పుడు పోతుందో ఎప్పుడు వస్తుందో తెలియదన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వంలో దేశంలోనే 24 గంటలు కరెంట్ ఇస్తున్నారమన్నారు. రైతుల మోటార్లకు మీటర్లు పెట్టాలని కేంద్రం ఆదేశించింది. పెట్టకపోతే బడ్జెట్‌లో కోత విధిస్తామంది. తల తెగినా ఆ పనిచేయన్నారు. బీజేపి, మోడీ అంటె రైల్వే, ఓడరేవులు అన్ని ప్రయివేటేన్నారు. చివరికి ఏమి చేస్తారో తెలియదన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వంలో 15వేల కుంటుంబాలకు 48,300 పోడు పట్టాం, రైతులపై కేసులు రద్దుచేసి రైతు బంధు ఇచ్చామన్నారు. గుండాల లాంటి చోట్లనే త్రీ ఫేస్ విద్యుత్ ఇచ్చామన్నారు. ఇల్లందు పట్టణాన్ని రూ.400 కోట్లతో ఎంతో అభివృద్ధి చేశామన్నారు. కొమరారం కొత్త మండలం చేయాలని హరిప్రియ కోరుతోంది. ప్రజల కోసమే కొన్ని పనులు అడిగారు బాగా పనిచేస్తోంది. బిడ్డిలాంటిది హరిప్రియ. రాబోయే ప్రభుత్వంలో తప్పక చేస్తామన్నారు.

**సీతారామా ప్రాజెక్టు ద్వారా టేకులపల్లి, ఇల్లందుకు నీరందింస్తాం**

రానున్నది బీఆర్ఎస్ ప్రభుత్వమేనని సీఎం కేసీఆర్ అన్నారు. రాష్ట్రంలో పంట అపారంగా పండింది. రాష్ట్రంలో 93 లక్షల రేషన్ కార్డులున్నాయి. వారందరికీ మార్చి 2024 నుండి సన్న బియ్యం పంపిణీ చేస్తామన్నారు. సీతారామ ప్రాజెక్టుకు లిఫ్ట్ పెట్టాలని టేకులపల్లి, ఇల్లందు మండలాలకు నీరందించాలని హరిప్రియ కోరుతున్నారని ఎత్తున్న మండలాలు తడుపుతామన్నారు. తండాలు పంచాయితీలు అయ్యాయని మౌలిక వసతులు పెరిగాయన్నారు.

**కారు గుర్తుకు ఓటేసి హరిప్రియను భారీ మెజారిటీతో గెలిపించాలి**

'కొందరికి అహంకారం పెరిగింది. అసెంబ్లీ గడప దాటనివ్వనని సన్నాసి అంటాడు. రైతు బంధు దుబారాని ఉత్తం కుమార్ అంటారు. ప్రజలకు ఉపయోగపడే అనేక పనులు చేశామన్నారు. పనిచేసే ప్రభుత్వాన్ని చూడాలని కారు గుర్తుకు ఓటేసి ఇల్లందు నియోజకవర్గంలో హరిప్రియకు భారీ మెజారిటీ తెవాలని ప్రజలకు కోరారు. ఈ సభలో మంత్రి అజయ్, పినపాక ఎంఎల్ఏ విప్ రేగా కాంతారావు, కొత్తగూడెం ఎంఎల్ఏ వనమా వెంటకటేశ్వరరావు, రాజ్య సభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర, మహబూబాబాద్ ఎంపి కవిత, జెడ్పి ఛైర్ పర్సన్ బిందు, మున్సిలప్ ఛైర్మెన్ డివి, వైస్ ఛైర్మన్ జాని, గ్రంథాలయ సంస్థ అధ్యక్షులు దిండిగాల, మార్కెట్ కమిటీ ఛైర్మెన్ హరిసింగ్ నాయక్ పాల్గొన్నారు.

## పాలేరు బరిలో సీపీఐ(ఎం)

**మొదటి పేజీ తరువాయి**

ఔనత్యాన్ని చాటే విధంగా ప్రతి ఒక్కరూ పనిచేయాలన్నారు. పాలేరు నియోజకవర్గంలో ప్రస్తుతం పోటీ చేస్తున్న అభ్యర్థులు తమ స్వలాభం కోసం రాజకీయాలను భ్రష్టు పట్టిస్తున్నారని అన్నారు. మతం, డబ్బు, అవకాశవాద విధానాలతో ఎన్నికల్లోకి దిగుతున్నారన్నారు. ప్రజాస్వామ్యంలో డబ్బులతో ఓట్లు కొనుక్కోవచ్చు అనుకునే వారికి పాలేరు నియోజకవర్గ ప్రజలు తగిన బుద్ధి చెప్పాలని ప్రజాస్వామ్య పద్ధతిలో నిజాయితీగా నిక్కచ్చిగా రాజకీయాలు చేస్తున్న వారికి పట్టం కట్టి రాష్ట్రంలోనే ఒక సంచలన తీర్పుని పాలేరులో ఇవ్వాలని వారు కోరారు. ఈ ఎన్నికల్లో వామపక్ష అభ్యర్థులను గెలిపించి ప్రజాస్వామ్యాన్ని కాపాడాలని కోరారు. ఈ కార్యక్రమంలో సోషల్ మీడియా రాష్ట్ర నాయకులు పిట్టల రవి, సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు ఎస్. నవీన్ రెడ్డి, సోషల్ మీడియా నియోజకవర్గ బాధ్యులు బోడపట్ల కార్తీక్, పొన్నం వెంకటరమణ, యమిని ఉపేందర్, వేటుకూరి సతీష్, ఉమేష్, నేరుసుల వెంకటేష్, ప్రవీణ్, పందిరి వీరారెడ్డి, తాటి వెంకటేశ్వర్లు, నరేష్ కుమార్, లెనిన్ పాల్గొన్నారు.

## సీపీఐ(ఎం) నాయకులు కోటేశ్వరరావుకి పరామర్శ

**నవతెలంగాణ-బోనకల్**

అనారోగ్యంతో బాధపడుతున్న మండల పరిధిలోని జానకిపురం గ్రామ సీపీఐ(ఎం) నాయకులు ఆళ్ల కోటేశ్వరరావును పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు చింతలచెరువు కోటేశ్వరరావు, మండల కార్యదర్శి దొండపాటి నాగేశ్వరరావు, వ్యవసాయ కార్మిక సంఘం మండల కార్యదర్శి బంధం శ్రీనివాసరావు, నాయకులు కర్లకుంట నరేష్, షేక్ నాగుల్ మీర బుధవారం జానకిపురం గ్రామంలో పరామర్శించారు. త్వరగా కోలుకోవాలని వారు ఆకాంక్షన వ్యక్తం చేశారు.

## ఈ గడ్డ మీద పుట్టిన మీ బిడ్డను ఆశీర్వదించండి

**మొదటి పేజీ తరువాయి**

గుర్తుచేశారు. కుల, మత, రాజకీయాలకు అతీతంగా ప్రజలకు అందుబాటులో ఉండి సేవ చేశానని వివరించారు. పాలేరు నియోజకవర్గంలో ప్రజలందరిని, అన్ని రాజకీయ పార్టీల వారిని ఓటు అడిగే హక్కు తనకు మాత్రమే ఉందన్నారు. బీఆర్ఎస్ మరో సారి అధికారంలోకి వస్తే రైతు భీమా మాదిరిగానే భూమి లేని వారికి, కూలీలకు కేసీఆర్ భీమా అమలు చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ బెల్లం ఉమ, జడ్పీటీసీ యండపల్లి వర ప్రసాద్, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు బెల్లం వేణుగోపాల్, సుడా డైరెక్టర్ గూడ సంజీవరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

---

**IN THE COURT OF THE PRINCIPAL JUNIOR CIVIL JUDGE AT KHAMMAM**
**0.S.NO 773 OF 2020**

Between:-
Amaraneni @ Parcha Leela
Represent by her mother and G.P.A holder Smt. Amaraneni Laxmi, Age: 60 years, Occu: Household, R/o.H.No.7-2-311, Dwaraka Nagar, Khammam Municipal Corporation and District
...Plaintiff

AND

Gundala Praveen Kumar and others
...Defendants

To,
**The Defendant No.3,**
Dodda Pedda Ramaiah, S/o. late Pitchaiah, Age: 79 years, Occu: Agriculturist, R/o. H.No.11-10-689, Burhanpuram, Khammam Municipal Corporation and District
**The Defendant No.5,**
Executive Engineer, Nagarjuna Sagar Left Canals, Khammam

The Plaintiff herein through her mother and G.P.A Holder Smt. Amaraneni Laxmi had filed the above suit for declaration and for perpetual Injunction in respect of the Suit Schedule Property against the Defendant No.1 to 6 and you both are arrayed as the Defendant No.3 and 5 in the said suit and the above case is posted for the appearance of you i.e., the Defendant No.3 and 5 on **09-02-2024**. Hence you both are required to appear before the above named Hon'ble Court on **09-02-2024 at 10-30 A.M.**, either personally or through your Advocate and submit your written statement if any, otherwise the case will be decided on merits.

(By the order of the Hon'ble court)
Place: Khammam
Date: 01/11/2023

**HARKARA SREE RAMRAO**
Advocate for the Plaintiff
Gandhi Chowk, Khammam
Mobile No.94406 22088

---

**CHANGE OF NAME**

**I Vadlamudi Srinivas Rao S/o. Nagaiah, R/o. H.No. 16-3-170/2, PNR Duplex, Near Gollagudem, Khammam Urban, Khammam Dist. Telangana. Have changed my name from Vadlamudi Srinivas Rao to Vadlamudi Srinivasa Rao and henceforth he shall be called as Vadlamudi Srinivasa Rao for all purpose.**

---

**CHANGE OF NAME**

**I BATHINI RAJESWARI(Old name) W/o BATHINI NARASIMHA RAO H-no: 7-10-222, Sree Ram Hills Damsalapuram Khammam (Urban) Khammam District, Telangana State. I have changed my name as BATHINI RAJASWARI. Here after my name known as BATHINI RAJASWARI, W/o. BATHINI NARSIMHA RAO.**

---

**IN THE COURT OF THE PRL. JUNIOR CIVIL JUDGE AT KHAMMAM**
**O.S.No.1023 of 2023**

Between:-
1. Potharaju Muktheswara Sarma
2. Vadavalli Girija Rani
3. Vempaty Nalini
...Plaintiffs

AND

1. Potharaju Venu
2. To whom so ever it may concern
.....Defendants

To.
The Defendant No.2,
**TO WHOM SO EVER IT MAY CONCERN**

Take notice that the Plaintiffs herein have filed the above suit for declaration that the Plaintiff No.1 to 3 and the Defendant No.1 are the only legal heirs and successors of the deceased late Smt. Potharaju Annapurna, W/o. late Potharaju Venkatarama Subbaraya Sarma who died on 24-05-2023, intestate, being her sons and married daughters being the Class I legal heirs of her against you as the Defendant No.2 and the above case is posted for the appearance of you i.e., the Defendant No.2 on **16-11-2023.** Hence you are required to appear before the above referred Hon'ble Court on **16-11-2023 at 10-30 A.M.**, either personally or through your Advocate and submit your written statement if any, otherwise the case will be decided on merits.

(By the order of the Hon'ble court)
Place: Khammam
Date: 01/11/2023

**HARKARA SREE RAMRAO**
Advocate for the Plaintiffs
Gandhi Chowk, Khammam
Mobile No.94406 22088

---

**శ్రీయుత ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టు, ఖమ్మం**
**ఓ.యస్.నెం.1226/2023**

బిట్వీన్ :
1) మండడపు లక్ష్మీ
2) మండడపు సాయికుమార్ రెడ్డి
.....వాదులు

మరియు

1) మండడపు రష్మిత
2) ఎవరికి సంబంధిస్తేవారికి
.... ప్రతివాదులు

పై దావాలో మండడపు వీరారెడ్డి గారు ది.25.11.2020న మరణించారు. వాదులు తమ సలుగురిని తమను మండడపు వీరారెడ్డి గారు మొదటి తరగతి వారసులుగా ధృవీకరించాలని డిక్రీకోరుతూ కోర్టులో పై నెం దావా వేసియున్నారు. ఇట్టి విషయంలో ఎవరికైనా అభ్యంతర అక్షేపణలున్న యెడల ది.10.11.2023 తేదీన ఉ.గం.10.30 ని॥లకు పైనతెలిపిన కోర్టు నందు స్వయంగాగాని, న్యాయవాది ద్వారా గాని హాజరై అభ్యంతరములు తెలియజేయగలరు. లేనిచో ఎవరికి ఏ అభ్యంతరము లు లేవని భావించి, శ్రీయుత కోర్టువారిచే సదరు దావా నిర్ణయించబడును.

(శ్రీయుత కోర్టువారి ఆదేశానుసారం)

ఇట్లు
**కోటేరు స్పందనరెడ్డి**
అడ్వకేట్, ఖమ్మం.
సెల్ : 9640685032

ఖమ్మం
01.11.2023

---

**IN THE COURT OF THE MOTOR ACCIDENT CLAIMS TRIBUNAL (PRL.DISTRICT JUDGE), AT KHAMMAM**
**M.V.O.P.NO.128 OF 2023**

Between:-
Bhukya Chitty @ Chittyali @ Chittemma
...Claim Petitioner

AND

1. Rajula Nageswara Rao
2. Shaik Meerabee
3. Reliance Insurance Co. Ltd.
..Respondents

To,
**The Respondent No.2**
Shaik Meerabee, W/o Masthan, Age: Adult, Occu: Owner of the Auto bearing No.AP-20-TB-1473, R/o. Vallabhi village, Mudigonda Mandal, Khammam District

The Claim Petitioner filed the above petition against you as the Respondent No.2 for grant of compensation due to injuries sustained by her in a motor accident occurred on dated 11-04-2015 and the above case is posted for the appearance of you on **07-11-2023** before the above Hon'ble court. Hence you are hereby required to appear before the above Hon'ble Court on **07-11-2023 at 10-30 A.M.,** either personally or through your Advocate and submit your objections if any, otherwise the case will be decided
on merits.

(By the order of the court)
Place: Khammam
Date: 01/11/2023

**HARKARA SREE RAMRAO**
Advocate for the Claim Plaintiffs
Gandhi Chowk, Khammam
Mobile No.94406 22088

---

**బహిరంగ ప్రకటన**

ఇందుమూలముగా సమస్త ప్రజానీకానికి తెలియ జేయునది ఏమనగా! నా క్లయింటు అయిన **శ్రీమతి** విసనగిరి కృష్ణకుమారి, భర్త : లేటు బాలకృష్ణారావు, నివాసం : ఇ.నెం. **15-13-161**, బ్యాంక్ కాలనీ, **ఖమ్మం** వారు ది. 20.11.2020న వారి ఇంటి దగ్గర ఉన్న జిరాక్స్ సెంటర్‌కు వెళ్తుండగా మార్గమధ్యలో వారి యొక్క ప్లాటు ఒరిజినల్ సేల్ డీడ్ డాక్యుమెంట్ నెం.6580/1976, తేది : 24/12/1976 పోయినది. ఎంత వెతకినను దొరకలేదు. ఎవరికైనా దొరికినచో ఈ క్రింది సెల్ నెంబర్‌ను సంప్రదిం చగలరు. ఈ దస్తావేజు ద్వారా ఎవరైన ఎవరితోనైనా క్రయ విక్రయాలు జరిపినచో అవి చెల్లనేరవు మరియు నా క్లయింటు తీసుకోబోవు చట్టపరమైన చర్యలకు బాధ్యులగుదురు.

**వున్నం వెంకటేశ్వర్లు**
న్యాయవాది, ఖమ్మం.
సెల్ : 9848524727

---

**CHANGE OF NAME**

**I BATTINI NARASIMHA RAO (Old name) H/o. BATTINI RAJESWARI H-no: 7-10-222, Sree Ram Hills Damsalapuram Khammam (Urban) Khammam District, Telangana State. I have changed my name as BATHINI NARSIMHA RAO. Here after my name known as BATHINI NARSIMHA RAO, H/o. BATHINI RAJASWARI.**

---

**IN THE COURT OF THE PRINCIPAL JUNIOIR CIVIL JUDGE AT KOTHAGUDEM**
**OS. NO. 138 OF 2023**

Between:
Sabbani Rajamallu
....Plaintiff

And
Koke Suresh
....Defendant

**SUIT SUMMONS**

To
Koke Suresh, s/o Veeraiah, 34 years, Occ: General Mazdoor Padmavathi Khani, R/o D.A.855, Nehru basthi, Ramavaram, Kothagudem Mandal, Bhadradri Kothagudem district.

Take notice that the above named suit is filed for recovery of money, and it is posted for your appearance on **04-12-2023 at 10.30 a.m.** If you fail to appear you will be set exparte and the Hon'ble court will proceed as per law on the material available on record.

(By order of the Hon'ble court)

**P. GANESH BABU**
**N.V. SIVA KUMAR**
**SRIRAMULA RAVI**
Advocates, Kothagudem
Bhadri kothagudem Dist.
Kothagudem
Date: 01-11-2023

---

**IN THE COURT OF THE MOTOR ACCIDENTS CLAIMS TRIBUNAL (II ADDL. DIST.JUDGE) AT: KHAMMAM**
**MATOP. NO. 64 OF 2023**

Between:
Gandu Mamatha and others
...Claim-Petitioners
And
Sanju & another.
..Respondents

To,
Sanu S/o Balaji, Age: 44 years, Occu: Driver of Ashok Leyland Lorry bearing No. KA 56 3332, R/o H.No. 19-95, Dharamprakash Galli, Basavakalyan (CMC) Bidar District, Karnataka State-585327.
(RESPONDENT.NO.1.)

**NOTICE**

Take notice that in the above proceedings in MATOP. No.64 of 2023 being filed by the Claim-petitioners against you and the Respondent.No.2 &3 and the same is posted to **20-11-2023** for your appearance. As such through this notice you are hereby informed that you shall present on **20-11-2023** before the above said Court by **10-30 A.M.**, either in person or through your counsel. Otherwise the matter will be decided as ex-parte.

//By the order of the Court//
Khammam.
Dt.:01-11-2023

**MARLA PULLA REDDY**
Advocate, Khammam.
Cell. No 9949423221

---

**IN THE COURT 1ST ADDL. DISTRICT JUDGE AT KHAMMAM.**
**E.P. NO. 3/2016 IN O.S. NO. 98/2015**

Between :
శ్రీమతి దుగ్గిరాల రత్నకుమారి ....వాది
మరియు
శ్రీ దాచేపల్లి లక్ష్మయ్య .......ప్రతివాది

**నోటీస్**

సమస్త ప్రజలకు తెలియజేయునది ఏమనగా పైన తెల్పిన వాది శ్రీమతి దుగ్గిరాల రత్నకుమారి తనకు రావాల్సిన డబ్బులు రాబట్టుకొనుటకు ప్రతివాది శ్రీ దాచేపల్లి లక్ష్మయ్యపై దావా నెం. 98/2015 ద్వారా డిక్రీ పొంది యున్నారు. సదరు డిక్రీని అనుసరించి చెల్లించవలసిన అసలు, వడ్డీ మరియు ఖర్చులు చెల్లించని కారణముగా ఇ.పి నెం. 3/2016 ద్వారా మొత్తం డబ్బులు రాబట్టుకొనుటకు శ్రీ దాచేపల్లి లక్ష్మయ్య గారి స్వాధీన యాజమాన్య హక్కుభుక్తములో గల ఈ దిగువ షెడ్యూల్ స్థిరాస్తిని కోర్టు వారు జప్తు చేసియున్నారు. మరియు దిగువ షెడ్యూల్ దాఖల స్థిరాస్తిని అమ్మవలసినదిగా పై కోర్టు వారిని కోరినందున సదరు కోర్టు వారు అదేశానుసారం **తేది 20.11.2023న ఉ.గం. 10.30 ని॥లకు** పై కోర్టు వారి ముందు కోర్టు వారి షరతులకు లోబడి బహిరంగ వేలం వేయబడుతుంది. కావున ఆసక్తి గల వారు పై తెల్పిన కోర్టు వారు నిర్వహించు వేలంలో పాల్గొని దిగువ షెడ్యూల్ స్థిరాస్తిని కొనుగోలు చేయవచ్చును. పైనతెలిపిన డిక్రీ ప్రకారంగా వాది గారికి రావలసిన బకాయి రూ. 19,64,179/- (అక్షరాల పంతొమ్మిది లక్షల అరవై నాలుగు వేల నూట డెబ్బై తొమ్మిది రూపాయలు)

**షెడ్యూల్ ఆస్తి** :ఖమ్మం జిల్లా నగర పాలక పరిధిలోని 168.58 చ.గ. నిర్మితమైన ఇ.నెం. 1-8-41 లో గల గ్రౌండ్ మరియు మొదటి అంతస్తు కల్గిన బిల్డింగ్ **యావదాస్తి హద్దులు... తూర్పు** : ఉమ్మడి దారి దానిని అనుకొని గోడ జాయింట్ కల్గిన మల్లిఖార్జున్‌రావు, తిరుమలరావు, ప్రసాదరావు, షేక్ ఇమామ్ గార్ల షాపులు) పడమర : 30.10 అడుగుల మేరకు జాయింట్ గోడ మరియు మల్లిఖార్జునరావు గారి షాపు, ఉత్తరం : మున్సిపల్ గల్లీ,దక్షిణం : మున్సిపల్ రోడ్డు

//కోర్టు వారి అనుమతితో//

**కందాల క్రాంతికుమార్**
అడ్వకేట్, ఖమ్మం.
సెల్ : 9848876310

---

**NOTICE**
**IN THE COURT OF THE PRL. JUNIOR CIVIL JUDGE :: AT KHAMMAM**
**O.S.NO.539/2022**

Between :
Kutumbaka Kodanda Ravi Kumar
.. Plaintiff
AND
Nagothu Showraiah & others
..Defendants

To
1.Nagothu Shouraiah, Ananthaiah, Aged: Adult, Occ:Busiensss, R/o Mamillagudem, Khammam town and district -Defendant no.1
2.Smt Itham Leela, W/o Kodanda Rama Rao, Agd: Adult, Occ:Household, r/o Rotary Nagar, Khammam Town and district
-Defendant no.3
3.Gottemukkala Venkata Narasi mha Raju, S/o Ramachandra Raju, Occ:Business, R/o H.No.11-4-71,Nehru Nagar, Khammam Town and district - Defendant no.4

Take notice that the above suit stands posted to **05-02-2024** for your appearance. In view of the above you are requested to attend the court personally or through your advocate at **10.30 a.m. on 05-02-2024** to represent the matter on your behalf else the matter will be decided unilaterally in your absence .

//BY ORDER OF THE COURT//
Khammam,
Date: 27-10-2023

**SRI SWAMY RAMESH KUMAR**
Advocate,Khammam
Mobile No.9399311713

---

**NOTICE**
**IN THE COURT OF THE PRL. JUNIOR CIVIL JUDGE :: AT KHAMMAM**
**O.S.No.527/2022**

Between :
Kutumbaka Kodanda Ravi Kumar
.. Plaintiff
AND
Nagothu Showraiah & others
..Defendants

To,
1.Nagothu Shouraiah, S/o Ananth aiah, Aged: Adult, Occ:Busiensss, R/o Mamillagudem, Khammam town and district - Defendant no.1
2.Smt Itham Leela, W/o Kodanda Rama Rao, Agd: Adult, Occ: Household, r/o Rotary Nagar, Khammam Town and district
-Defendant no.3
3.Gottemukkala Venkata Narasimha Raju, S/o Ramachandra Raju, Occ:Business, R/o HNo.11-4-71,Nehru Nagar, Khammam Town and district - Defendant no.4

Take notice that the above suit stands posted to **05-01-2024** for your appearance. In view of the above you are requested to attend the court personally or through your advocate at **10.30 a.m. on 05-01-2024** to represent the matter on your behalf else the matter will be decided unilaterally in your absence .

//BY ORDER OF THE COURT//
Khammam,
Date: 27-10-2023

**SRI SWAMY RAMESH KUMAR**
Advocate,Khammam
Mobile No.9399311713

---

**NOTICE**
**IN TIE COURT OF THE PRL. JUNIOR CIVIL JUDGE :: :: AT KFIAMMAM**
**0.S.No.503/2022**

Between :
Kutumbaka Kodanda Ravi Kumar
.. Plaintiff
And
Nagothu Showroiab & others
..Defendants

To,
1.Nagothu Shouraiah, S/o Ananthaiah, Aged: Adult, Occ: Business, R/o Mamillagudem, Khammam town and district
- Defendant no.1
2.Smt Itham Leela, W/o Kodanda Rama Rao, Agd: Adult, Occ: Household, r/o Rotary Nagar, Khammam Town and district
- Defendant no.3
3.Gujjuru Prathima, d/o Tirupathi, W/o Shyam Sunder Rao, Occ: Household, R/o H.No.7-2-316,1, Recob Bazar, Khammam Town and district - Defendant no.5

Take notice that the above suit. stands posted to **21-12-2023** for your appearance. In view of the above you are requested to attend the court personally or through your advocate at **10.30 a.m. on 21-12- 2023** to represent the matter on your behalf else the matter will be decided unilaterally in your absence.

//BY ORDER OF THE COURT//
Khammam,
Date: 27-10-2023

**SRI SWAMY RAMESH KUMAR**
Advocate,Khammam
Mobile No.9399311713

---

**IN THE COURT OF THE PRL. JUNIOR CIVIL JUDGE AT KOTHAGUDEM**
**O.S.No.181 OF 2021**

BETWEEN:
Avari Venkata Swamy
.......Plaintiff
AND
Gudipalli Gopal
....Defendant

**NOTICE**

To
Gudipalli Gopal, S/o.Rajaiah, age 44 years, Occ: P.A., BTPS, Manuguru, R/o. KTPS Colony, Paloncha town and mandal, Bhadradri Kothagudem District.

That the petitioner filed the above suit for recovery of money against you. Inspite of summons sent to you, you are evading to receive the summons on one or other pretext. Take note that the above suit is posted on **23-11-2023.** If you fails to appear before this Hon'ble Court either person or through the counsel on **23-11-2023 at 10.30 AM** the matter will be determined exparte.

//By order of the court.//

**N.RAMAKRISHNA RAO**
**P. NAGESWARA RAO**
Advocates for Plaintiffs
Kothagudem
B. kothagudem Dist.
Kothagudem
Dt: 01-11-2023

---

**IN THE COURT OF THE MOTOR ACCIDENTS CLAIMS TRIBUNAL (PRL. DISTRICT JUDGE) AT KOTHAGUDEM**
**I.A. NO. 1 OF 2023 IN M.A.T.O.P.No. OF 2023**

BETWEEN:
Syed Rafi Hussian
...Petitioner/Claim Petitioner
AND
Bolli Appa Rao & others
.....Respondents/Respondents

**NOTICE**

To
Bolli Appa Rao, S/o.Venkateswarlu, age 24 years, Occ: Driver of the car bearing No.AP-15-TV-2896,R/o. H.No.1-1-289, Adarsha Nagar, Bhadrachalam, Bhadradri Kothagudem District
(Respondent No.1)

That the petitioner filed the above MATOP against you. Take notice that the above MATOP is posted on **22-11-2023.** If you fails to appear before this Hon'ble Court either person or through your counsel on **22-11-2023 at 10.30 A.M** the matter will be determined exparte.

//By order of the court. //

**S. CHENNA REDDY**
**G. SUNANDA**
Advocates for Claim Petitioners
Kothagudem,B. kothagudem Dist.
Kothagudem
Date: 01-11-2023



# ప్రజల మనిషిని గెలిపించండి

- ఇంటింటి ప్రచారంలో కందాళ ఉపేందరరెడ్డి కుమార్తె దీపిక

**నవతెలంగాణ-నేలకొండపల్లి**

కారు గుర్తుపై ఓటేసి మీ అభిమాన నాయకుడు, ప్రజల మనిషి కందాల ఉపేందర్‌రెడ్డిని అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కందాల కుమార్తె దీపిక ఓటర్లను అభ్యర్థించారు. బుధవారం నేలకొండపల్లి మండల కేంద్రంలో తండ్రి కందాల ఉపేందర్‌రెడ్డి విజయాన్ని కాంక్షిస్తూ ఆమె ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమెకు అడుగడుగునా ప్రజలు సాదర స్వాగతం పలికారు. అమ్మల ఆశీర్వాదాలు అవ్వల దీవెనలతో ఇంటింటి ప్రచారం ఉత్సాహంగా కొనసాగింది. కులాలు, మతాలు, రాజకీయాలకతీతంగా ప్రజల మనిషిగా పేరు తెచ్చుకున్న కందాలను మరోసారి గెలిపించుకోవడం ద్వారానే పేదల సమస్యలు పరిష్కారం అవుతాయన్నారు. ఎవరికి ఏ కష్టం వచ్చినా తానున్నానంటూ వారి సమస్యల పరిష్కారం కోసం అహర్నిశలు కృషి చేస్తున్న ప్రజల గుండెల్లో గూడు కట్టుకున్న తన తండ్రిని నిండు మనసుతో ప్రతి ఒక్కరూ ఆశీర్వదించాలని కోరారు. కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు ఉన్నం బ్రహ్మయ్య, జడ్పీ వైస్ చైర్మన్ మరికంటి ధనలక్ష్మి, ఎంపీపీ వజ్జా రమ్య, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ నంబూరు శాంతకుమారి, వంగవీటి సిడిసి చైర్మన్ నెల్లూరి లీల ప్రసాద్, రైతుబంధు సమన్వయ సమితి మండల కన్వీనర్ శాఖమూరి సతీష్, ఎంపీటీసీ శీలం వెంకటలక్ష్మి, వంగవీటి నాగేశ్వరరావు, గొలుసు రవి తదితరులు పాల్గొన్నారు.

# పాలస్తీనాపై ఇజ్రాయిల్ యుద్ధం ఆపాలి

- జిల్లా ప్రజా సంఘాల ఐక్య వేదిక ఆధ్వర్యంలో మానవహారం

**నవతెలంగాణ-ఖమ్మం**



పాలస్తీనాపై ఇజ్రాయిల్ యుద్ధం ఆపాలని ప్రజా సంఘాల ఐక్యవేదిక ఆధ్వర్యంలో ఖమ్మం సరిత క్లినిక్ సెంటర్లో ప్లకార్డులతో బుధవారం మానవహారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎర్రా శ్రీనివాసరావు అధ్యక్షతన జరిగిన సభలో ఐద్వా రాష్ట్ర నాయకురాలు బుగ్గ వీటి సరళ, రైతు సంఘం జిల్లా కార్యదర్శి బొంతు రాంబాబు, శాంతి సంఘం జిల్లా అధ్యక్షులు ఎం.సుబ్బారావు మాట్లాడుతూ సామ్రాజ్య వాదుల అండతో పాలస్తీనా, గాజాపై ఇజ్రాయిల్ సాగిస్తున్న క్రూరమైన దాడులకు వ్యతిరేకంగా గాజా వెస్ట్ బ్యాంకు ప్రజలకు సంఘీభావంగా ఖమ్మం సరిత క్లినిక్ సెంటర్లో ప్ల కార్డులు ప్రదర్శించి మానవహారం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ ఐక్యరాజ్యసమితి జనరల్ అసెంబ్లీ తీర్మానానికి అనుగుణంగా ఇజ్రాయిల్ దాని మిత్రదేశాలు తక్షణమే కాల్పుల విరమణ పాటించాలని డిమాండ్ చేశారు. పాలస్తీనియన్లు క్రూర దాడులకు గురవుతున్నారన్నారు. దాదాపు 8 వేల మంది చనిపోయారన్నారు. వీరిలో దాదాపు సగం మంది పిల్లలు, మహిళలు ఉన్నారన్నారు. సహాయక చర్యలు నిలిచిపోయాయి అన్నారు. అన్ని కమ్యూనికేషన్లకు అంతరాయం ఏర్పడిందన్నారు. అమెరికా మద్దతుతో ఇజ్రాయిల్ ఆక్రమణకు వ్యతిరేకంగా ప్రపంచ వ్యాప్తంగా నిరసనలు జరుగుతున్నా, మోడీకి అర్థం కావటం లేదన్నారు. రెండు దేశాల ఏర్పాటు పరిష్కారంపై తన సొంత నిర్ణయాన్ని అమలు చేయడానికి ఐక్యరాజ్యసమితి తన సర్వాధికారాలను అమలు చేయాలి అన్నారు. భారత ప్రభుత్వం దీనికి పూర్తి మద్దతు తెలపాలని వారు డిమాండ్ చేశారు. మోడీ ప్రభుత్వం ఇజ్రాయిల్ దురాక్రమణదారులకు నిస్సిగ్గుగా మద్దతు ఇస్తుందని వారు విమర్శించారు. వెంటనే దాని నుండి వెనక్కి రావాలన్నారు.

కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు మెరుగు సత్యనారాయణ, సారంగి పాపారావు, డివైఎఫ్ఐ నాయకులు షేక్ బషీర్, చింతల రమేష్, భూక్య ఉపేందర్ నాయక్, కూరపాటి శ్రీనివాసరావు, కొంగర నవీన్, ఎర్ర సాయి, యాట రాజేష్, ఐద్వా జిల్లా అధ్యక్షురాలు బండి పద్మ, జిల్లా నాయకురాలు అఫ్రోజ్ సమీనా, మెరుగు రమణ, పత్తిపాక నాగ సులోచన, భాగం అజిత, అమరావతి, ఎస్కే బీబీ, కత్తుల అమరావతి, వంగూరి రమ, సిఐటియు నాయకులు భూక్య శ్రీనివాసరావు, పిన్నింటి రమ్య, జిల్లా ఉపేందర్, రాందాస్, రైతు సంఘం నాయకులు ఎస్కే మీరా, వాసిరెడ్డి వరప్రసాద్, సిహెచ్.కుటుంబరావు, ఎస్ఎఫ్ఐ నాయకులు పునుకొల్లు సుధాకర్, నాగరాజు, శ్యామ్, కెవిపిఎస్ జిల్లా కార్యదర్శి నందిపాటి మనోహర్, గుమ్మడి బిక్షం, సిహెచ్.వీరభద్రం, ఆర్.ప్రకాష్, పి.రమ్య, సాగర్, శ్రీనివాసరావు, ఆవాజ్ నాయకులు ఎండి గౌస్, గీత కార్మిక సంఘం నాయకులు బోడబట్ల సుదర్శన్ తదితరులు పాల్గొన్నారు.

# మల్లు భట్టి విక్రమార్కతోనే నియోజకవర్గ అభివృద్ధి

**నవతెలంగాణ-బోనకల్**



కాంగ్రెస్ మధిర నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి మల్లు భట్టి విక్రమార్క విజయం సాధిస్తేనే మధిర నియోజకవర్గం అభివృద్ధి చెందుతుందని కాంగ్రెస్ నాయకులు పారా వెంకట మోహన్‌రావు, ఆళ్లపాడు ఎంపీటీసీ పారా శ్రీదేవి అన్నారు. మండల పరిధిలోని ఆళ్ళపాడు గ్రామంలో బుధవారం రాత్రి గ్రామంలో ఎంపీటీసీ పారా శ్రీదేవి, వెంకట మోహన్ రావు, కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షుడు బుంగ రాములు, సీనియర్ నాయకులు తోటకూర వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ ప్రవేశపెట్టిన 6 గ్యారంటీ కార్డులను ఇంటింటికి తిరుగుతూ ప్రచారం నిర్వహించారు. ఆరు గ్యారంటీ కార్డుల వివరాలు ప్రజలకు వివరించారు. కాంగ్రెస్ అధికారంలోకి వస్తే నెల రోజుల లోపులోనే ఆరు గ్యారెంటీ పథకాలను అమలు చేసి తీరుతుందని ప్రజలందరూ బట్టి విక్రమార్క విజయం కోసం కృషి చేయాలని కోరారు. ఈ ప్రచార కార్యక్రమంలో బిసి సెల్ మండల కమిటీ అధ్యక్షుడు కందుల పాపారావు, వేల్పుల రమేష్, రావినూతల సొసైటీ మెంబర్ మరీదు వెంకటరావు, మరీదు రామారావు, నర్సింగల నరేష్, బండి గోపి, షేక్ నాగుల్ మీరా, షేక్ జాన్ బాషా, బండి గోపి, మరీదు హరికృష్ణ, మరీదు నారాయణ, మర్రి నాగరాజు, వేల్పుల ప్రభాకర్, మొండితోక జమలయ్య గ్రామ కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

# బీఆర్ఎస్‌తోనే మధిర అభివృద్ధి

**బీఆర్ఎస్ అభ్యర్థి లింగాల కమల్ రాజు**

**నవతెలంగాణ-మధిర**



బిఆర్ఎస్ హయాంలోనే మధిర అన్ని రంగాల్లో అభివృద్ధి సాధించిందని మధిర బిఆర్ఎస్ అభ్యర్థి జిల్లా పరిషత్ చైర్మన్ లింగాల కమల్ రాజు అన్నారు. బుధవారం పట్టణంలో రెండవ వార్డులో ఆయన ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మధిరలో మూడు సార్లు గెలిచిన వ్యక్తి మధిర అభివృద్ధి గురించి మాట్లాడలేదన్నారు. నిరంతరం ప్రజలకు అందుబాటులో ఉండే తనను గెలిపించాలని ఆయన కోరారు. నవంబర్ 30న జరిగే అసెంబ్లీ ఎన్నికల్లో మధిర నియోజకవర్గ ప్రజలు కారు గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని ఆయన కోరారు. ముఖ్యమంత్రి నిధి నుండి మధిర మున్సిపాలిటీ అభివృద్ధి కోసం 30 కోట్లు మంజూరు చేయడం జరిగిందన్నారు. ఆ నిధులతో పట్టణంలో అభివృద్ధి పనులు చేపట్టినట్లు ఆయన వెల్లడించారు. మధిరలో 100 పడకల ఆసుపత్రి నిర్మాణ పనులు శరవేగంగా కొనసాగుతున్నాయన్నారు. కార్యక్రమంలో వార్డు కౌన్సిలర్ ఇక్బాల్, సొసైటీ అధ్యక్షులు బిక్కి ప్రసాద్, కరివేద సుధాకర్, మధిర మున్సిపల్ వైస్ చైర్‌పర్సన్ విద్యాలత, పట్టణ అధ్యక్షులు కనుమూరి వెంకటేశ్వరరావు, అరిగే శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

# అమరజీవి నెల్లూరి కూశయ్య ఆశయ సాధనకు ఉద్యమించాలి

- సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బండి రమేష్

**నవతెలంగాణం-నేలకొండపల్లి**



సీపీఐ(ఎం) సీనియర్ నాయకులు అమరజీవి నెల్లూరి కూశయ్య ఆశయ సాధనకు ఉద్యమించాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బండి రమేష్ పిలుపునిచ్చారు. బుధవారం మండలంలోని మంగ్రాజుపల్లి గ్రామంలో నెల్లూరి కూశయ్య 29వ వర్ధంతిని పార్టీ గ్రామ శాఖ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. తొలుత ఆయన స్తూపం వద్ద చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం శాఖ కార్యదర్శి పెద్దిరాజు నరసయ్య అధ్యక్షతన నిర్వహించిన సభలో ఆయన మాట్లాడారు.

నెల్లూరి కూశయ్య సీపీఐ(ఎం) పట్ల అత్యంత విశ్వాసం, అంకితభావంతో పనిచేస్తూ పార్టీ అభివద్ధికి, ప్రజా సమస్యల పరిష్కారానికి ఎనలేని సేవలందించారని ఆయన సేవలను కొనియాడారు. నాటి తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటంలో పాల్గొని, గుల్బర్గా జైల్లో మూడున్నర సంవత్సరాలు జైలు జీవితం గడిపారని తెలిపారు. సీపీఐ(ఎం) ఎర్రజెండాకు వన్నెతెచ్చేందుకు ఆయన జీవితాంతం పనిచేశారని పేర్కొన్నారు. నేటి ప్రభుత్వాలు కార్మిక, రైతాంగ సమస్యల పట్ల తీవ్ర నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నాయని మండిపడ్డారు. సిపిఐ(ఎం) ఆధ్వర్యంలో జరిగిన అనేక పోరాటాల ఫలితంగా కొన్ని సమస్యలు పరిష్కరించుకోగలిగిన అనేక సమస్యలు కార్మికులు, కర్షకులు, వ్యవసాయ కూలీలు పేదలను నిత్యం వేధిస్తున్నాయన్నారు. పేదల సమస్యలు పరిష్కారం కావాలంటే నిత్యం ప్రజల వెన్నంటే ఉంటూ వారి సమస్యల పరిష్కారం కోసం ఉద్యమిస్తున్న సిపిఐ(ఎం) అభ్యర్థులను రానున్న ఎన్నికల్లో అత్యధిక మెజారిటీతో గెలిపించి చట్టసభలకు పంపించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఐ(ఎం) జిల్లా నాయకులు గుడవర్తి నాగేశ్వరరావు, మండల కార్యదర్శి కెవి.రామిరెడ్డి, రచ్చ నరసింహారావు, కట్టెకోల వెంకన్న, కూశయ్య కుమారుడు వెంకటేశ్వర్లు, దండా రాధాకృష్ణ, గోవిందరావు, వెంకన్న, వెంకటనరసయ్య వెంకటయ్య, రమేష్, రవి తదితరులు పాల్గొన్నారు.

# త్రివేణిలో వీరేంద్ర చౌదరి జన్మదిన వేడుకలు

**నవతెలంగాణ-ఖమ్మం**




నగరంలోని త్రివేణి విద్యాసంస్థల డైరెక్టర్ డాక్టర్ గొల్లపూడి వీరేంద్ర చౌదరి జన్మదిన సందర్భంగా పాఠశాలలో సంబరాలు నిర్వహించారు. పాఠశాల ప్రిన్సిపల్ విద్యార్థినీ విద్యార్థులు ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు ఇతర సిబ్బంది కలిసి త్రివేణి విద్యాసంస్థల అధినేతకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈసందర్భంగా పాఠశాల ప్రిన్సిపల్ పి రాజేంద్రప్రసాద్ మాట్లాడుతూ రెండు దశాబ్దాలుగా ఖమ్మం నగరంలో త్రివేణి పాఠశాల ద్వారా విద్యారంగంలో చేస్తున్న విశేషమైన కృషి ఎంతో ఉందని, దాని కోసం డైరెక్టర్ డాక్టర్ గొల్లపూడి వీరేంద్ర చౌదరి ఎంతో శ్రమిస్తున్నారని అన్నారు. త్రివేణి పాఠశాలలో విద్యార్థులు సమాజంలో వివిధ రంగాలలో అత్యున్నతమైన స్థానాల్లో వారి సేవలు అందిస్తున్నారని, విద్య, వైద్యం, ఇంజనీరింగ్ ఇలా అనేక రంగాల్లో త్రివేణి పూర్వ విద్యార్థులు సేవలను అందిస్తున్నారని అన్నారు. దీనికంతటికి వీరేంద్ర చౌదరి కృషే కారణమని, వారు సంపూర్ణ ఆయురారోగ్యాలతో పాఠశాలను పాఠశాలలోని సిబ్బందిని మార్గదర్శనం చేస్తూ ముందుకు నడపాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో త్రివేణి కృష్ణవేణి విద్యాసంస్థల డైరెక్టర్ యార్లగడ్డ వెంకటేశ్వరరావు, పాఠశాల సిఆర్ఓ కాట్రగడ్డ మురళీకృష్ణ ,పాఠశాల వైస్ ప్రిన్సిపల్ స్వప్న, ముస్తఫా, అశోక్, క్యాంపస్ ఇంచార్జ్ చార్లెస్, సందీప్ తదితరులు పాల్గొన్నారు.

# నియోజకవర్గానికి బీజేపీ ప్రభుత్వం అన్యాయం చేసింది

- కొమరారం, బోడు మండలాల ఏర్పాటు
- బయ్యారం ఉక్కు ప్యాక్టరీ, రైల్వే ష్టన్ సమస్యలు పరిష్కరించాలి
- సీఎం కేసీఆర్‌కు హరిప్రియ విజ్ఞప్తి

**నవతెలంగాణ-ఇల్లందు**





కేంద్ర పరిధిలోని సమస్యలు పరిష్కరించకుండా బీజేపీ ప్రభుత్వం అన్యాయం చేసిందని ఎమ్మెల్యే అభ్యర్థిని హరిప్రియ అన్నారు. మండల పరిధిలోని సుదిమళ్ళలో బుధవారం జరిగిన ప్రజా ఆశీర్వాద సభలో కేసీఆర్ పాల్గొన్న సభలో ఆమె మాట్లాడారు. గత నాలుగున్నరేళ్ళలో సీఎం కేసీఆర్ సహకారంతో ఎంతో అభివృద్ధి చేశానని ఆమె అన్నారు. కరోన కష్ట కాలం ఉన్నప్పటికీ ఐదేళ్ళు అభివృద్ధిలో ముందుకు నడిచానన్నారు. సీఎం కేసీఆర్, ప్రజల ఆశీర్వాదంతో బీఫాంతో అసెంబ్లికి పోటీ చేయడానికి ప్రజల ముందు నిలబడ్డానన్నారు. గత 10 ఏండ్లలో కేంద్ర పరిధిలో ఉన్న బీజేపీ అన్యాయం చేసిందన్నారు. బయ్యారం ఉక్కు ప్యాక్టరీ ఏర్పాటు చేయాలన్నారు. ఇల్లందు రైల్వే స్టేషన్ ఏర్పాటు చేసి రైళ్ళు నడిపంచాలన్నారు. గిరిజనేతరులకు పోడు భూములు సమస్య పరిష్క రించాలన్నారు. టేకులపల్లి, ఇల్లందు మండలాలలో సుమారు 13వేల ఎకరాల పోడు పట్టాలు రావాల్సి ఉందన్నారు. నియోజకవర్గంలో ప్రధాన పంటగా మొక్కజొన్న ఉన్నందున ప్రొసెసింగ్ యూనిట్ నెలకొల్పాలన్నారు. కొమరారం, బోడు కొత్త మండాలలు, రెవెన్యూ డివిజన్ కేంద్రం ఏర్పాటు చేయాలన్నారు.

**హరిప్రియ కూతురు చిన్నారిని ఆశీర్వదించిన సీఎం**

**ప్రజా ఆశీర్వాద సభ విజయవంతం**

ప్రజా ఆశీర్వాద సభ అనంతరం అసెంబ్లీ ఎన్నికల అభ్యర్థిని ఎమ్మెల్యే హరిప్రియ-హరిసింగ్ కూతరును సీఎం కేసీఆర్ ఆశీర్వదించారు. ప్రజా ఆశీర్వాద సభ విజయవంతం అయింది. మండల పరిధిలోని సుదిమళ్ళ స్టేజి వద్ద ఏర్పాటు చేసిన ప్రజా ఆశీర్వాద సభకు నియోజకవర్గ పరిధిలోని టేకులపల్లి, కామేలపల్లి, గార్ల, బయ్యారం, ఇల్లందు గ్రామాలు, తండాలు, పట్టణం నుండి వివిధ వర్గాల ప్రజలు సుమారు 50వేల మంది తరలి వచ్చారు. పట్టనంలో వివిధ కూడళ్ళలో భారీ కౌటౌట్స్ ఏర్పాటు చేశారు. జిల్లా ఎస్‌పి, డీఎస్‌పిల ఆధ్వర్యంలో భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు. వివిధ వాహనాలు, చుట్టుపక్కల ప్రజలు మూడు కిలో మీటర్లు ప్రదర్శనగా వచ్చారు. ఈ కార్యక్రమం విజయవంతానికి గత వారం రోజుగులుగా హరిప్రియ, హరిసింగ్ నాయక్, గంధ్రాలయా సంస్థ అధ్యక్షులు దిండిగాల రాజేందర్, టీబీజీకేఎస్ డివిజన్ ఉపాధ్యక్షులు రంగనాథ్, మున్సిపల్ చైర్మెన్ డివి, వైస్ చైర్మెన్ జాని, పట్టణ, మండల పార్టీ అధ్యక్షులు నాదేళ్ళ శ్రీనివాస రెడ్డి, జెకె శ్రీను, మండలాల అధ్యక్షులు, నాయకులు, కార్యకర్తలు కృషి చేశారు.




# పోరాడే వామపక్ష పార్టీలకే మద్దతిద్దాం

- సీఐటీయూ జిల్లా అధ్యక్షులు కే.బ్రహ్మాచారి

**నవతెలంగాణ-భద్రాచలం రూరల్**

కార్మికుల హక్కుల కోసం పోరాడే వామపక్ష పార్టీలకే మనం మద్దతిద్దామని సీఐటీయూ జిల్లా అధ్యక్షులు కే.బ్రహ్మాచారి అన్నారు. బుధవారం సీఐటీయూ పట్టణ కమిటీ ఆధ్వర్యంలో భవన నిర్మాణ రంగాలలో సీఐటీయూ అనుబంధ రంగాలుగా ఉన్న శ్రీ వెంకటేశ్వర కార్పెంటర్ వర్కర్స్ యూనియన్, పెయింటింగ్ వర్కర్స్ యూనియన్, టైల్స్ అండ్ మార్బుల్స్ వర్కర్స్ యూనియన్ పట్టణ జనరల్ బాడీ సమావేశాలు నిర్వహించారు. ఈ సందర్భంగా బ్రహ్మాచారి మాట్లాడారు. నిన్నటి వరకు అధికారంలో ఉన్న బీఆర్ఎస్ పార్టీ భవన నిర్మాణ కార్మికులకు చేసిందేమీ లేదని, ప్రతి కార్మికుడికి ఇస్తానన్న మోటార్ సైకిల్ కూడా ఈరోజు వరకూ ఇవ్వలేదన్నారు. కార్మిక సమస్యలు పరిష్కరించకపోగా మాయమాటలతో మరోసారి బీఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీలు కార్మికులను మోసం చేయడానికి మాయమాటలతో మన ముందుకు వస్తున్నాయన్నారు. దీన్ని కార్మిక వర్గం మొత్తం ముక్తకంఠంతో తిప్పి కొట్టాలన్నారు. కార్మిక హక్కులు కాలరాస్తున్న బూర్జువ పార్టీలకు రాబోయే ఎన్నికల్లో తగిన బుద్ధి చెప్పాలని ఆయన అన్నారు. ప్రశ్నించే గొంతులను గెలిపించి అసెంబ్లీకి పంపాలని భద్రాచలం నియోజవర్గంలో సీపీఐ(ఎం) అభ్యర్థి పోటీ చేస్తున్నందున కార్మికులందరూ పూర్తి మద్దతు ఇవ్వాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ పట్టణ కో కన్వీనర్ మర్లపాటి రేణుక, పట్టణ నాయకులు జి.లక్ష్మీకాంత్, పి.సంతోష్, కార్పెంటర్ వర్కర్స్ యూనియన్ అధ్యక్షులు మధుసూదనాచారి, ప్రధాన కార్యదర్శి అప్పారి రాము, గౌరవ అధ్యక్షులు నరసింహ చారి, గౌరవ సలహాదారులు బొద్దోజు శ్రీను, నాయకులు కడార్ల రాము, చాట్ల శ్రీను, సత్యనారాయణ, పెయింటింగ్ వర్కర్స్ యూనియన్ ప్రధాన కార్యదర్శి వేణు, ఉపాధ్యక్షులు ఎస్.ప్రసాద్, కోశాధికారి పవన్ కుమార్, సహాయ కార్యదర్శిలు ఎస్కే అబ్దుల్లా, బి.సునీల్ కుమార్, టైల్స్ అండ్ మార్బుల్స్ యూనియన్ కార్యదర్శి ఎల్ సురేష్, ఉపాధ్యక్షులు చంటి, కోశాధికారి పి.ప్రసాద్, సహాయ కార్యదర్శి కాజా తదితరులు పాల్గొన్నారు

# రేపు నామినేషన్స్ ప్రక్రియ షురూ

- పకడ్బందీ ఏర్పాట్లు చేసిన రిటర్నింగ్ అధికారులు
- ఉదయం 11 గంటల నుండి మధ్యాహ్నం 3 వరకు నామినేషన్లు స్వీకరణ

**నవతెలంగాణ-పాల్వంచ**



ఈ నెల మూడవ తేదీ నుండి జరగనున్న నామినేషన్ ప్రక్రియకు రిటర్నింగ్ పకడ్బందీ ఏర్పాటు చేశారు. 3 నుంచి 10వ తేదీ వరకు ఉదయం 11 గంటల నుంచి మధ్యాహ్నం 3 గంటల మధ్య నామినేషన్లు స్వీకరించనున్నారు. ఈ నెల 5వ ఆదివారం సెలవు కావడంతో నామినేషన్లు స్వీకరించ బడవు. ఒకే రోజు ఎక్కువ సంఖ్యలో నామినేషన్ వేసేందుకు అభ్యర్థులు వస్తే టోకెన్లు జారీ చేసి క్రమ సంఖ్య ప్రకారం నామినేషన్లు స్వీకరించేందుకు ఏర్పాటు చేశారు. ముహూర్తాలు బాగున్నాయని ఆ రోజుల్లో అధిక సంఖ్యలో అభ్యర్థులు వచ్చే అవకాశం ఉన్నందున అందుకు అనుకూలంగా ఏర్పాట్లు చేయనున్నారు. నామినేషన్ పై అవగాహన సలహాలు, సూచనలు ఇచ్చేందుకు రిటర్నింగ్ అధికారులు కార్యాలయాల్లో హెల్ప్ డెస్కు ఏర్పాటు చేశారు. నామినేషన్లు ప్రక్రియకు ఎన్నికల సంఘం జారీ చేసిన మార్గదర్శకాలను తూచా తప్పకుండా పాటించాలని అధికారులు చెబుతున్నారు. నామినేషన్ వేసేందుకు అభ్యర్థితో పాటు మరో నలుగురు వ్యక్తులను మూడు వాహనాలు మాత్రమే అనుమతించనున్నారు. ఆన్లైన్ ద్వారా నామినేషన్ వేసేందుకు అవకాశం ఉంది. జనరల్ బీసీ అభ్యర్థులకు రూ.10,000 డిపాజిట్ ఉంటుంది. రిజర్వుడ్ అభ్యర్థులకు రూ.5000 డిపాజిట్‌గా నిర్వహించారు. కుల ధ్రువీకరణ అందజేయాలని అధికారులు సూచించారు. రాష్ట్రంలో ఎక్కడ ఓటు ఉన్న అభ్యర్థిగా పోటీ చేయడానికి అవకాశం ఉందని, అయితే బలపరిచే వ్యక్తులు అన్ని వర్గానికి చెందిన వారి ఉండాలి. ఇతర ప్రాంతాలకు చెందిన అభ్యర్థులు ఆయా మండలాల తహసీల్దారులు ద్వారా పొందిన ధ్రువీకరణ అందజేయాల్సి ఉంటుంది. నామినేషన్ అసంతృప్తిగా ఉన్న అంశాలపై ఆర్ఓ నోటీసులు జారీ చేస్తారు. నామినేషన్లు వివరాలను క్రమం తప్పక రిజిస్టర్‌లో నామినేషన్లు దాఖలు తేదీ సమయం తప్పనిసరిగా నమోదు చేయనున్నారు. ఆర్వో కార్యాలయంలో ఓటర్ జాబితా చెక్లిస్ట్ అందుబాటులో ఉండనున్నాయి. ఆర్వో నిషిత పరిశీలన తదుపరి నామినేషన్ పత్రాలపై ధ్రువీకరణ చేయనున్నారు. ప్రతిరోజు నామినేషన్ దాఖలు పై ఆర్వోలు జిల్లా అధికారులకు నివేదికలు అందజేయనున్నారు.

# చౌకబారు రాజకీయాలు చేయొద్దు...!

- సీపీఐ(ఎం) పట్టణ కార్యదర్శి స్వామి

**నవతెలంగాణ-భద్రాచలం**



బీఆర్ఎస్ నాయకులు చౌకబారు రాజకీయాలు చేయవద్దని సీపీఐ(ఎం) పట్టణ కార్యదర్శి గడ్డం స్వామి హితవు పలికారు. బుధవారం సుభాష్ నగర్ కాలనీలో జరిగిన సమావేశంలో ఆయన పాల్గొని ప్రసంగించారు. ప్రజలను మభ్యపెడుతూ మాయమాటలు చెబుతూ, భ్రమలకు గురి చేస్తూ మరోసారి ప్రజలను మోసం చేయడానికి బీఆర్ఎస్ నాయకులు ప్రయత్నిస్తున్నారని స్వామి విమర్శించారు. కుల సంఘం మీటింగుకు వచ్చిన సీపీఐ(ఎం) కార్యకర్తలకు కండువాలు కప్పి పార్టీలో చేరారని ప్రకటించుకోవడం సిగ్గుచేటని అన్నారు. రాష్ట్రంలో అధికారంలో ఉన్న బీఆర్ఎస్ ప్రభుత్వం గత తొమ్మిదిన్నర సంవత్సరాల కాలంలో భద్రాచలం పట్టణానికి ఏమీ చేయలేదని, అది పట్టణ ప్రజలందరికీ తెలుసునని గుర్తు చేశారు. విలువలు లేని వారిని, పోరాడలేని వారిని ఓడించి అనునిత్యం ప్రజలకు అండగా నిలిచే సీపీఐ(ఎం) గెలిపించాలని ఆయన ప్రజలకు పిలుపునిచ్చారు.

**కడవరకు సీపీఐ(ఎం)తోనే : కుమారస్వామి**

కుల సంఘం మీటింగ్‌కు హాజరైన తమకు కండువాలు కప్పి పార్టీలో చేరినట్లు చెప్పడం సరైనది కాదని, కడవరకు సీపీఐ(ఎం) తోనే కొనసాగుతామని సుభాష్ నగర్ కాలనీ శాఖ కార్యదర్శి, నాయి బ్రాహ్మణ సంఘం నాయకులు కుమారస్వామి, రఘునాథ్ సత్యనారాయణ, రజక సంఘం నాయకులు భాస్కర్‌లు అన్నారు. ఈ సమావేశంలో పార్టీ జిల్లా కమిటీ సభ్యులు భూక్యా రమేష్, పట్టణ కార్యదర్శి వర్గ సభ్యులు బండారు శరత్ బాబు, జోన్ కన్వీనర్ బి.కుసుమ సభ్యులు కోమల పాల్గొన్నారు.

# పాలస్తీనాపై ఇజ్రాయిల్ దాడులు ఆపాలి

- ప్రజా సంఘాల ఆధ్వర్యంలో నిరసన ప్రదర్శన

**నవతెలంగాణ-భద్రాచలం రూరల్**



పాలస్తీనా పై ఇజ్రాయిల్ దురహంకార దాడులను వెంటనే ఆపాలని పాలస్తీనాను స్వతంత్ర దేశంగా గుర్తించాలని ప్రజా సంఘాల ఆధ్వర్యంలో నిరసన ప్రదర్శన బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఐద్వా నాయకులు ఉస్తెల జ్యోతి అధ్యక్షతన జరిగిన సభలో సీఐటీయూ జిల్లా అధ్యక్షులు కే.బ్రహ్మాచారి, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు గడ్డంస్వామి మాట్లాడారు. పాలస్తీనా పై ఇజ్రాయిల్ దురహంకార దాడులు కారణంగా అమాయక ప్రజలు వేలాదిగా ప్రాణాలు కోల్పోతున్నారని అన్నారు. పాలస్తీనాను స్వతంత్ర దేశంగా గుర్తించి దాని సార్వభౌమాత్వాన్ని కాపాడాలని వారు కోరారు. గత అనేక సంవత్సరాలుగా తమ దేశంకోసం పోరాడుతున్న పాలాస్తినాకు ప్రపంచ దేశాలు అండగా నిలవాలని అన్నారు. పాలస్తీనా పై ఇజ్రాయిల్ దాడులు ఆపాలంటూ ఐక్యరాజ్యసమితిలో తీర్మానం చేశాయని ఇందులో భారత ప్రభుత్వం దూరంగా ఉండటం దురదృష్టకరమని అన్నారు. ఇజ్రాయిల్ దాడులలో అనేకమంది చిన్నారులు అనాధలుగా మిగిలిపోతున్నారని, ఆకలి కేకలతో అక్కడ ప్రజలు ప్రమాదకర పరిస్థితుల్లో బతుకుతున్నారని వారికి ప్రపంచ దేశాలు అండగా నిలవాల్సిన అవసరం ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా నాయకులు భూక్యా రమేష్, పట్టణ కో కన్వీనర్ ఎం.రేణుక, పట్టణ నాయకులు బండారు శరత్ బాబు, వై.వెంకట రామారావు, పి.సంతోష్ కుమార్, లక్ష్మణ్, ఐద్వా జిల్లా నాయకులు యన్.లీలావతి, బి.కుసుమ, కెవిపిఎస్ జిల్లా అధ్యక్షులు కోరాడ శ్రీనివాస్, ఎస్ఎఫ్ఐ జిల్లా నాయకులు సంద్ర భూపేంద్ర, తెలంగాణ ఆదివాసి గిరిజన సంఘం పట్టణ కార్యదర్శి కుంజా శ్రీనివాస్ పాల్గొన్నారు.

# పాలస్తీనాకు మద్దతుగా ప్రజాసంఘాల ప్రదర్శన

**నవతెలంగాణ-కొత్తగూడెం**

కేంద్రంలో బీజేపీ ప్రభుత్వం ఐక్యరాజ్య సమితిలో ఓటింగ్‌కు దూరంగా ఉండటం అంటే సామ్రాజ్యవాద అమెరికాకు తొత్తుగా వ్యవహరించడమేనని, భారత దేశం గాంధీ కాలం నుండీ పాలస్తీనా వైపే ఉందని ప్రజాసంఘాల నాయకులు తెలిపారు. బుధవారం పాలస్తీనాకు మద్దతుగా ప్రదర్శన నిర్వహించారు. స్థానిక కొత్తగూడెం పట్టణ కేంద్రంలో ప్రజాసంఘాల కార్యాలయం మంచికంటి భవన్ ఎదుట సీఐటీయూ, రైతు సంఘం, వ్యవసాయ కార్మిక సంఘం, ఐద్వా, డీవైఎఫ్ఐ, ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో ప్లకార్డులతో పాలస్తీనా సంఘీభావ కార్యక్రమం నిర్వహించారు. అనంతరం జరిగిన కార్యక్రమంలో డీవైఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు లిక్కి బాలరాజు అధ్యక్షత వహించారు. రైతు సంఘం జిల్లా కార్యదర్శి అన్నవరపు సత్యనారాయణ, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి రేపాకుల శ్రీనివాస్, ఐద్వా జిల్లా కార్యదర్శి ఎం.జ్యోతి, సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి డి.వీరన్న, ఎస్ఎఫ్ఐ జిల్లా




కార్యదర్శి బి.వీరభద్రం మాట్లాడుతూ ఐక్యరాజ్య సమితిలో గాజాపై ఇజ్రాయెల్ చేసిన దాడికి వ్యతిరేకంగా, దాడులను తక్షణమే ఆపాలని తీర్మానం ప్రవేశపెడితే ఓటింగ్‌కు భారత్ గైర్హాజరు కావడం అంటే సామ్రాజ్యవాద అమెరికాకు భారత్ ప్రభుత్వం తొత్తుగా వ్యవహరించడమేనని ప్రజా సంఘాల నాయకులు విమర్శించారు. గాజాలో 10 వేల మంది సాధారణ పౌరులు మరణించారని, 20 వేలకు పైగా గాయాల పాయ్యారని, చిన్న పిల్లలు, మహిళలు వేలాది మంది చనిపోయారని, హాస్పిటల్స్‌పై కూడా దాడులు చేయడం అమానవీయమన్నారు. 16 సంవత్సరాలుగా పాలస్తీనాకు అంతర్జాతీయంగా సహకరించే దేశాలను అమెరికా కట్టడి చేస్తోందని, గాజాకు ఆహారం, ఇంధనం, మందులు ఇతర దేశాల నుండి దిగుమతి చేసుకునేందుకు వీల్లేకుండా అమెరికా పాలస్తీనాకు సహకారం అందించే దేశాలపై కక్ష్య సాధింపు చర్యలకు దిగుతుందని తెలిపారు. గాజా పట్టణం బహిరంగ జైలుగా మారిందని, 2.3 మిలియన్ పాలస్తీనియన్ జనాభా ఉండే పట్టణంలో ఇజ్రాయెల్ రూపంలో లాభాల వేటలో సామ్రాజ్యవాద రక్కసి కోరలు చాచిందన్నారు. ఇరు దేశాలకు మారణాయుధాలు సరఫరా చేస్తూ యుద్ధాన్ని తీవ్రతరం చేస్తోందని అన్నారు. ఇజ్రాయెల్ తక్షణమే పాలస్తీనియన్ ప్రజల భూములు ఆక్రమణ ఆపి, పాలస్తీనియన్ పౌరులపై అణచివేతను ఆపితేనే శాంతి నెలకొనే అవకాశం ఉందన్నారు. మహాత్మా గాంధీ నేతృత్వంలో భారత దేశం పాలస్తీనాకు మద్దతుగా నిలబడిందని, ఇదే వైఖరి నేడూ పునరుద్ఘాటించిల్సిందేనని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో పీఎన్ఎం జిల్లా కార్యదర్శి కూరపాటి సమ్మయ్య, ఐద్వా జిల్లా సహాయ కార్యదర్శి సందకూరి లక్ష్మీ, నందిపాటి రమేష్, వై.వెంకటేశ్వరరావు, ధారావత్ వెంకన్న, బాలకృష్ణ, రాములు, రమ, రాజ్యలక్ష్మి, నాగ కృష్ణ, రామ్ చరణ్ తదితరులు పాల్గొన్నారు.



## 30 రోజులు కష్టపడండి..

- 30 ఏళ్లు గుర్తుండేలా అభివృద్ధి చూపిస్తా
- విప్, ఎమ్మెల్యే రేగా

**నవతెలంగాణ-బూర్గంపాడు**

30 రోజులు కష్టపడండి..30 ఏళ్లు గుర్తుండేలా అభివృద్ధి చూపిస్తానని బీఆర్ఎస్‌తోనే మరింత అభివృద్ధి సాధ్యమని ప్రభుత్వ విప్, పినపాక ఎమ్మెల్యే రేగా కాంతారావు అన్నారు. బూర్గంపాడు మండలం లక్ష్మీపురం గ్రామంలో బుధవారం మండలంలోని బీఆర్ఎస్ పార్టీ ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు, పార్టీ ముఖ్య నాయకులతో కలిసి ప్రత్యేక సమావేశంలో ఆయన మాట్లాడారు. దేశానికే మార్గ దర్శకంగా సీఎం కేసీఆర్ సుపరిపాలన అందించారని ఆయన అన్నారు. నియోజకవర్గాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి చేశానని ఆయన అన్నారు. కార్యకర్తలను కంటికి రెప్పలా చూసుకుంటానని, పార్టీ గెలుపు కోసం ప్రతి ఒక్కరూ కష్టపడి పని చేయాలని ప్రభుత్వ సంక్షేమ పథకాలు ప్రజలకు వివరిస్తూ ఓట్లు అడగాలని ఆయన పేర్కొన్నారు. ఈ ఎన్నికలలో బీఆర్ఎస్ పార్టీ విజయానికి అహర్నిశలు కృషి చేయాలని, పార్టీ గెలుపు కోసం ప్రతి ఒక్కరూ కష్టపడాలని ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజలకు వివరిస్తూ ఓట్లు అడగాలని ఆయన అన్నారు. కాంగ్రెస్‌కు దమ్ముంటే ప్రజాక్షేత్రంలో తెలుసుకోవాలని, హత్య రాజకీయాలు చేసి గెలవాలనుకోవడం చేతగాని తనానికి నిదర్శనమని ఆయన అన్నారు. హత్య రాజకీయాలు మానుకోవాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ కామిరెడ్డి శ్రీలత, సొసైటీ అధ్యక్షులు బిక్కసాని శ్రీనివాసరావు, పార్టీ మండల అధ్యక్షుడు గోపిరెడ్డి రమణారెడ్డి, పార్టీ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ జలగం జగదీష్, పార్టీ యువజన మం డల అధ్యక్షులు గోనెల నాని, మాజీ ఎంపీటీసీ సభ్యుడు వల్లూరుపల్లి వంశీకృష్ణ, మాజీ జెడ్పీటీసీ భూపల్లి నరసింహారావు, ఏఎంసీ మాజీ చైర్పర్సన్ పోడియం ముత్యాలమ్మ తదితరులు పాల్గొన్నారు.



## పార్టీ వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడినందుకే సస్పెండ్ చేశారు

**నవతెలంగాణ-మణుగూరు**

మండల అధ్యక్షుడిగా పనిచేసిన గురిజాల గోపిని కాంగ్రెస్ పెద్దలు సస్పెండ్ చేశారని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు పిరినాకి నవీన్ తెలిపారు. బుధవారం పాయం వెంకటేశ్వర్లు క్యాంపు కార్యాలయంలో విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ పార్టీ వ్యతిరేక కార్యకలాపాలు చేస్తున్నాడనే కారణంతో జిల్లా స్థాయి పెద్దలు కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పొదెం వీరయ్య ఆయనను పార్టీ నుండి సస్పెండ్ చేశారన్నారు. మండలంలోని అధికారులు, పాత్రికేయ మిత్రులు దీనిని గమనించాలని కోరారు. పినపాక నియోజకవర్గం కాంగ్రెస్ అభ్యర్థి పాయం వెంకటేశ్వర్లు కొందరు సీనియర్లను కలుపుకుపోవడం లేదని, జరుగుతున్న ప్రచారం అవాస్తవమన్నారు. గురజాల గోపిని కాంగ్రెస్ పెద్దలు సస్పెండ్ చేశారనే, ఈ కారణం చేతనే అతనికి పాయం కొంత దూరంగా ఉన్నారని తెలిపారు. గోపితో కలవనంత మాత్రాన సీనియర్లందరినీ పాయం కల్పకపోవడం లేదని ప్రచారం చేయడం హాస్యాస్పదమన్నారు. ఇలాంటి అసత్య ప్రచారాలు చేస్తే ఊరుకోబోమన్నారు. భవిష్యత్తులో తీవ్ర పరిణామాలు ఎదుర్కోవాల్సి ఉంటుందని హెచ్చరించారు. ఈ సమావేశంలో కేవీ రావు, పుచ్చకాయల శంకర్, కనకయ్య, తాటి బిక్షం, శివ పాషా, బల్లెం సురేష్, రాజేష్, ఆదిలక్ష్మి, మానస తదితర మండల నాయకులు పాల్గొన్నారు.

## నియోజకవర్గం అభివృద్ధిపై స్పష్టమైన హామీ ఇచ్చిన అభ్యర్థికే మా మద్దతు

- ప్రజాసంఘాల జేఏసీ

**నవతెలంగాణ-భద్రాచలం రూరల్**



భద్రాచం నియోజకవర్గం అభివృద్ధిపై స్పష్టమైన హామీ ఇచ్చిన అభ్యర్థికే మా మద్దతు ఉంటుందని ప్రజా సంఘాల జేఏసీ భద్రాచలం నియోజకవర్గం నాయకులు తెలిపారు. బుధవారం భద్రాచలం హరిత హెూటల్ నందు ప్రజా సంఘాల జేఏసీ భద్రాచలం నియోజకవర్గం సమావేశం ఏజెన్సీ ప్రజా సంక్షేమ సంఘం రాష్ట్ర ఆర్గనైజింగ్ కార్యదర్శి కనకం శ్రీమన్నారాయణ అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. ఈ సమావేశాన్ని ఉద్దేశించి అధ్యక్ష కార్యదర్శులు గడ్డం సుధాకర్ రావు, అర్థ వెంకటేశ్వరరావు మాట్లాడారు. భద్రాచలం ప్రాంతం ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో భూ విస్తీర్ణలో 8 మండలాలు సువిషాలమైన విస్తీర్ణం కలిగిన ప్రాంతంగా ఆదివాసి దళిత బడుగు బలహీన వర్గాల ప్రజలు వ్యాపార సమూహాలతో, వ్యవసాయ సాగు బడికి ఈ ప్రాంతం ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో పేరుగాంచిన ప్రాంతంగా ఉందన్నారు. అంతేకాకుండా దక్షిణ అయోధ్యగా పేరుగాంచిన భద్రాచలం నియోజకవర్గం అన్ని వర్గాల ప్రజలకు జీవనమనగనకు భద్రాచలం కేంద్ర బిందువుగా వెలుగొందిందని, అటువంటి భద్రాచలాన్ని విభజన అనంతరం భద్రాచలం రూరల్ మండలాలు అయినటువంటి కూనవరం, వీఆర్ పురం, చింతూరు, మండలాలు కోల్పోవడం వలన భద్రాచలం పట్టణం వరకు మిగిలిందని, చెత్త పోసేందుకు కూడా భూమి లేకుండా చేశారన్నారు.

అందుకనే ప్రజాసంఘాల జేఏసీ ఐదు పంచాయతీలను భద్రాచలంలో కలపాలని భద్రాచలం అభివృద్ధిపై ఇప్పటివరకు అనేక రాజకీయ పార్టీ ఎమ్మెల్యేలు అనాలోచిత నిర్ణయాల వలన భద్రాచలం పూర్తిగా నష్టపోయిందని, ఈ నెల జరగబోయే అసెంబ్లీ ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థులు భద్రాచలం నియోజకవర్గం సమస్యలపై స్పష్టమైన హామీ ప్రకటించిన వారికి ఈ ప్రాంత అభివృద్ధికి పాటుపడే ఎమ్మెల్యే అభ్యర్థికి ప్రజా సంఘాల జేఏసీ భద్రాచలం నియోజకవర్గం మద్దతు ఇస్తామని తెలిపారు. ఈ సమావేశంలో పెట్టం రాజు, కనకం రాంప్రసాద్, కొమ్ము శ్రీనివాస్, పూస శ్రీనివాస్, చీదరగడ్డ శేఖర్, బొక్క పున్నయ్య, గాడిద రాఘవులు, కోగిల గాంధీ, తదితరులు పాల్గొన్నారు.

## నిత్యావసర సరుకుల పంపిణీ

**నవతెలంగాణ-మణుగూరు**



దానధర్మ ట్రస్ట్ చైర్ పర్సన్ గంటా రాధా ఆధ్వర్యంలో మణుగూరు, అశ్వాపురం, పినపాక మండలంలో పేద ప్రజలకు నిత్యావసర సరుకులు, చుట్టుపక్కల ఉన్న దేవాలయాలకు ధూప దీప నైవేద్యం కింద పూజా సామగ్రి గురువారం అందజేశారు. ఈ కార్యక్రమంలో అధిక సంఖ్యలో ప్రజలు పాల్గొన్నారు.

## స్వతంత్ర అభ్యర్థి వెంకట ముత్యం ప్రచారం

**నవతెలంగాణ-చంద్రుగొండ**



నియోజకవర్గం ఎమ్మెల్యేగా గెలిస్తే గిరిజన సమస్యలపై అసెంబ్లీలో ప్రస్తావిస్తానని నాయకపోడు సేవా సంఘం తరుపున స్వతంత్ర అభ్యర్థిగా పోటీచేస్తున్న ఎం. వెంకటముత్యం తెలిపారు. బుధవారం ఆయన చంద్రుగొండలో ప్రచారం చేస్తూ ఓట్లు అభ్యర్థించారు. ఆయన తరుపున కళాకారుల బృందం సభ్యులు ఆట పాటలతో వెంకటముత్యాన్ని గెలిపించాలని ప్రచార రథం ద్వారా ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అశ్వారావుపేట మండల అధ్యక్షుడు సీతా, నాయకపోడు సేవా సంఘం అధ్యక్షుడు చేతి సోమయ్య, వెంకటేశ్వరు తదితరులు పాల్గొన్నారు.

## అయోధ్య రామయ్య పాదుకలకు భద్రాద్రిలో పూజలు

- ఘనంగా పాదయాత్ర ప్రారంభం

**నవతెలంగాణ-భద్రాచలం**

అయోధ్య రామయ్యకు పాదుకా సేవ చేసేందుకు తయారుచేయించిన వెండి పాదులకు భద్రాద్రి శ్రీ సీతారాముల వారి ఆలయంలో ఘనంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. హైదరాబాద్ వాసి, అయోధ్య భాగ్యనగర్ సీతారామ ఫౌండేషన్ చల్లా శ్రీనివాస శాస్త్రి రూ. 91 లక్షల విలువైన 16 కేజీల బంగారు పూత పూసిన ఈ వెండిపాదుకలకు విశాఖ శ్రీ సౌభాగ్య భువనేశ్వరీ పీఠాధిపతి రామానంద భారతీస్వామి ఆధ్వర్యంలో భద్రాద్రి ఆలయంలో పూజలు నిర్వహించి పాదయాత్ర ప్రారంభించారు. భద్రాచలం నుండి అయోధ్య వరకు చల్లా శ్రీనివాస శాస్త్రి ఆధ్వర్యంలో ఈ పాదయాత్ర నాసిక్, త్రయంబకేశ్వరం, చిత్రకూట్, ప్రయాగ మీదుగా 75 రోజులపాటు సుమరు 2 వేల కిలోమీటర్లు పాదయాత్ర జరగనుందని, జనవరి 15వ తేదీన అయోధ్య చేరుకొని 22న అయోధ్య ఆలయంలో ప్రాణ ప్రతిష్ఠ నిర్వహించనున్నారు. రామనామమే జగత్తుకు మోక్షదాయమని అయోధ్య రామయ్యకు పాదుకా సేవ చేయడం శ్రీనివాసశాస్త్రి పూర్వజన్మ సుకృతమని, ఈ దైవ కార్యక్రమం విజయవంతం కావాలని రామానంద భారతీ స్వామి అభిలాషించారు. తన జీవితాన్ని అయోధ్య



రామయ్యకు అంకితమిచ్చానని, గతంలో అయోధ్య రామయ్యకు వెండి ఇటుకలు సమర్పించాని, ఇపుడు పాదుకలు సమర్పించే సేవ దొరకడం అదృష్టంగా భావిస్తున్నానని శ్రీనివాస శాస్త్రి అన్నారు. వెదురుపాక నుండి యాత్రగా వచ్చిన అయోధ్య పాదుకా సేవకులకు టీటీడీ ఎస్వీబీసీ అడ్వైజర్ అడపా దుర్గ ఘనంగా స్వాగతం పలికి పాదుకలను శిరసున ధరించి భక్తులతో కలిసి పూజలు నిర్వహించి పాదుకా సేవ చేసారు.

## పినపాక నుండి పోటీకి సిద్ధం

**వట్టం నారాయణ దొర**

**నవతెలంగాణ-మణుగూరు**

2023 సాధారణ ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ నుండి పోటీ చేస్తానని ఆ పార్టీ పినపాక నియోజకవర్గం నాయకులు పట్టం నారాయణ దొర అన్నారు. బుధవారం విలేకరులతో మాట్లాడుతూ రాష్ట్రంలో అసెంబ్లీ ఎన్నికలు జరగబోతున్నటువంటి సందర్భంలో తెలుగుదేశం రాష్ట్ర పార్టీ విపత్కర పరిస్థితుల్లో ఉన్నదని అన్నారు. నారా చంద్రబాబునాయుడు అక్రమ కేసులో బనాయించబడి ఉన్న ఈ నేపథ్యంలో రాష్ట్రంలో ఎన్నికల్లో పోటీ చేయొద్దని నిర్ణయించడం జరిగిందన్నారు. కానీ అందుకు సంబంధించిన దిశ నిర్దేశం అధిష్టానం నుండి ఇప్పటివరకు రాలేదన్నారు. నియోజకవర్గంలో తెలుగుదేశం పార్టీ ఓటు బ్యాంకు చీలిపోకుండా ఉండాలని నామినేషన్ వేయటానికి నేను సిద్ధంగా ఉన్నానని అన్నారు. కానీ ఈ నెల 2న నియోజకవర్గం పార్టీ ముఖ్య నాయకుల సమావేశంలో పోటీకి లేదా ఇతరుల మద్దతుకి సంబంధించిన పూర్తి నిర్ణయాన్ని పార్టీ నాయకులు, కార్యకర్తలు కలిసి నిర్ణయం తీసుకుంటామన్నారు.

## నవగ్రహాల వద్ద నాగుపాము దర్శనం

**నవతెలంగాణ-భద్రాచలం**

భద్రాచలం గోదావరి ఒడ్డున గల శ్రీ సుబ్రమణ్యా స్వామి ఆలయంలో నవగ్రహాల వద్ద మరమ్మతులు చేస్తుండగా బుధవారం తాచుపాము కనిపించింది. ఆలయ పూజారి ఐటీసీలో పనిచేస్తున్న ఉద్యోగి అవధాన శాస్త్రికి తెలపగా పామును చాకచక్యంగా పట్టుకొని సురక్షిత ప్రాంతంలో వదిలేశారు. నవగ్రహాల వద్ద నాగుపాము దర్శనమివ్వటం స్థానికంగా చర్చనీయాంశమైంది.

# సీఎం కేసీఆర్ రాష్ట్రానికి ఒక ధీమా

- సంక్షేమ పాలన బీఆర్ఎస్ కే సాధ్యం
- విప్, ఎమ్మెల్యే రేగా కాంతారావు



**నవతెలంగాణ-మణుగూరు**

సీఎం కేసీఆర్ తెలంగాణ రాష్ట్రానికి ఒక ధీమా అని, సంక్షేమ ఫలాలు బీఆర్ఎస్ కే సాధ్యమని విప్, ఎమ్మెల్యే రేగా కాంతారావు అన్నారు. బుధవారం విలేకరులతో మాట్లాడుతూ సీఎం కేసీఆర్ సహకారంతో నియోజకవర్గం అన్ని రంగాలలో అభివృద్ధి జరిగిందన్నారు. బీఆర్ఎస్ మ్యానిఫెస్టో ప్రజలను ఆకట్టుకుంటుందన్నారు. సమితి సింగారం గ్రామపంచాయతీ పరిధిలోని వివేకానంద నగర్ ఏరియాలో అభివృద్ధి సంక్షేమ పథకాలు ఆకర్షితులై కాంగ్రెస్ పార్టీ చెందిన సుమారు 40 కుటుంబాలు బీఆర్ఎస్ పార్టీలో చేరారు. వారికి గులాబీ కండువాలు కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 30వ తేదీన జరగనున్న అసెంబ్లీ ఎన్నికలలో కారు గుర్తుకు ఓటు వేసి తనను గెలిపించాలని కోరారు.

# ఉరేసుకుని వ్యక్తి ఆత్మహత్య

**నవతెలంగాణ-బూర్గంపాడు**



ఉరేసుకుని వ్యక్తి ఆత్మహత్య చేసుకున్న ఘటన బుధవారం బూర్గంపాడులో చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాలు ప్రకారం... బూర్గంపాడులోని ఎస్సి కాలనీకి చెందిన కేసుపాక ప్రసాద్ (32) వేలేరుపాడు మండలం రుద్రంకోట గ్రామానికి చెందిన దేవిని మూడేండ్ల క్రితం వివాహం చేసుకున్నాడు. వీరికి ఒక పాప ఉంది. కారు నడుపుకుంటూ కుటుంబాన్ని పోషించుకుంటున్నాడు. నెల రోజుల క్రితం అనారోగ్యంతో భాదపడుతున్న దేవి తన పుట్టింటికి వెళ్లినట్లు తెలిపారు. కాగా ఇటీవల ఉపాధి లేకపోవడంతో మనస్థాపంనకు గురైన ప్రసాద్ తన ఇంట్లో ఉరేసుకుని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. గమనించిన కుటుంబసభ్యులు పోలీసులకు సమాచారం అందించగా సంఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు మృతికి గత కారణాలపై తెలుసుకున్నారు. మృతుడి తండ్రి కేసుపాక ఫకీర్ పిర్యాదు మేరకు హెడ్ కానిస్టేబుల్ స్వామి కేసు నమోదు చేసుకున్నారు. మృతదేహానికి ప్రభుత్వ ఆసుపత్రిలో పోస్టుమార్టం నిర్వహించి కుటుంబ సభ్యులకు అప్పగించారు.



# బీఆర్ఎస్‌కు మండల ప్రధాన కార్యదర్శి రాజీనామా

**నవతెలంగాణ-చంద్రుగొండ**

అధికార పార్టీ బీఆర్ఎస్‌కు మండల ప్రధాన కార్యదర్శి ఉప్పతల ఏడుకొండలు, తన అనుచరులతో కలిసి రాజీనామా చేశారు. సుమారు 200 మందితో కలిసి రాజీనామా చేశానని బుధవారం ఆయన స్వగృహంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వెల్లడించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు ఒంటెద్దు పోకడే రాజీనామాకు ప్రధాన కారణమని ఆరోపించారు. సర్పంచులు, ఎంపీటీసీలు, ఎంపీపీలతో సహా పార్టీ మారారు అన్నారు. తాను మండలం ప్రధాన కార్యదర్శిగా చేరినప్పటి నుంచి అనేక ఇబ్బందులకు గురి చేశారని, తనతోపాటు తన అనుచరులు ఇబ్బందులు పడటం ఇష్టం లేకనే తుమ్మల నాయకత్వంలో పనిచేసేందుకు సిద్ధపడ్డానన్నారు. త్వరలో కాంగ్రెస్ కండువా కప్పుకోనున్నట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు శివప్రసాద్, మాజీ ఎంపీటీసీ చాపలమడుగు లక్ష్మణరావు, అనుచరులు బి.ఆంజనేయులు కే.లక్ష్మణ్, సాంబ తదితరులు ఉన్నారు.

# అమరవీరుల ఆశయాల బాటలో నడుద్దాం

**నవతెలంగాణ-జూలూరుపాడు**

కమ్యూనిస్టు ఉద్యమంలో ఎందరో తమ ప్రాణాలను తృణప్రాయంగా అర్పించారని, తెలంగాణ మాగానం మీద సాగిన విరోచిత తెలంగాణ సాయుధ పోరాటంలో 4,000 మంది కమ్యూనిస్టు యోధులు వీర మరణం పొందారని వారి త్యాగాల బాటలో అమరుల ఆశయ సాధన కోసం ముందుకు సాగాలని సీపీఐ ఎంఎల్ ప్రజాపంథా మండల కార్యదర్శి భానోత్ ధర్మ కోరారు. నవంబర్ 1 నుంచి 9 వరకు అమరవీరుల వర్ధంతి సభలు జరపాలని రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా బుధవారం అన్నారు పాడు గ్రామంలో జరిగిన అమరవీరుల వర్ధంతి సభలో ధర్మ మాట్లాడారు. ఈ కార్యక్రమంలో జవహర్ లాల్, ఈరు, నరేష్, జగదీష్, ధన్వంతరావు బాలాజీ, దస్రు, సుజాత, కైలా, ఆజాద్, వెంకన్న, బాబు తదితరులు పాల్గొన్నారు.

# ఇండియన్ ప్రజా కాంగ్రెస్ పార్టీలో చేరికలు

**నవతెలంగాణ-జూలూరుపాడు**



మండలంలో ఏవిఆర్ ఫంక్షన్ హాల్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో నేషనల్ లీడర్ సుధీర్ ఆదేశాలతో రాష్ట్ర ఇంచార్జి రవిచంద్ర చవాన్ ఆధ్వర్యంలో బానోతు దుర్గాప్రసాద్, బానోతు రాంబాబు నాయక్, బోడ రవి, బాలాజీ నాయక్ తదితర నాయకులు ఇండియన్ ప్రజా కాంగ్రెస్ పార్టీలో చేరారు. రాబోయే సార్వత్రిక ఎన్నికల్లో ఈ పార్టీ ద్వారా వివిధ నియోజకవర్గాల్లో ఎమ్మెల్యే అభ్యర్థులుగా పోటీ చేస్తామని ఈ సందర్భంగా వారు తెలిపారు.



# సింగరేణి కాంట్రాక్ట్ కార్మికులను క్రమబద్ధీకరిస్తామని మ్యానిఫెస్టోలో చేర్చాలి

**నవతెలంగాణ-మణుగూరు**

సింగరేణి కాంట్రాక్ట్ కార్మికులను క్రమబద్ధీకరిస్తామని కాంగ్రెస్ పార్టీ మ్యానిఫెస్టోలో చేర్చాలని పినపాక శాసనసభ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి పాయం వెంకటేశ్వర్లకు ఐఎఫ్‌టీయూ ఆధ్వర్యంలో వినతి పత్రం అందజేశారు. గోదావరిలోయ బొగ్గు గని కార్మిక సంఘం రాష్ట్ర కార్యదర్శి యస్‌డీ నాసర్ పాషా మాట్లాడుతూ దక్షిణాది పరిశ్రమల ఆయువుపట్టు తెలంగాణకు వెన్నెముక సింగరేణి సంస్థ ఎర్రని రక్తాన్ని, తెల్లని చెమటగా మార్చి నల్లని బొగ్గును వెలికి తీసి జగతికి తెల్లని వెలుగునిస్తున్న 42 వేలమంది పర్మినెంట్ కార్మికులతో పాటు వివిధ గనులు డిపార్ట్మెంట్లలో, ఓబి వర్కర్లుగా సుమారు 30 వేలమందికి పైగా పొరుగు సేవలు, కాంట్రాక్ట్ కార్మికులుగా పనిచేస్తున్నారు. ఇప్పటికైనా రాజకీయ పార్టీలు ప్రభుత్వాలు తమ కష్టాన్ని గుర్తించాలని తమకు న్యాయం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఏ.మంగి లాల్, కె.వీర్రాజు, వెంకట నరసయ్య, పొగరు రామకృష్ణ, ఓబీ వర్కర్లు పాల్గొన్నారు.

# 11న విశ్వరూప మహాసభ

- ఏపూరి వెంకటేశ్వరరావు మాదిగ

**నవతెలంగాణ-భద్రాచలం**

నవంబర్ 11న విశ్వరూప మహాసభ విజయవంతం చేయాలని ఎమ్మార్పీఎస్ జిల్లా ఇన్‌చార్జి ఏపూరి వెంకటేశ్వరరావు మాదిగ తెలిపారు. బుధవారం టీఎన్జీవో భద్రాచలం కార్యాలయం నందు ఎమ్మార్పీఎస్, ఎంఎస్పి అనుబంధ సంఘాల జిల్లా ముఖ్య కార్యకర్తల అత్యవసర సమావేశం ఎమ్మార్పీఎస్ పట్టణ అధ్యక్షుడు పుట్టబంజర ప్రకాష్ మాదిగ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా ఏపూరి వెంకటేశ్వరరావు మాట్లాడుతూ మహాజన నేత మందకృష్ణ మాదిగ ఆదేశాల మేరకు 11 జరుగు మాదిగల విశ్వరూప మహాసభ విజయవంతం చేయడానికై భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని ఐదు నియోజకవర్గాల్లో ప్రచారం, జన సమీకరణ కోసం నియోజకవర్గ ఇన్చార్జిల బృందాన్ని ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు.

కొత్తగూడెం, అశ్వారావుపేట, పినపాక, ఇల్లందు, భద్రాచలం ఇన్‌చార్జిలుగా వంగూరు ఆనందరావు మాదిగ, కోలికపోగు వెంకటేశ్వర్లు మాదిగ, దేపంగి రమణయ్య మాదిగ, అలవాలరాజా మాదిగ, ఇసంపల్లి కృష్ణ మాదిగలను నియమించినట్టు తెలిపారు. కార్యక్రమంలో ఎంఎస్పి, ఎమ్మార్పీఎస్ అనుబంధ సంఘాల నాయకులు మచ్చ వీర్రాజు మాదిగ, కొమ్ము హుస్సేన్ మాదిగ, ఇసుకల కొండయ్య మాదిగ, సతీష్ మాదిగ, రామచంద్ర మాదిగ, వెంకటేశ్వర్లు మాదిగ, ప్రభాకర్ మాదిగ తదితరులు పాల్గొన్నారు.



## కరపత్రాలను విడుదల చేసిన ఎమ్మార్పీఎస్

**జూలూరుపాడు :** ఎమ్మార్పిఎస్ జాతీయ అధ్యక్షులు మందా కృష్ణ మాదిగ, జిల్లా ఎమ్మార్పీఎస్ అధ్యక్షుడు దేపంగి రమణయ్య మాదిగ ఆదేశానుసారం ఈ నెల 11వ తారీకున హైదరాబాదులో జరగనున్న మాదిగల విశ్వరూప మహాసభను విజయవంతం చెయ్యాలని మండల నాయకులు పిలుపునిచ్చారు, ఈ సందర్భంగా మండల కేంద్రంలో కరపత్రాలను విడుదలజేశారు. మండల ప్రధాన కార్యదర్శి మిర్యాల కిరణ్ కుమార్ మాట్లాడారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు నాగరాజు, కోట కుమార్ బాబు, మండల అధికార ప్రతినిధి సాంబ, పుల్లారావు, శివకృష్ణ, స్టాలిన్ తదితరులు పాల్గొన్నారు.

# కార్మికులు ఐక్యమత్యంతో ముందుకు సాగాలి

**నవతెలంగాణ-మణుగూరు**

కార్మికులు ఐకమత్యంగా ముందుకు సాగాలని ఏఐటీయూసీ జిల్లా ఉపాధ్యక్షులు ఆర్.లక్ష్మీనారాయణ పిలుపునిచ్చారు. బుధవారం సీపీఐ కార్యాలయంలో బార్ షాప్ వర్కర్స్ యూనియన్ జనరల్ బాడీ సమావేశం పగడయ్య అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో ఆయన హాజరై మాట్లాడుతూ కార్మికుల సంక్షేమం కోసం ఆర్థిక నిధి సమకూర్చుకోవాలని అన్నారు. కార్మికుల ఐకమత్యంగా ఉంటూ సమస్యల పరిష్కారం కోసం ముందుండాలని మీకు అండగా ఏఐటీయూసీ, సీపీఐ నిలబడుతుందని అన్నారు. సీపీఐ పట్టణ కార్యదర్శి దుగ్యాల సుధాకర్, ఏఐటీయూసీ మండల కార్యదర్శి అక్కి నరసింహారావు, హాజరై మాట్లాడారు. ఈ కార్యక్రమంలో బోశెట్టి సతీష్ లక్ష్మణ్, సాంబ, నరసింహారావు, కొండయ్య, తిరుమల రావు, రమేష్ కార్మికులు హాజరయ్యారు.

# నాటు సారాయి తరలిస్తున్న వ్యక్తిపై కేసు నమోదు

**దుమ్ముగూడెం :** నాటు సారాయి తరలిస్తున్న ఓ వ్యక్తిపై దుమ్ముగూడెం పోలీసులు కేసు నమోదు చేశారు. బుధవారం మధ్యాహ్నం 12 గంటల సమయంలో ఏఎస్ఐ సత్యనారాయణ, స్టేషన్ సిబ్బందితో కలిసి చిన్న నల్లబల్లి గ్రామ శివారులో వాహన తనిఖీలు చేస్తుండగా ఓ వ్యక్తి మోటార్ సైకిల్ మీద వస్తూ పోలీస్ వారిని చూసి కంగారు పడుతూ కనిపించాడు. పోలీసులు అతనిని ఆపి తనిఖీ చేయగా అతని వద్ద 8 లీటర్ల నాటు సారాయి సంచిలో తరలిస్తూ పట్టుబడ్డాడు. దీని విలువ సుమారు రూ.2400 ఉంటుంది. పట్టుబడ్డ వ్యక్తి వివరాలు అడుగగా గుగులోత్ రాంప్రసాద్ సజ్జానపురం గ్రామంగా తెలిపాడు. ఇట్టి నాటు సారాయిని చత్తీస్గడ్‌లో తక్కువ ధరకు కొని చుట్టుపక్కల గ్రామాల్లో ఎక్కువ ధరకు అమ్ముతు న్నానని ఒప్పుకున్నాడు. వెంటనే అతని వద్ద ఉన్న నాటు సారాయి తో పాటు మోటార్ సైకిల్‌ను స్వాధీనం చేసుకొని, స్టేషన్‌కు తీసుకురాగా ఎస్సై కేశవరావు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# ముత్యాలమ్మ ఆలయం ద్వితీయ వార్షికోత్సవం

**నవతెలంగాణ-అశ్వారావుపేట**

మండలంలోని అచ్యుతాపురం సమీపంలోని శ్రీ ముత్యాలమ్మ దేవి ఆలయం ద్వితీయ వార్షికోత్సవ వేడుకల్ని బుధవారం అత్యంత భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఆలయ వార్షికోత్సవం సందర్భంగా అమ్మవారికి పంచామృతాభిషేకాలు, 108 బిందెలతో జలాభిషేకాలు నిర్వహించారు. మహిళలు సహస్రనామ కుంకుమార్చనలు, కుంకుమ పూజలతోపాటు వివిధ రకాల పూజలు చేపట్టారు. అనంతరం ఆలయం వద్ద అన్నసమారాధన కార్యక్రమాన్ని నిర్వహించగా, భక్తులు అధిక సంఖ్యలో హాజరైయ్యారు. ఈ కార్యక్రమంలో ఆలయ ధర్మకర్తలు ఇనుగంటి హరిబాబు, అల్లాడ నరసింహారావు పాల్గొన్నారు.

# నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

**నవతెలంగాణ-ఆళ్ళపల్లి/గుండాల**

ఆళ్ళపల్లి, గుండాల మండలాల్లో గురువారం విద్యుత్ సరఫరాకు ఉదయం 7 గంటల నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు అంతరాయం కలుగుతుందని వినియోగదారులు ఆటంకాన్ని గమనించి సహకరించాలని స్థానిక ఉమ్మడి మండలాల విద్యుత్ శాఖ అధికారి ఎన్.రమేష్ బాబు బుధవారం ఓ ప్రకటనలో తెలిపారు. ఖమ్మం జిల్లాలోని బూడిదంపాడులో గల 220కేవీ సబ్ స్టేషన్ మరమ్మతు పనులు ఉన్నాయని పేర్కొన్నారు.

# వేధింపులపై కేసు నమోదు

**నవతెలంగాణ-బూర్గంపాడు**

గత కొంత కాలంగా భార్యను వేదిస్తున్న భర్తతో పాటు అతని కుటుంభ సభ్యులపై బుధవారం బూర్గంపాడు పోలీస్టేషన్‌లో కేసు నమోదైంది. పోలీసులు తెలిపిన వివరాలు ప్రకారం... సారపాక గ్రామపంచాయతీలో గల రాజీవ్ నగర్ కాలనీకి చెందిన తుమ్మల సాయి పద్మజతో పాల్వంచకు చెందిన తుమ్మల శివ సాయిరెడ్డికి 2020లో వివాహం జరిగింది. గత సంవత్సర కాలం నుంచి భర్తతో పాటు అత్త హేమలత, మరిది అఖిల్ కుమార్ వేదింపులకు గురి చేస్తున్నట్లు తెలిపారు. భాదితురాలి ఫిర్యాదు మేరకు ఏఎస్సై నారాయణ రావు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# నాటు సారా స్వాధీనం

**నవతెలంగాణ-అశ్వారావుపేట**

అక్రమంగా తరలిస్తున్న నాటు సారాను బుధవారం ఎక్సైజ్ అధికారులు స్వాధీనం చేసుకున్నారు. మండలంలోని కొత్తూరు వద్ద చెక్ పోస్టు వద్ద స్థానిక ఎక్సైజ్ సీఐ నాగయ్య ఆధ్వర్యంలో వాహనాల తనిఖీ నిర్వహిస్తుండగా ఏపీలోని ఏలూరు జిల్లా వేలేరుపాడు మండలం మాధారం నుంచి ద్విచక్రవాహనం పై అశ్వారావుపేటకు తరలిస్తున్న 30 లీటర్ల నాటు సారాను గుర్తించి స్వాధీనం చేసుకున్నారు. సారాను తరలిస్తున్న కొత్తూరుకు చెందిన డేరంగుల కృష్ణ, సంధ్యలను అదుపులోకి తీసుకొని ద్విచక్రవాహనాన్ని సీజ్ చేశారు. నాటు సారా తరలిస్తున్న వారిద్దరిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎక్సైజ్ సీఐ తెలిపారు. ఈ తనిఖీల్లో ఎక్సైజ్ ఎస్సైలు కె.రాజేశ్వరరావు, సీ.హెచ్ శ్రీహరిరావు, సిబ్బంది తిరుపతి, భరత్, లావణ్య ఉన్నారు.



# చంద్రబాబు చిత్రపటానికి పాలాభిషేకం

**నవతెలంగాణ-దుమ్ముగూడెం**

52 రోజులపాటు జైల్లో ఉండి విడుదల అయిన తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు చిత్రపటానికి మండల తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో బుధవారం పాలాభిషేకం నిర్వహించారు. ముందుగా ములకపాడు గ్రామంలో గల అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా జరిగిన సభలో అధ్యక్షులు కొమరం దామోదర రావు మాట్లాడుతూ, సంఘీభావం తెలిపేందుకు వచ్చిన నాయకులు అందరికీ ధన్యవాదములు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాతూరి ప్రసాద్, వెంకటేశ్వరరావు, కెల్లావేణు, కారం గోపాల్, రామకృష్ణ, రాంబాబు, పుట్టామూర్తి, పృధ్వీ, అబ్బులు, నారాయణ తదితరులు పాల్గొన్నారు.



# మీ శీనన్నను ఆశీర్వదించండి

- దశాబ్దకాలంగా మీలో ఒకరిలా ఉన్నారు
- ఇంటింటి ప్రచారంలో పొంగులేటి మాధురి

**నవతెలంగాణ నేలకొండపల్లి**

నేలకొండపల్లి, ముజ్జుగూడెం గ్రామాలలో గడపగడపకు కాంగ్రెస్ కార్యక్రమంలో భాగంగా పాలేరు అసెంబ్లీ నియోజకవర్గ అభ్యర్థి పొంగులేటి శ్రీనివాసరెడ్డి సతీమణి పొంగులేటి మాధురి బుధవారం విస్తృతంగా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఇంటింటికి వెళ్లి కాంగ్రెస్ మేనిఫెస్టోలోని ఆరు గ్యారెంటీలను వివరిస్తూ ఓట్లు అభ్యర్థించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో ఇందిరమ్మ రాజ్యం వస్తేనే రైతులు, కూలీలు, కార్మికులు అన్ని వర్గాల ప్రజానీకానికి సంక్షేమ అభివృద్ధి ఫలాలు అందుతాయన్నారు. పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి గత దశాబ్ద కాలానికి పైగా జిల్లా వ్యాప్తంగా ఆపదలో ఉన్న ప్రతి ఒక్కరికి అండగా నిలుస్తూ ప్రజల ఆధారాభిమానాలు పొందిన నాయకుడు అన్నారు. అటువంటి వ్యక్తిని పాలేరు ఎమ్మెల్యేగా గెలిపించుకుంటే ఈ ప్రాంత ప్రజలకు ఎంతో మేలు జరుగుతుందన్నారు. చిన్నా పెద్ద తేడా లేకుండా ప్రతి ఒక్కరికి శీనన్నగా ప్రజల మనసులను గెలుచుకున్న మీ పొంగులేటి శీనన్నను నిండు మనసుతో ఆశీర్వదించి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు నెల్లూరి భద్రయ్య, శాఖమూరి రమేష్, కొడాలి గోవిందరావు, వేగినాటి లక్ష్మీనరసయ్య, కొమ్మూరి నరేష్, ఎంపీటీసీ రేగూరి వాసవి, చిలకల సీతారావమ్మ, వెన్నపూసల సీతారాములు, మైస శంకర్ మామిడి వెంకన్న, కుక్కల హనుమంతరావు, బచ్చలకూరి నాగరాజు, జక్రిపోతుల అంజని, సత్యనారాయణ, లిక్కి వీరబాబు, వడ్డే జగన్ పాల్గొన్నారు.



# సీపీఎస్, ఎన్‌పీపీ రద్దు కోరుతూ చలో పార్లమెంట్

**నవతెలంగాణ - ఖమ్మం ప్రాంతీయ ప్రతినిధి**

స్కూల్ టీచర్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా (ఎస్‌టీఎఫ్‌ఐ) పిలుపు మేరకు జాతీయ విద్యా విధానం-2020, జాతీయ పెన్షన్ విధానంను రద్దు చేయాలని, ఆదాయపు పన్ను పరిమితిని పెంచాలని కోరుతూ నవంబర్ మూడో తేదీన నిర్వహించనున్న చలో పార్లమెంట్‌లో పాల్గొనేందుకు ఖమ్మం జిల్లా నుండి ఉపాధ్యాయులు తరలి వెళ్లారు. బుధవారం ఉదయం ఐదు గంటలకు ఏపీ ఎక్స్‌ప్రెస్ లో టీఎస్ యూటీఎఫ్ జిల్లా కార్యదర్శి కల్లూరి శ్రీకాంత్ నాయకత్వంలో జిల్లా కమిటీ సభ్యులు రాయల నాగేశ్వరరావు, కొడిసేన విజయ్ కుమార్, ఎం.పుల్లయ్య, కే.సతీష్, మట్ట చిన్న రామచంద్రప్రసాద్ నాయకత్వంలో జి.పాపయ్య, ఎం.రవికుమార్, జయశ్రీ, అనిత, సుధీర్, శ్రీనివాసరావు, వెంకటేశ్వర్లు తదితర 16 మంది సభ్యుల బృందం చలో పార్లమెంట్ కార్యక్రమంలో పాల్గొనేందుకు ఢిల్లీ బయలుదేరి వెళ్లింది. వీరికి టీఎస్ యూటీఎఫ్ ఖమ్మం జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు జీవి నాగమల్లేశ్వరరావు, పారుపల్లి నాగేశ్వరరావు, వెంకన్న, రాంబాబు, కోటేశ్వరరావు తదితరులు వీడ్కోలు పలికారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షుడు జీవీ నాగమల్లేశ్వరరావు మాట్లాడుతూ సీపీఎస్ విధానాన్ని రద్దుచేసి.. పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలని కోరారు. రాజ్యాంగ విలువలు, లక్ష్యాలను వమ్ము చేస్తూ, సమాజంలో అసమానతలు పెంచే జాతీయ విద్యా విధానం 2020ని రద్దు చేయాలన్నారు.

# కలసి కట్టుగా పనిచేసి కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపించాలి

- ఏఐసీసీ అబ్జర్వర్, మహారాష్ట్ర మాజీ మంత్రి మహ్మద్ ఆరీఫ్ ఖాన్

**నవతెలంగాణ-ఖమ్మం**

జిల్లాలో కాంగ్రెస్ పార్టీ టికెట్ ఎవరికి వచ్చిన కాంగ్రెస్ కార్యకర్తలు అందరు కలసి కట్టుగా పనిచేసి పార్టీ అభ్యర్థులను అధిక మెజార్టీతో గెలిపించాలని ఏఐసీసీ అబ్జర్వర్, మహారాష్ట్ర మాజీ మంత్రి మహ్మద్ ఆరీఫ్ ఖాన్ పిలుపునిచ్చారు. బుధవారం ఖమ్మంలోని జిల్లా కాంగ్రెస్ కార్యాలయం (సంజీవరెడ్డి భవన్)లో ఖమ్మం జిల్లాలోని 5 నియోజక వర్గాల సమీక్షా సమావేశం కాంగ్రెస్ జిల్లా కమిటి అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సమావేశంలో ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ టికెట్ ఎవరికి వచ్చిన కాంగ్రెస్ కార్యకర్తలు అందరు కలసి కట్టుగా పనిచేసి పార్టీ అభ్యర్థులను అధిక మెజార్టీతో గెలిపించాలని, కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారెంటీలను ప్రతి గ్రామానికి ప్రతి బూత్‌కు చేరేలా చూడాలన్నారు. ప్రతి కార్యకర్త సైనికుని వలే పనిచేసి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను అఖండ మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ సమావేశంలో కాంగ్రెస్ పార్టీ ఖమ్మం నియోజకవర్గ అభ్యర్థి తుమ్మల నాగేశ్వరరావు, నగర కాంగ్రెస్ అధ్యక్షులు మహ్మద్ జావేద్, దీపక్ చౌదరి, మానుకోండ రాధాకిషోర్, అనుబంధ సంఘ అధ్యక్షులు, పీసీసీ సభ్యులు, రాయల నాగేశ్వరరావు, పుచ్చకాయల వీరభద్రం, వైరా నియోజక వర్గం ఎల్డీఎం కో ఆర్డినేటర్ మద్దినేని రమేష్, జిల్లాలోని పీసీసీ సభ్యులు, బ్లాక్, మండల, పట్టణ అధ్యక్షులు తదితరులు పాల్గొన్నారు.

# ఈ గడ్డ మీద పుట్టిన...మీ బిడ్డను ఆశీర్వదించండి

- బీఆర్ఎస్ పాలేరు అభ్యర్థి కందాళ ఉపేందర్‌రెడ్డి

**నవతెలంగాణ-ఖమ్మంరూరల్**



ఎన్నికలు వచ్చినపుడల్లా బయటి నుంచి ఎంతో మంది వచ్చి మాయమాటలు చెబుతుంటారు కానీ వారి మాటలకు మోసపోవద్దని "ఈ గడ్డమీద పుట్టిన మీ బిడ్డ ఉపేందర్‌రెడ్డిని ఆశీర్వదించి మరో ఐదేండ్లు సేవ చేసే అవకాశం కల్పించాలని బీఆర్ఎస్ పార్టీ పాలేరు నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి కందాళ ఉపేందర్‌రెడ్డి ఓటర్లను కోరారు. మండల పరిధిలోని సత్యనారాయణపురం, తాళ్లేసెతండా, చిన్నతండా, ఇందిరమ్మ కాలనీ, నాయుడుపేట, జలగంనగర్, పెద్దతండాలో బుధవారం ఎన్నికల ప్రచారంనిర్వహించారు. సత్యనారాయణపురంలోని ఆంజనేయస్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు చేసి అనంతరం ప్రచారం ప్రారంభించారు. గ్రామస్థులకు, ప్రజలకు అభివాదం చేసుకుంటూ ముందుకు సాగారు. ఈ సందర్భంగా కందాళ మాట్లాడారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తరువాత, అంతకు ముందు పాలేరు నియోజకవర్గం ఎలా ఉందో ప్రజలు గమనించాలని సూచించారు. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించారు. పాలేరులో కారు గుర్తుకు ఓటు వేసి తనను గెలిపిస్తే, కేసీఆర్ మరోసారి ముఖ్యమంత్రి అవుతారని అపుడు పాలేరు నియోజకవర్గంలోని ప్రతి దళిత కుటుంబానికి దళితబంధు పథకం వర్తిస్తుందని వివరించారు. తాను ప్రతి నిత్యం ప్రజలకు అందుబాటులో ఉండి ప్రజల కష్ట సుఖాల్లో భాగస్వామి అయినట్లు గుర్తుచేశారు. కుల, మత, రాజకీయాలకు అతీతంగా ప్రజలకు అందుబాటులో ఉండి సేవ చేశానని వివరించారు. పాలేరు నియోజకవర్గంలో ప్రజలందరిని, అన్ని రాజకీయ పార్టీల వారిని ఓటు అడిగే హక్కు తనకు మాత్రమే ఉందన్నారు. బీఆర్ఎస్ మరో సారి అధికారంలోకి వస్తే రైతు భీమా మాదిరిగానే భూమి లేని వారికి, కూలీలకు కేసీఆర్ భీమా అమలు చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ బెల్లం ఉమ, జడ్పీటీసీ యండపల్లి వర ప్రసాద్, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు బెల్లం వేణుగోపాల్, సుడా డైరెక్టర్ గూడ సంజీవరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# అంచనాలకు మించి జనం

- 'ప్రజా ఆశీర్వాద సభ' గ్రాండ్ సక్సెస్
- అసెంబ్లీ ఎన్నికల్లో హరిప్రియ ఘన విజయమే, కేసీఆర్ హ్యాట్రిక్ సీఎం
- అందరికీ ధన్యవాదాలు : ఎంపీ రవిచంద్ర

**నవతెలంగాణ-ఇల్లందు**

బీఆర్ఎస్ ప్రజా ఆశీర్వాద సభ విజయవంతమవ్వడంలో భాగస్వాములైన వారందరికీ హృదయపూర్వక ధన్యవాదాలు తెలుపుతున్నట్లు ఎంపీ రవిచంద్ర అన్నారు. ప్రజా ఆశీర్వాద సభ దిగ్విజయం కావడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ ఆయనొక ప్రకటన విడుదల చేశారు. తమ అంచనాలకు మించి జనం సుమారు 85,000మంది సభకు హాజరయ్యారని, కాలినడకన కొందరు, ఊరేగింపుగా మరికొందరు, సొంత వాహనాలపై ఇంకొందరు స్వచ్ఛంధంగా తరలివచ్చారని తెలిపారు. బీఆర్ఎస్ ఇల్లందు నియోజకవర్గ ఎన్నికల ఇంఛార్జిగా వ్యవహరిస్తున్న ఎంపీ రవిచంద్ర సభను విజయవంతం చేయడానికి గాను గత వారం రోజులుగా రేయింబవళ్లు గులాబీ శ్రేణులను ఉత్సాహపర్చడం తెలిసిందే. సభకు హాజరైన అశేష జనవాహిని మండుటెండను సైతం లెక్కచేయకుండా తమ అభిమాన నాయకులు, తెలంగాణ అభివృద్ధి ప్రధాత, ముఖ్యమంత్రి కేసీఆర్ అద్భుతమైన ప్రసంగాన్ని శ్రద్ధాసక్తులతో విన్నారన్నారని తెలిపారు. ఇల్లందు అభ్యర్థి హరిప్రియతో పాటు ఉమ్మడి ఖమ్మం జిల్లాలోని పదికి పది, రాష్ట్రంలోని 90కి పైగా సీట్లను బీఆర్ఎస్ గెల్చుకోవడం, కేసీఆర్ హ్యాట్రిక్ సీఎం కావడం తథ్యమని ఎంపీ వద్దిరాజు ధీమాగా చెప్పారు. సభకు గిరిజనులు, ఆదివాసీలతో పాటు అన్ని వర్గాల ప్రజలు పెద్ద సంఖ్యలో హాజరై విజయవంతం కావడం పట్ల సంతోషం వ్యక్తం చేస్తూ, ఇందుకు అహర్నిశలు కృషి సల్పిన ఎంపీ రవిచంద్రను ముఖ్యమంత్రి కేసీఆర్ భుజం తట్టి అభినందించారు.

# కాంట్రాక్టు కార్మికుల ఫ్రీ మెడికల్ సౌకర్యం అంగీకారం

**సీఐటీయూ కృషి ఫలితంగానే సర్క్యూలర్ విడుదల**

**సీఐటీయూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బి.మధు**

**నవతెలంగాణ-కొత్తగూడెం**

సింగరేణిలో పనిచేస్తున్న ప్రైవేట్ సెక్యూరిటీ గార్డులు, కన్వెయన్స్ డ్రైవర్లకు, ఇతర పర్చేస్ టెండర్లు (యూనిట్ రేట్)లలో పని చేస్తున్న కాంట్రాక్టు కార్మికుల ఫ్రీ మెడికల్ (పీఎంఈ అండ్ ఐఎంఈ) సౌకర్యం కల్పిస్తూ సర్క్యులర్‌ను బుధవారం సింగరేణి డైరెక్టర్ (పా) రిలీజ్ చేశారు. ఈ సర్కులర్ వలన సుమారు నాలుగువేల మంది కాంట్రాక్ట్ కార్మికులకు ఉపయోగం జరుగుతుంది. పీఎంఈ అండ్ ఐఎంఈ చేయించుకునే సందర్భంగా ప్రతి కాంటాక్ట్ వర్కర్ కట్టాల్సిన రూ.2,500లు ఇక కట్టాల్సిన అవసరం లేదు. ఈ సర్కులర్ రిలీజ్ చేసిన సింగరేణి డైరెక్టర్ (పా) ఎస్.బలరాం నాయక్‌కి, దీనికోసం కృషి చేసిన జనరల్ మేనేజర్ (పర్సనల్) బి.హనుమంతరావుకి, పర్సనల్ అధికారులకు సింగరేణి కాంట్రాక్టు కార్మికుల సంఘం (సిఐటియు) ధన్యవాదాలు తెలియజేస్తున్నది. ఈ సర్కులర్ కోసం సింగరేణి కాంటాక్ట్ కార్మికుల సంఘం (సిఐటీయు) గత సంవత్సర కాలంగా కృషి చేసిందని, సీఐటీయూ కృషి ఫలితంగానే ఈ సర్కులర్ విడుదల సాధ్యమైందని సింగరేణి కాంటాక్ట్ కార్మికుల సంఘం (సిఐటీయు) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బి.మధు స్పష్టం చేశారు.

# ప్రజా ఆశీర్వాద సభ విజయవంతం

- భారీగా తరలివచ్చిన మహిళలు
- ప్రణాళికతో సభను విజయవంతం చేసిన సండ్ర

**నవతెలంగాణ-కల్లూరు**



సత్తుపల్లి నియోజకవర్గ ప్రజా ఆశీర్వాద సభకు భారీగా జనం తరలివచ్చి సీఎం కేసీఆర్ బహిరంగ సభను విజయవంతం చేశారు. మండల మండల కేంద్రంలోని ఎన్నెస్పీ క్రాస్ రోడ్ వద్ద మారుతి నగర్‌లో బుధవారం బిఆర్ఎస్ అభ్యర్థి గెలుపును కాంక్షిస్తూ ప్రజా ఆశీర్వాద సభను నిర్వహించారు. గత నాలుగు రోజులుగా సత్తుపల్లి శాసనసభ్యులు సండ్ర వెంకట వీరయ్య కల్లూరులోనే ఉంటూ ముఖ్య మంత్రి సభను విజయవంతం చేయడం కోసం ఐదు మండలాల కార్యకర్తలను, ప్రజా ప్రతినిధులకు ఎప్పటికప్పుడు సూచనలు ఇస్తూ జనాన్ని ప్రజా సభకు తీసుకువచ్చేటప్పుడు తీసుకోవాల్సిన జాగ్రత్తలు ఇస్తూ సభకు వచ్చిన జనానికి ఎలాంటి ఇబ్బందులు కలగకుండా పక్కా ప్రణాళిక అమలు చేశారు. సభకు వచ్చిన జనం ఎండకు ఇబ్బంది పడకుండా భారీ ఎత్తున టెంట్లు ఏర్పాటు చేశారు. సభకు వచ్చిన ప్రజలకు మంచినీళ్ల బాటిళ్లు, మజ్జిగ ప్యాకెట్లు, వాలంటీర్ల చేతఇప్పిస్తూ ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఎక్కడక్కడ జాగ్రత్త తీసుకున్నారు. దీంతో సభకు భారీ ఎత్తున తరలివచ్చినప్పుడుకీ ఎలాంటి ఇబ్బంది లేకుండా చూశారు. టెంట్ కింద వేసిన కుర్చీలు మొత్తం జనంతో నిండిపోవడంతో సభకు ఇరువైపులా జనం వేల సంఖ్యలో నిలబడి సీఎం ప్రసంగం విన్నారు. కేసీఆర్ మాట్లాడుతూ " నువ్వు ప్రజల మనిషివి.. నీ మీద అభిమానంతోనే భారీ ఎత్తున ప్రజలు తరలివచ్చారు" అంటూ సండ్రపై ప్రశంసలు జల్లు కురిపించారు. 70వేల మెజార్టీతో సండ్ర గెలుపు ఖాయమంటూ కేసీఆర్ స్పష్టం చేశారు.

**సభను విజయవంతం చేసిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు : సండ్ర**

ముఖ్యమంత్రి సభను ఎలాంటి ఇబ్బందులు లేకుండా ప్రశాంతంగా సభ జరగటానికి సహకరించిన ప్రజలకు, నాయకులకు, కార్యకర్తలకు, పోలీస్ అధికారులకు పేరుపేరునా ఎమ్మెల్యే సండ్ర వెంకటవీరయ్య కృతజ్ఞతలు తెలిపారు. సభ విజయవంతం కోసం జడ్పీటిసి కట్టా అజయ్‌కుమార్, ఎంపీపీ బీరవెల్లి రఘు, టిఆర్ఎస్ పార్టీ మండల కమిటీ అధ్యక్షుడు పాలపు రామారావు, కీసర వెంకటేశ్వర రెడ్డి, బోబోలు లక్ష్మణరావు, పెడకంటి రామకృష్ణ, కొరకొప్పు ప్రసాద్, సిహెచ్ కిరణ్ మేకల కృష్ణ, కాటేపల్లి రజిని, బంక బాబు విశేష కృషి చేశారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
భద్రాద్రి కొత్తగూడెం
గురువారం | నవంబర్ 02 2023 www.navatelangana.com


# దళిత బంధు బాధితురాలు వేల్పుల ఉదయలక్ష్మికి న్యాయం జరగాలి

- ఎమ్మెల్యే పిఏపై కలెక్టర్ చర్యలు తీసుకోవాలి
- దళిత సంక్షేమ సంఘం డిమాండ్

**నవతెలంగాణ-భద్రాచలం రూరల్**

క్యాన్సర్ వ్యాధితో బాధపడుతున్న నిరుపేద దళితురాలైన వాజేడు మండలం, చెరుకురు గ్రామానికి చెందిన వేల్పుల ఉదయలక్ష్మి దళిత బంధు కోసం ఎమ్మెల్యే పిఏకి రెండు లక్షలు ఇచ్చానని, అ డబ్బులు ఇవ్వకుండా ఇబ్బందులు పెడుతున్నారని మీడియా ముఖంగా ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. నిరుపేద దళితురాలైన వేల్పుల ఉదయలక్ష్మికి న్యాయం చేయాలని దళిత సంక్షేమ సంఘం వ్యవస్థాపక అధ్యక్షులు ముద్దా పిచ్చయ్య డిమాండ్ చేశారు. భద్రాచలం నియోజకవర్గం కేంద్రంలో జరిగిన సమావేశంలో



ముద్దా పిచ్చయ్య మాట్లాడుతూ.. మొదటి విడత దళిత బంధులో నిరుపేద దళితులకు అన్యాయం జరిగిందని అన్నారు. అదేవిధంగా రెండో విడత దళిత బంధులో కుడా ఎంతోమంది నిరుపేద దళితులు పుస్తెలతాళ్ళు, ఇల్లులు, బంగారం తాకట్లు పెట్టి అప్పులు చేసి దళారులకు డబ్బులు ఇచ్చి వందల మంది దళితులు మోసపోవడం జరిగిందని అన్నారు. దళిత బంధులో అన్యాయానికి గురైన దళిత మహిళకు అన్ని రాజకీయ పార్టీలు, అన్ని ప్రజ సంఘాలు స్పందించి అండగా ఉండాలని ఈ సందర్భంగా కోరారు. ఈ సమావేశంలో ఎం.పౌలు, తగరం రాంబాబు, ఆవుల చిన్ని, పి.చంద్రశేఖర్, సౌత్ ఇండియా చమార్ మూమెంట్ నాయకులు ఎం.రోహిత్, ఎం మహేష్ బాబు తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ కొత్తగూడెంను బీసీలకు కేటాయించాలి

- బీసీ హక్కుల సంఘం డిమాండ్

**నవతెలంగాణ-పాల్వంచ**

ఉమ్మడి ఖమ్మం జిల్లాలో అత్యధిక బీసీ జనాభా కలిగిన కొత్తగూడెం నియోజక వర్గాన్ని కాంగ్రెస్ పార్టీ బీసీలకు కేటాయించాలని కొత్తగూడెం నియోజక వర్గ బీసీ హక్కుల సంఘం డిమాండ్ చేస్తున్నదని కొత్తగూడెం సీటు బీసీలకు ఇవ్వాలి. కొత్తగూడెం నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ టికెట్ బీసీలకు కేటాయించాలని లేనిపక్షంలో ఏ ఒక్కరం కూడా ఈ జిల్లాలో బీసీలమైన మేము కాంగ్రెస్ పార్టీకి ఓటు వేయమని బీసీ సంఘం నాయకులు జోగేశ్వర చారి, వెంకన్న గౌడ్, బండి సత్యనారాయణ,



సాంబయ్య, హరి ప్రసాద్ కమలాకర్ హెచ్చరించారు. ఆ సంఘ నాయకులు జోగేశ్వరా చారి, వెంకన్న గౌడ్, బండి సత్యనారాయణ, సాంబయ్య, హరి ప్రసాద్, కమలాకర్, తవుడోజు సత్యనారాయణ, ధర్మపురి రామారావు ఏఐసీసీ, రాష్ట్ర కాంగ్రెస్ పార్టీకి విజ్ఞప్తి చేశారు.

# అమరవీరులకు సంస్మరణ సభలు జరుపుకుందాం

**నవతెలంగాణ-ములకలపల్లి**

మండలంలో రంగాపురం గ్రామంలో మండల కమిటీ సభ్యుడు ఓరుగంటి శ్రీను ఆధ్వర్యంలో అమరవీరుల సంస్మరణ సభ బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఓరుగంటి శ్రీను మాట్లాడుతూ భారత కమ్యూనిస్టు ఉద్యమ లో ఎందరో వీరులు తమ ప్రాణాలర్పించారని, భారత విప్లవోద్యమంలో, స్వతంత్ర ఉద్యమంలో, భగత్ సింగ్, ఆజాద్, అల్లూరి, కర్తార్ సింగ్ లాంటి నేతలు ఎందరో వీర కిషోర్లు తృణప్రాయంగా ప్రాణాలర్పించారన్నారు. నగ్జల్బరి తరంలో కామ్రేడ్ సత్యనారాయణ సింగ్, చారు మంజుధరి, కానూ సన్యల్, దేవులపల్లి, తరిమెళ్ళ నాగిరెడ్డి, చంద్ర పుల్లారెడ్డి, కొల్లా వెంకయ్య, మాదాల నారాయణస్వామి,పైలా వాసుదేవరావు,శ్రీకాకుళ పోరాటంలో అమరులు, గోదావరి లోయ పోరాటాల వారదులుగా సారుదులుగా సరైన పంథా కోసం జీవితాంతం శ్రమించిన కామ్రేడ్స్ రాయల సుభాష్ చంద్రబోస్, డివి కృష్ణ, పొట్ల రామనర్సయ్య, నీలం రామచంద్రయ్య, గడ్డం వెంకట్రామయ్య,



కాంచనపల్లి అమరవీరులు, విద్యార్థి ఉద్యమ నాయకులు కామ్రేడ్ జార్జి రెడ్డి, జంపాల చంద్రశేఖర్ ప్రసాద్, శ్రీపాద శ్రీహరి లాంటి వారు ఎందరో వందలాదిమంది వీరులు ప్రాణాలర్పించి అమరులయ్యారన్నారు. మనమందరం విప్లవద్యమాన్ని ముందుకు తీసుకుపోవడానికి శపథం పూనాలని ఉద్యమాలలో ప్రాణాలర్పించిన అమరులను యాది చేసుకోవడం మన బాధ్యత అనీ నవంబర్ 1 వ తారీకు నుండి నవంబర్ 9 వ తారీకు వరకు అమరవీరుల సంస్మరణ సభలు జరుపుకుందాం అని అమరవీరుల ఆశయాలను ముందుకు సాగించాలన్నారు. ఈ కార్యక్రమంలో భూక్యా భాస్కర్ గడ్డం చిన్నరాజు కోరం రాంబాబు పాల్గొన్నారు.

# ప్రశ్నించే వారికే పట్టం కట్టాలి

- యువత రాజకీయాల్లోకి రావాలి
- బీఎస్పీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యెర్రా కామేష్

**నవతెలంగాణ-పాల్వంచ**

ప్రజా సమస్యలపై ప్రభుత్వాలను ప్రశ్నించే వారికే పట్టం కట్టాలని బీఎస్పీ ఎమ్మెల్యే అభ్యర్థి, అడ్వకేట్ యెర్రా కామేష్ అన్నారు. బుధవారం మన కొత్తగూడెం-మన కామేష్ కార్యక్రమంలో భాగంగా మండల పరిధిలోని తోగ్గుడెం,దంతెలబొర, నారాయణరావు పేట, సంగం గ్రామాల్లో ఇంటింటికీ ఎన్నికల ప్రచారం నిర్వహించి,ప్రజలను సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిస్వార్థంగా, నిజాయితీగా, నిబద్ధతతో, పనిచేసే స్థానికుడిని ఎన్నికల్లో ఎన్నుకోవాలి కోరారు. యువత రాజకీయాల్లోకి రావాలని 75 ఏండ్ల స్వాతంత్ర దేశంలో అవినీతి పేరుకుపోయిందని దాన్ని అంతమొందిచాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల, పట్టణ అధ్యక్షులు కాటబోయిన వసుంధర, కోళ్ళపూడి ప్రవీణ్ కుమార్, వెంకన్న, అనిల్, మంజుల తదితరులు పాల్గొన్నారు.

## మహిళకు నిత్యావసర సరుకులు వితరణ

**నవతెలంగాణ-భద్రాచలం రూరల్**

అనారోగ్యంతో బాధపడుతూ కుటుంబ పోషణకు ఇబ్బందులు పడుతున్న భద్రాచలంలోని ఏఎంసీ కాలనీకి చెందిన ఓ మహిళకు బుధవారం దిశా ప్రొటెక్షన్ వెల్ఫేర్ ఫౌండేషన్ జిల్లా ఉపాధ్యక్షురాలు పూజల లక్ష్మి నిత్యావసరాలు, మందులను అందజేశారు. సమస్యలతో బాధపడుతున్న వారు తమ దృష్టికి తీసుకొస్తే తమకు తోచిన సాయం చేసేందుకు సిద్ధంగా ఉన్నామని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో దివ్య, లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.



## గడపగడపకూ కాంగ్రెస్ పాదయాత్ర ప్రారంభం

**నవతెలంగాణ -బూర్గంపాడు**

బూర్గంపాడులో బుధవారం కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ కార్యాలయం నుండి రామాలయం వరకు ర్యాలీ నిర్వహించి, ఆంజనేయ స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈసందర్భంగా గడప గడపకు కాంగ్రెస్ పార్టీ విస్తృత ప్రచారం నిర్వహించి కాంగ్రెస్ పార్టీ ప్రవేశపెట్టిన ఆరు గ్యారెంటీ లపై ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షులు దుగ్గెంపూడి కృష్ణా రెడ్డి, ఐఎన్టీయూసీ రాష్ట్ర ఉపాధ్యక్షులు మారం వెంకటేశ్వర రెడ్డి, జిల్లా కార్యదర్శి చల్లా వెంకట నారాయణ, సీనియర్ నాయకులు కణితి కృష్ణ, పిఏసిఎస్ మాజీ చైర్మన్ పోతిరెడ్డి వెంకటే శ్వర రెడ్డి, బి -బ్లాక్ మహిళ అధ్యక్షురాలు బర్ల నాగ మణి, టౌన్ అధ్యక్షుడు మందా నాగరాజు పాల్గొన్నారు.

## భవన నిర్మాణ కార్మికుల సమస్యలను ఎన్నికల్లో మేనిఫెస్టోలో పెట్టాలి

**నవతెలంగాణ-ములకలపల్లి**

వచ్చే ఎన్నికలలో బీఆర్ఎస్, కాంగ్రెస్ మేనిఫెస్టోలలో భవన నిర్మాణ కార్మికుల సమస్యలను పెట్టాలని తెలంగాణ భవన నిర్మాణ కార్మిక సంఘం (సిఐటియు) మండల కార్యదర్శి ఓరుగంటి శ్రీను, మండల అధ్యక్షులు సూరం పుల్లారావు డిమాండ్ చేశారు. పెరిగిన నిత్యవసర ధరలతో కార్మికులు ఆర్థిక పరిస్థితులలో నెట్టవేయబడుతున్నారని అన్నారు. రోజువారీగా కూలి చేసుకుంటున్నటువంటి కార్మికులు అనేక ఇబ్బందులు పడుతున్నారని వైద్యం చేయించుకోవాలంటే రోజువారి కూలీ వేతనం సరిపోక భవన నిర్మాణ కార్మికులు అనేక ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. సంక్షేమ బోర్డు లో ఉన్న కానుకలను పెంచాలని డిమాండ్ చేశారు. మ్యారేజ్ కానుక 2లక్షలు ప్రమాదవశత్తు మరణించిన కానుక 10 లక్షలు కానుపు కానుక లక్ష రూపాయలకు పెంచాలని ఈ సమస్యలన్నీ వచ్చే ఎన్నికల్లో రాజకీయ పార్టీల మేనిఫెస్టోలో పెట్టాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కోంద్రు నాగరాజు, పొక్కిలి దానియేలు, సంగు శ్రీను, కొడవే వీరభద్రం, పొక్కిలి సుధాకర్,తదితరులు పాల్గొన్నారు.

## సుబాబుల్ కలప వేలం

**నవతెలంగాణ-అశ్వారావుపేట**

స్థానిక ప్రభుత్వ ఉద్యాన పరిశోధన కేంద్రంలో పెంచిన సుబాబుల్ కలపను అధికారులు బుధవారం వేల నిర్వహించారు. పలువురు వ్యాపారులు వేలంలో పాల్గొనగా అశ్వారావుపేటకు చెందిన టి.సత్యనారాయణ రూ.1.38 లక్షలకు కలపను కైవసం చేసుకున్నారు. కార్యక్రమాన్ని సంగారెడ్డి ఫల పరిశోధనా కేంద్రం సీనియర్ సైంటిస్ట్ డా. వి.సుచిత్ర, సైంటిస్ట్ డా.పి.హరి కాంత్, అశ్వారావుపేట హెచ్.ఆర్.ఎస్ హెడ్,సైంటిస్ట్ విజయ కృష్ణ బృందం నిర్వహించింది. కార్యక్రమంలో పలువురు కలప వ్యాపారులు పాల్గొన్నారు.

## ఆక్సిజన్ మొక్క అందజేత

**నవతెలంగాణ- ఆళ్ళపల్లి**

ఆళ్ళపల్లి, మర్కోడు ప్రభుత్వ హైస్కూల్స్ ప్రధానోపాధ్యాయులు కె.శాంతారావు, బి.బాబులాల్ లకు ఆక్సిజన్ మొక్కలను బుధవారం జాకారం గ్రామం ఎంపీపీఎస్ పాఠశాల హెచ్.ఎం, ప్రకృతి ప్రేమికులు, ఫ్రూటేరియన్ షేక్ మహమూద్ పాషా కానుకగా ఇచ్చి మర్యాద పూర్వకంగా కలవడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సమాజంలో ఉపాధ్యాయులతో పాటు విద్యార్థులు సైతం ఆరోగ్యంతో, ఆనందంగా ఉండాలని దాంతోనే విద్యార్థులు పురోగతి చెందుతారని చెప్పారు. మండలంలోని ప్రతి ఉపాధ్యాయునికి ఆరోగ్య జ్ఞానంతో పాటు పర్యావరణం సంబంధించిన సరైన అవగాహన కలిగి ఉంటే పాఠశాలల్లో మెరుగైన ఫలితాలు వస్తాయన్నారు. దానిలో భాగంగానే మంచి ఆరోగ్యానికి పండ్ల ఆవశ్యకత ఎంతైనా ఉందని గుర్తించడం, తదితర విషయాలపై గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులతో చర్చించడం జరిగిందని తెలిపారు.

## అమరవీరుల వర్ధంతిని మండల వ్యాప్తంగా జరపాలి

**నవతెలంగాణ - ఆళ్ళపల్లి**

ఈ నెల 9వ తేదీ వరకు మండలంలోని గ్రామ గ్రామాన అమరవీరుల వర్ధంతిని జరపాలని స్థానిక సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ రైతు కూలీ సంఘం జిల్లా అధ్యక్షుడు బట్టు ప్రసాద్ పిలుపునిచ్చారు. ఈ మేరకు బుధవారం మర్కోడ్ గ్రామంలోని పార్టీ ఆఫీసులో పాయం లక్ష్మన్న స్తూపం వద్ద కామ్రేడ్ కొమరం సత్యనారాయణ నివాళులు అర్పించి, జెండా ఆవిష్కరణ కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా బట్టు ప్రసాద్ మాట్లాడుతూ... భూమి భుక్తి విముక్తి కోసం ఎందరో వీరులు అమరులు అయ్యారని, వాళ్ళని స్మరిస్తు ప్రతి ఏడాది నవంబర్ నెలలో ప్రతి గ్రామాన జరపాల్సిన బాధ్యత మండలంలోని పార్టీ నాయకులు, కార్యకర్తలపై ఉందన్నారు. ఈ కార్యక్రమంలో ఎన్డీ పార్టీ డివిజన్ నాయకులు బత్తిని సత్యం, మండల నాయకులు ఉప్పయ్య, పూనెం బుచ్చన్న, వీరభద్రం, బుచ్చిరాజాం, తదితరులు పాల్గొన్నారు .

## నిరుపేదలకు దిశ అండగా ఉంటుంది

**జిల్లా అధ్యక్షురాలు మద్దెల అన్నపూర్ణ**

**నవతెలంగాణ-అశ్వాపురం**

నిరుపేదలకు దిశా ప్రొటెక్షన్ వెల్ఫేర్ ఫౌండేషన్ ఎల్లవేళలా అండగా ఉంటుందని జిల్లా అధ్యక్షురాలు మద్దెల అన్నపూర్ణ అన్నారు. బుధవారం ఆ సంస్థ చైర్మన్ బీవీ రాజు, జాతీయ ఉపాధ్యక్షురాలు కళ్యాణి ఆదేశాల మేరకు మండల కేంద్రంలోని నిరుపేదలకు బియ్యం, నిత్యావసరాలను పంపిణీ చేశారు. అనంతరం ఆమె మాట్లాడుతూ తమ సంస్థ ఆధ్వర్యంలో యువతులకు జరిగే అన్యాయాలపై పోరాటం చేయడమే కాకుండా వారికి న్యాయం జరిగే వరకూ అండగా నిలుస్తుందన్నారు. బాధిత మహిళలు సమస్యలేమైనా ఉంటే తమ దృష్టికి తీసుకురావాలని ఈ సందర్భంగా ఆమె కోరారు. నిరుపేదలను ఆదుకోవడం తమ బాధ్యతగా తీసుకున్నామని ఆమె అన్నారు. ప్రజల సహకారంతో మును ముందు మరిన్ని సేవా కార్యక్రమాలు చేపట్టేందుకు కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో మేరీ, లలిత, లత, సమ్మక్క, అరుణ, కళావతి, రమణ పాల్గొన్నారు.

## ఖాదర్ బాబు ఆశయాలను సాధిద్దాం

**సీపీఐ రాష్ట్ర సమితి సభ్యులు ముత్యాల విశ్వనాథం**

**నవతెలంగాణ-పాల్వంచ**



పేద ప్రజలు, కార్మికుల్లో మమేకమై తన తుదిశ్వాస వరకు వారి అభ్యున్నతి కోసం శ్రమించిన ఉప్పుశెట్టి ఖాదర్ బాబు ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచి పోయారని సీపీఐ రాష్ట్ర సమితి సభ్యులు ముత్యాల విశ్వనాథం పేర్కొన్నారు. సీపీఐ సీనియర్ నాయకులు, ఉమ్మడి ఖమ్మం జిల్లా సమితి సభ్యులు, ప్రముఖ న్యాయవాది, మాజీ మున్సిపాలిటీ కౌన్సిలర్ ఉప్పుశెట్టి ఖాదర్ బాబు 6వ వర్ధంతిని బుదవారం ఘనంగా నిర్వహించారు. పాల్వంచలోని రాజీవ్ గాంధీ, కూరగాయలు మార్కెట్ లో ఖాదర్ బాబు స్మారక స్థూపం వద్ద పార్టీ అరుణ పతకాన్ని ఆవిష్కరించి. అనంతరం సి ఆర్ భవన్ సిపిఐ కార్యాలయం నందు జరిగిన సంస్కరణ సభ ఘనంగా నిర్వహించి ఘన నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షులు నరాటి ప్రసాద్, సీపీఐ మండల కార్యదర్శి వీసంశెట్టి పూర్ణచంద్రరావు, సీపీఐ జిల్లా సమితి సభ్యులు బండి నాగేశ్వరరావు, దుగ్గిరాల సుధాకర్, గుండాల నాగరాజు, ఎండి యూసుఫ్, ఏఐటీయూసీ పట్టణ కార్యదర్శి అన్నారపు వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ నుండి బీఆర్ఎస్‌లో చేరిన 30 కుటుంబాలు

### అభివృద్ధి నిరోధకులను ఓడిస్తాం బిఆర్ఎస్‌ను గెలిపిస్తామని తీర్మానం

**నవతెలంగాణ-ఖమ్మం కార్పొరేషన్**

ఖమ్మం మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో త్రీ టౌన్ ప్రాంతంలోని స్థానిక 28వ డివిజన్ ప్రకాష్ నగర్ నందు కాంగ్రెస్ పార్టీని వీడి బీఆర్ఎస్ పార్టీలోకి చేరిన 30 కుటుంబాలకు బీఆర్ఎస్ పార్టీ నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి పువ్వాడ అజయ్ కుమార్ పార్టీ కండువా కప్పి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా పువ్వాడ మాట్లాడుతూ.. అభివృద్ధి నిరోధకులను రానున్న ఎన్నికల్లో ఓడిస్తామని, బీఆర్ఎస్‌ను అత్యధిక మెజారిటీతో గెలిపిస్తామని దీమా వ్యక్తం చేశారు. వచ్చే ఎన్నికల్లో బీఆర్ఎస్ ప్రభుత్వంకు ఓటు వేసి గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. బీఆర్ఎస్ పార్టీలో చేరిన వారిలో విద్యాసాగర్, పాషా, నరసింహాలు, మురళి, రమణ మేస్త్రి, అంజిబాబు, సుమన్, చిరంజీవి, నరసింహారావు, ఉపేందర్, ఉమా మహేష్, వెంకటేశ్వర్లు, వీరేష్, బిబ్లా, వెంకన్నలు ఉన్నారు. ఈ కార్యక్రమంలో కురాకుల నాగభూషణం, ఆర్‌జెసి కృష్ణ, స్థానిక కార్పొరేటర్ గజ్జల లక్ష్మీ వెంకన్న, పగడాల నాగరాజు, కొప్పెర నరసింహారావు, దడాల రఘు, కోడి లింగయ్య పాల్గొన్నారు.

## విద్యార్థుల భవిష్యత్తు ఉపాధ్యాయులపైనే ఉంది

### పాఠాలు బోధించిన డీఈఓ సోమశేఖర శర్మ

**నవతెలంగాణ-వేంసూరు**

ఉపాధ్యాయుల భవిష్యత్తు ఉపాధ్యాయులపై ఆధారపడి ఉంటుందని జిల్లా విద్యాశాఖ అధికారి సోమశేఖర్ శర్మ అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సందర్శించి తరగతి గదులకు వెళ్లి విద్యార్థుల సామర్థ్యాన్ని పరిశీలించి ఉపాధ్యాయులకు పలు సూచనలు అందించారు. తరగతి గదులలో 10వ తరగతి విద్యార్థులకు పాఠాలు బోధించి విద్యార్థులకు ప్రశ్నలు వేసి జవాబులను రాబట్టారు. పదో తరగతి పరీక్షలు రాసే విద్యార్థులు నూటికి నూరు శాతం ఫలితాలు సాధించేందుకు ఉపాధ్యాయులు కృషిచేసి వెనకబడిన విద్యార్థులను గుర్తించి ప్రత్యేక తరగతులు నిర్వహించాలని ఆదేశించారు. పాఠశాలకు ఉపాధ్యాయులు సమయపాలన పాటించినప్పుడే గౌరవం పొందుతారని అన్నారు. డీఈఓతో పాటు ఎంఈఓ సిహెచ్ వెంకటేశ్వరరావు, ప్రధానోపాధ్యాయుడు సుధాకర్ రెడ్డి, రాజేశ్వరరావు, ఉపాధ్యాయులు ఉన్నారు.

## సీపీఐ(ఎం) సానుభూతిపరురాలు అనారోగ్యంతో మృతి

**నవతెలంగాణ-బోనకల్**

మండల పరిధిలోని రావినూతల గ్రామానికి చెందిన సీపీఐ(ఎం) సానుభూతిపరురాలు ఎర్రగాని రాంబాయమ్మ (75) అనారోగ్యంతో బుధవారం మృతి చెందింది. రాంబాయమ్మ భర్త రాములు సీపీఐ(ఎం) సీనియర్ కార్యకర్త. సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో జరిగే ప్రతి కార్యక్రమంలో రాంబాయమ్మ చురుకుగా పాల్గొనేది. గత కొంతకాలంగా అనారోగ్య సమస్యలతో బాధపడుతూ మృతి చెందింది. మృతదేహంపై సీపీఐ(ఎం) సీనియర్ నాయకులు ఎర్రగాని కోటయ్య పార్టీ పతాకాన్ని కప్పి నివాళులర్పించారు. మృతదేహాన్ని సీపీఐ(ఎం) మండల కార్యదర్శి దొండపాటి నాగేశ్వరరావు, మండల కమిటీ సభ్యులు గుగులోతు పంతు, మాజీ ఎంపీటీసీ గండు సైదులు, రెండవ శాఖ కార్యదర్శి కొంగర గోపి, యూత్ నాయకులు ఎర్రగాని నాగరాజు, గీత కార్మిక సంఘం నాయకులు బోయినపల్లి నాగయ్య, ఎర్రగాని బూసి తదితరులు సందర్శించి నివాళు లర్పించారు.

## ఓటు హక్కు వినియోగంపై అవగాహన : కలెక్టర్



**నవతెలంగాణ-మధిర**

మధిరలో బుధవారం జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ వీపీ.గౌతమ్ పర్యటించారు. ఈ పర్యటనలో భాగంగా ముందుగా జిల్లా కలెక్టర్ ప్రజలకు ఓటు హక్కు వినియోగంపై అవగాహన కల్పించారు. నవంబర్ 30వ తేదీన జరిగే ఎన్నికల్లో ప్రజలందరూ తప్పనిసరిగా ఓటు హక్కును వినియోగిం చుకోవాలని సూచించారు. అనంతరం ఖాజీపురం పాలిటెక్నిక్ ప్రభుత్వ కళాశాలలో భద్రపరిచిన ఈవీఎం స్ట్రాంగ్ రూములను పరిశీలించి, టీవీఎంలోని పాఠశాలలోని ఏపీఓలకు ఎలక్షన్ ట్రైనింగ్ క్లాసులను పరిశీలించి, మినీ స్టేడియాన్ని పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో మధిర తహసీల్దార్ వెంకటేశ్వరరావు, ఎంపీడీవో సిలార్ సాహెబ్, కమిషనర్ అంబటి రమాదేవి, ప్రభుత్వ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## బీఆర్ఎస్‌తోనే మధిర అభివృద్ధి

- బీఆర్ఎస్ అభ్యర్థి లింగాల కమల్ రాజు

**నవతెలంగాణ-మధిర**



బీఆర్ఎస్ హయాంలోనే మధిర అని రంగాల్లో అభివృద్ధి సాధించిందని బీఆర్ఎస్ మధిర నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యరి లింగాల కమల్ రాజు అన్నారు. బుధవారం పట్టణంలో రెండవ వార్డులో ఆయన ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిరంతరం ప్రజలకు అందుబాటులో ఉండే తనను గెలిపించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో వార్డు కౌన్సిలర్ ఇక్బాల్, సొసైటీ అధ్యక్షులు బిక్కి ప్రసాద్, కరివేద సుధాకర్, మధిర మున్సిపల్ వైస్ చైర్ పర్సన్ విద్యాలత, పట్టణ అధ్యక్షులు కనుమూరి వెంకటేశ్వరరావు, అరిగే శ్రీనివాసరావు, తదితరులు పాల్గొన్నారు.

## నష్టపోయిన మిర్చి రైతులను ఆదుకోండి : సీపీఐ

**నవతెలంగాణ-బోనకల్**



మండలంలో నష్టపోయిన మిర్చి రైతులను ప్రభుత్వం వెంటనే ఆదుకోవాలని సీపీఐ మండల కార్యదర్శి యంగళ ఆనందరావు ప్రభుత్వాన్ని కోరారు. మండల పరిధిలోని రాపల్లి గ్రామంలో తెగులు, దోప్ప వైరస్ సోకిన పంటపొలాలను సిపిఐ బోనకల్లు మండల బందం బుధవారం పరిశీలించింది. ఈ సందర్భంగా సిపిఐ మండల కార్యదర్శి యంగల ఆనందరావు మాట్లాడుతూ గత రెండు సంవత్సరాల నుండి మిర్చి రైతులను వైరస్ ఎన్నో ఇబ్బందులకు గురి చేస్తుందన్నారు. 2021, 2022 సంవత్సరాల కాలంలో నల్ల నల్లి, ఎర్రనల్లి మిర్చి రైతులను అప్పుల పాలు చేసిందని పేర్కొన్నారు. ప్రతి సంవత్సరం ఏదో ఒక వైరస్ మిర్చి రైతులను నష్టపరుస్తూనే ఉందని తెలిపారు. అయినా వ్యవసాయ అధికారులు పట్టించుకోకపోవడం బాధాకరమన్నారు. ఇప్పటివరకు ఎర్ర నల్లి, నల్ల నల్లి ఎందుకు వస్తుందో తెలుసుకోకపోవడం శోచనీయమన్నారు. ఈ సంవత్సరం తెగులు, దొప్పలతో మిర్చి పంట మొత్తం దెబ్బతింటుందన్నారు. గత సంవత్సరంలో నష్టపోయిన రైతులకు ప్రభుత్వం ఏమాత్రం సహాయం చేయలేదని తెలిపారు. ఈ సంవత్సరం మిర్చి రైతులను ఆదుకోవాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందన్నారు. రాబోయే రోజుల్లో మిర్చి రైతుల కోసం పోరాటం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల సహాయ కార్యదర్శి ఆకేన పవన్, సిపిఐ గ్రామ శాఖ కార్యదర్శి ఏనుగు రామకృష్ణ, మండల నాయకులు ఏనుగు రవి, రైతులు గంగదేవుల రామకృష్ణ, గంగదేవుల నాగయ్య, చంపసాల వెంకటకృష్ణ, గంగ దేవల నరసింహ, కొండపనేని రాధాకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్‌లో చేరికలు



**నవతెలంగాణ-ఖమ్మం**

నగరంలోని 16 డివిజన్ కొత్తూరు, అగ్రహారం, ధంసలాపురం కాలనీలలో, పలువురు బీఆర్ఎస్, వివిధ పార్టీలకు చెందిన అగ్ర నాయకులు బుధవారం ధంసలాపురం గ్రామంలో మాజీ మంత్రి, కాంగ్రెస్ పార్టీ ఖమ్మం నియోజకవర్గ అభ్యర్థి తుమ్మల నాగేశ్వరరావు సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. పార్టీలో చేరిన వారిలో ధంసలాపురం మాజీ సర్పంచ్, మందడపు బ్రహ్మారెడ్డి, పొట్ట వెంకటేశ్వర్లు , వెంకటరామిరెడ్డి, రాజ వర్ధన్‌రెడ్డి, పసుపులేటి పాపయ్య, పసుపులేటి శ్రీను, పగిళ్ల రాఘవ, బొడ్డు ఉపేందర్, ఉప్పు నాగేశ్వరరావు, లకావత్ లచ్చ, గౌస్, వైసీపీ పార్టీ మాజీ పట్టణ అధ్యక్షులు తుమ్మ అప్పిరెడ్డి, మందడపు గోవిందరెడ్డితో పాటు సుమారు 100 కుటుంబాలు, పలు పార్టీలకు చెందిన డివిజన్ కమిటీ సీనియర్ నాయకులు ఉన్నారు. ఈ సందర్భంగా తుమ్మల మాట్లాడారు. రాబోయే ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీకి ఓటు వేసి గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ బాలసాని లక్ష్మీనారాయణ, జిల్లా పార్టీ అధ్యక్షులు, దుర్గాప్రసాద్, మాజీ మార్కెట్ కమిటీ చైర్మెన్, రాధా కిషోర్, పుచ్చకాయల వీరభద్రం, రమేష్‌రెడ్డి, కల్లూరి సోమనాథ్, బోడ శ్రావణ్, నరసింహారావు, జంగం భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

## బెల్టు షాపులపై దాడి

**నవతెలంగాణ-పెనుబల్లి**

పెనుబల్లి మండలం ముత్తగూడెం గ్రామంలో బెల్ట్ షాపులపై బుధవారం టాస్క్ ఫోర్స్ పోలీసుల దాడులు నిర్వహించారు. షాప్‌లో 34 మద్యం బాటిల్స్ స్వాధీనం చేసుకొని బెల్ట్ షాపు నిర్వహకురాలు మల్లాది సులోచనపై కేసు నమోదుచేశారు. మండల కేంద్రంలోని 200 బెల్టు షాపులను పోలీసులు గుర్తించి బైండ్ ఓవర్ కేసులు నమోదు చేశారు. కొందరు మోటార్ సైకిల్ పై వైన్ విక్రయాలు చేస్తున్నట్లు సమాచారం.

## ఠాగూర్ విద్యాసంస్థలో సైబర్ క్రైమ్ అవగాహనా సదస్సు

**నవతెలంగాణ-వైరాటౌన్**

స్థానిక ఠాగూర్ విద్యాసంస్థలకు చెందిన డిగ్రీ కళాశాల, క్రాంతి జూనియర్ కళాశాలల ఎన్ఎస్ఎస్ యూనిట్ ఆధ్వర్యంలో విద్యాసంస్థల కరస్పాండెంట్ సంక్రాంతి రవికుమార్ అధ్యక్షతన బుదవారం సైబర్ క్రైమ్ సమాచార అవగాహనా సదస్సు నిర్వహించారు. ఈ సదస్సుకు ముఖ్యఅతిథిగా హాజరైన క్రైమ్ డిపార్ట్మెంట్ ఏసీపి మాట్లాడుతూ నెట్ కనెక్షన్ ద్వారా మాత్రమే సైబర్ నేరాలకు పాల్పడడం జరుగుతుందని, ఫేస్బుక్, వాట్సాప్, డెస్క్ టాప్, ఇంస్టాగ్రామ్, మెసెంజర్, స్నాప్ చాట్ మొదలైన విభాగాల నుండి విభిన్న పద్ధతుల ద్వారా నేరాలకు పాల్పడుతున్నారని వివరించారు. సైబర్ నేరాల పట్ల వినియోగదారులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. క్రైమ్ డిపార్ట్మెంట్ సీఐ నరసింహారావు మాట్లాడుతూ సైబర్ క్రైమ్ నేరాలకు 1930 నెంబర్ కు డయల్ చేసి సమాచారం ఇవ్వాలని, అదేవిధంగా crime gove.in ద్వారా సమాచారం అందించ వచ్చని తెలిపారు. విద్యాసంస్థలు కరస్పాండెంట్ సంక్రాంతి రవికుమార్ మాట్లాడుతూ ముఖ్యంగా మొబైల్ కాల్స్ ద్వారా ఏటీఎం కార్డు నెంబర్ చెప్పడం ద్వారా ఆర్థికపరమైన మోసాలు జరుగుతున్నాయని, అనవసరమైన లింక్స్ ఓపెన్ చేయడం ద్వారా డబ్బులు పోగొట్టు కుంటున్నారని, వీటి పట్ల మొబైల్ ఫోన్ వినియోగదారులు జాగ్రత్తగా ఉండాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో క్రైమ్ డిపార్ట్మెంట్ ఎస్ఐ రంజిత్, ఏఎస్ఐ వెంకటనారాయణ, బాల్య, కృష్ణారావు, లింగారావు, విద్యార్థులు పాల్గొన్నారు.

## రైతులను ఆదుకునేది కాంగ్రెస్ ప్రభుత్వమే

- మల్లు నందిని విక్రమార్క



**నవతెలంగాణ-మధిర**

మధిర పట్టణంలో కాంగ్రెస్ పార్టీ గెలుపే లక్ష్యంగా మధిర మున్సిపాలిటీ పరిధిలోని ఇల్లందులపాడు గ్రామంలో మధిర నియోజకవర్గ శాసనసభ్యులు మల్లు భట్టి విక్రమార్క సతీమణి మల్లు నందిని విక్రమార్క బుధవారం ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఇందిరమ్మ రాజ్యం రావాలంటే కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావాలని, కాంగ్రెస్ పార్టీ హయాంలో నిరుపేదలకు ఇందిరమ్మ ఇండ్లు, రేషన్ కార్డు, ఆరోగ్య శ్రీ, పింఛన్లు, ఉద్యోగ అవకాశాలు తదితర సంక్షేమాలు పథకాలు అన్ని ఇచ్చిందని తలిపారు. వచ్చేది కాంగ్రెస్ ప్రభుత్వ మేనన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## విశ్రాంత ఉద్యోగుల క్రీడల పోటీలు విజయవంతం

**నవతెలంగాణ-వైరాటౌన్**

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విశ్రాంత ఉద్యోగుల మండల స్థాయి క్రీడల పోటీలను విజయవంతంగా నిర్వహించారు. ప్రభుత్వ విశ్రాంత ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో రాష్ట్రం, జిల్లా, మండల స్థాయిలలో నిర్వహిస్తున్న క్రీడల పోటీలలో భాగంగా వైరా మండల స్థాయిలో గెలుపొందిన విజేతల వివరాలు ఇలా ఉన్నాయి. చెస్ పోటీలో ప్రథమ యం.వాసుదాసు, ద్వితీయ టివికె సూరి, క్యారమ్స్ డబుల్స్ ప్రథమ ఎన్. పెంటయ్య, కె.పురుషోత్తంరావు ద్వితీయ పి.సత్యనారాయణ, వి.సత్యనారాయణ, క్యారమ్స్ సింగిల్స్ ప్రథమ ఎన్.పెంటయ్య, ద్వితీయ టివికె సూరి, పాటలు పోటీలో ప్రథమ యం.వాసుదాసు, ద్వితీయ చల్లా కృష్ణారావు విజేతలుగా నిలిచారు. మండల స్థాయిలో గెలుపొందిన విజేతలు జిల్లా స్థాయి పోటీలలో పాల్గొనుటకు అర్హులు.



## హోరెత్తిన సత్తుపల్లి నియోజకవర్గ కల్లూరు ప్రజా ఆశీర్వాద సభ

- కిలోమీటర్ల దూరం జనసందోహం - మంత్రి,ఎమ్మెల్యే, మధుప్రియ పాటకు చిందు

**నవతెలంగాణ కల్లూరు**

ప్రజా ఆశీర్వాద సభకు వచ్చిన ప్రజలను ఉత్తేజపరిచేందుకు రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్, సత్తుపల్లి శాసనసభ్యులు సండ్ర వెంకట వీరయ్య, మధుప్రియ పాటకు చిందువేయటంతో డాన్స్ చేయటంతో అభిమానులు ఆనందంతో ఉర్రుతలూగారు. దీంతో సభకు వచ్చిన ప్రజలలో మంచి స్పందన లభించింది. కింద కార్యకర్తలు కూడా డాన్స్ వేశారు. సభా ప్రాంగణం మొత్తం ప్రజలతో నిండిపోయి దాదాపు కిలోమీటర్ పొడవున జన సందోహం నిండిపోయారు. ఈ విధంగా సత్తుపల్లి ప్రజా ఆశీర్వాద సభ పూర్తి సక్సెస్ గా విజయవంతమైంది. నాయకులు అనుకున్న దాని కంటే ఎక్కువమంది జనం రావడంతో చేసిన ఏర్పాట్లు సరిపోక సభా ప్రాంగణం నుండి రోడ్డు వరకు జనం నిలిచిపోయారు. సభకు హాజరైన జనం చూసి ముఖ్యమంత్రి సైతం ఆనందంతో ఎమ్మెల్యే అత్యధిక మెజార్టీతో గెలవడం ఖాయమని స్పష్టం చేశారు.

## 4న భట్టి ఎన్నికల ప్రచారం

**నవతెలంగాణ-ముదిగొండ**

సీఎల్పీ నేత మధిర ఎమ్మెల్యే మల్లు భట్టి విక్రమార్క ఈనెల 4 నుండి మండలంలోని ఎన్నికల ప్రచారాన్ని ప్రారంభిస్తున్నట్లు మీడియా ఇన్చార్జ్ మల్లెల అజయ్ కుమార్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. 4న యడవల్లి యెగానంద నరసింహస్వామి ఆలయంలో భట్టి విక్రమార్క పూజలు నిర్వహించి ప్రచారాన్ని ప్రారంభిస్తున్నారని ఆయన పేర్కొన్నారు. యడవల్లి, పాతలక్ష్మీపురం, మేడేపల్లి, ధనియాలగూడెం, కట్టకూరు, సీతారాంపురం మాదాపురం గ్రామాల్లో నిర్వహించే ఎన్నికల ప్రచారంలో పార్టీ కార్యకర్తలు, నాయకులు ప్రజలు అధికసంఖ్యలో పాల్గొని కోరారు.

## హత్యా రాజకీయాలు ప్రోత్సహించవద్దు

**రాష్ట్ర విత్తనాభివృద్ధి సంస్థ చైర్మన్ కొండబాల కోటేశ్వరరావు**

**నవతెలంగాణ-ఎర్రుపాలెం**

ప్రశాంతంగా ఉన్న తెలంగాణ రాష్ట్రంలో హత్య రాజకీయాలను ప్రోత్సహించ వద్దని, ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు జరిగేలా చూడాలని రాష్ట్ర విత్తనాభివృద్ధి సంస్థ చైర్మన్ కొండబాల కోటేశ్వరరావు అన్నారు. ఎర్రుపాలెం టిఆర్ఎస్ పార్టీ కార్యాలయం నందు జరిగిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో కోటేశ్వరరావు మాట్లాడుతూ త్వరలో జరగనున్న శాసన సభ ఎన్నికలలో మూడోసారి కేసీఆర్ ముఖ్యమంత్రి కావాలని ప్రజలు కోరుకుంటున్నారని, హ్యాట్రిక్ విజయం సాధించనున్నట్లు తెలిపారు. రైతులకు విద్యుత్తుకు ఎటువంటి అంతరాయం లేకుండా 24 గంటలు అందిస్తున్నామని భారత దేశంలో ప్రధానమంత్రి ప్రాతినిధ్యం వహిస్తున్న గుజరాత్ రాష్ట్రంలో కూడా కరెంటు కొరత ఉందని అ న్నారు. కాంగ్రెస్ పార్టీ కర్ణాటక లో ఐదు గంటలే కరెంటు సరఫరా చేస్తున్నారని, అక్కడి రైతులు ఆందోళన చేస్తున్నారని అన్నారు. కారు గుర్తుపై ఓటు వేసి కమల్ రాజుని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మధిర మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ చావా రామకృష్ణ, ఎంపీపీ దేవరకొండ శిరీష, జడ్పిటిసి శీలం కవిత, పార్టీ మండల అధ్యక్షుడు పంబి సాంబశివరావు, స్థానిక సర్పంచ్ మొగిలి అప్పారావు పాల్గొన్నారు.

## డీవైఎఫ్ఐది అలుపెరగని పోరాటం

**నిరుద్యోగ, యువత సమస్యలపై**

**అమరవీరుల పోరాట స్ఫూర్తితో పోరాడుతా**

**ఘనంగా డివైఎఫ్ఐ 43వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు**

**నవతెలంగాణ-ఖమ్మం**

దేశంలో నలభై మూడేళ్ల యువజనోద్యమంలో డివైఎఫ్ఐ అలుపెరగని పోరాటం చేసిందని, నిరుద్యోగులు, యువత సమస్యలపై అమరవీరుల పోరాట స్ఫూర్తితో పోరాడుతామని, జిల్లాలో ఘనంగా డివైఎఫ్ఐ 43వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు నిర్వహిస్తున్నట్లు జిల్లా కార్యదర్శి షేక్ బషీరుద్దీన్ తెలిపారు. బుధవారం ఖమ్మంలోని డివైఎఫ్ఐ 43వ ఆవిర్భావ దినోత్సవాల సందర్భంగా సుందరయ్య భవన్‌లో జిల్లా ఉపాధ్యక్షుడు భూక్యా ఉపేందర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా డివైఎఫ్ఐ రాష్ట్ర కమిటీ సభ్యులు చింతల రమేష్ అధ్యక్షతన సభ నిర్వహించారు. ఈ సందర్భంగా షేక్ బషీరుద్దీన్ మాట్లాడుతూ సంఘం 1980, నవంబర్ 1, 2, 3 తేదీలలో లుదియానాలో ఏర్పడిందని, యువజనోద్యమంలో అనేక మంది అమరవీరులు త్యాగం చేసిన వాళ్ళ ప్రాణాలను అర్పించారని తెలిపారు. నాటి నుండి నేటి వరకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలపై అనేక సమరశీల పోరాటాలు చేసి దేశంలోనే అతిపెద్ద యువజన సంఘంగా నిలిచిందన్నారు. భవిష్యత్‌లో కుడా అమరవీరుల స్ఫూర్తితో నేడు నిరుద్యోగులు, యువతి, యువకులు ఎదుర్కొంటున్న సమస్యలపై సమరశీల పోరాటాలు చేస్తామని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు పోనుకుల సుధాకర్, జిల్లా నాయకులు కూరపాటి శ్రీను, కొంగర నవీన్, యాట రాజేష్, యర్రా సాయి, సారంగి పాపారావు, లక్ష్మణ్, నరేష్, సురేష్, ప్రవీణ్, కుమార్, వేణు తదితరులు పాల్గొన్నారు.

## మద్యం సీసాలు పట్టివేత

**నవతెలంగాణ-కారేపల్లి**

కారేపల్లి మండలం మాణిక్యారంలో బుధవారం అక్రమంగా ఉంచిన మద్యం సీసాలను కారేపల్లి పోలీసులు పట్టుకున్నారు. గ్రామంలో బెల్టు షాపు నిర్వహిస్తున్న భూక్యా నాగులు మద్యం అమ్మకాలు జరుపుతున్నాడని సమాచారంతో కారేపల్లి ఎస్సై పుష్పాల రామారావు ఆధ్వర్యంలో పోలీసులు దాడి జరిపి షాపులో ఉన్న 24 మద్యం సీసాలను పట్టుకున్నారు. దీనిపై భూక్యా నాగులుపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు.

# సత్తుపల్లి అసెంబ్లీ బరిలో 'సీపీఐ(ఎం)'

**– ఆ పార్టీ జిల్లా నాయకుడు పాండురంగారావు**

**నవతెలంగాణ-సత్తుపల్లి**



సత్తుపల్లి అసెంబ్లీ స్థానానికి సీపీఐ(ఎం) పోటీ చేయనుందని ఆ పార్టీ జిల్లా నాయకుడు మోరంపూడి పాండురంగారావు తెలిపారు. బుధవారం స్థానిక రావి వీరవెంకయ్యభవన్‌లో జరిగిన సీపీఐ(ఎం) పట్టణ కమిటీ ముఖ్య నాయకుల సమావేశంలో పాండురంగారావు మాట్లాడారు. కలిసొచ్చే వామపక్షాలను, అభ్యుదయ సంఘాలను కలుపుకొని ఈ ఎన్నికల్లో పాల్గొంటామన్నారు. బీఆర్ఎస్, కాంగ్రెస్, బీజేపీ పార్టీలు అధికారంలో ఉన్నప్పుడు శ్రామిక వర్గాలను దోపిడీ చేశారన్నారు. అవినీతి, అక్రమాల ఊబిలో కూరుకుపోయి నీతిమాలిన రాజకీయాలు చేస్తూ ఎన్నికల సమయంలో ఉత్తుత్తి హామీలు ఇచ్చి తెలంగాణ ప్రజలను మరోసారి మోసం చేసేందుకు కంకణం కట్టుకున్నారని విమర్శించారు. ప్రజలు వారి మాటలు, హామీలు నమ్మి మోసపోవద్దని పాండురంగారావు అన్నారు. పొత్తులు, ఎత్తులు అంటూ కమ్యూనిస్టులను మోసం చేశామంటూ కాంగ్రెస్, బీఆర్ఎస్‌లు భావిస్తున్నాయన్నారు. కమ్యూనిస్టులపై తప్పుడు ప్రచారాలు చేస్తున్నారని మండిపడ్డారు. కమ్యూనిస్టులు ఒంటరి వారు కాదని, మాతో శ్రామికవర్గం వెన్నుదన్నుగా ఉందన్నారు. మా బలమేంటో రానున్న ఎన్నికల్లో చూపిస్తామని ఆయన అన్నారు. ఈ సమావేశంలో సీపీఐ(ఎం) నాయకులు కొలికపోగు సర్వేశ్వరరావు, మీసాల వెంకటరావు, చావా రమేష్, వలీ, వెంకట్రావు, కుమారి, యూనీస్ పాల్గొన్నారు.

## పలు కుటుంబాలకు పరామర్శ

**నవతెలంగాణ -ఎర్రుపాలెం**

ఎర్రుపాలంలో ఇటీవల మృతి చెందిన పలు కుటుంబాలను మధిర శాసనసభ్యులు మల్లు భట్టి విక్రమార్క సతీమణి, అమ్మ ఫౌండేషన్ చైర్మెన్ మల్లు నందిని బుధవారం పరామర్శించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు షేక్ ఇస్మాయిల్, బండారు నరసింహారావు, మల్లెల లక్ష్మణరావు, కడియం శ్రీనివాసరావు, వెంకట నర్సయ్య, షా బాషా, గుడేటి బాబు, జనార్ధన్, వెంకటరత్నం, జానకి శివ, బొర్రా వెంకటనారాయణ, వేములపల్లి వాసు, కొండా, కృష్ణారావు, శీలం శ్రీనివాసరెడ్డి, సాయి తదితరులు పాల్గొన్నారు.

## ప్రపంచశాంతికి మద్దతిద్దాం

**సీపీఐ(ఎం) శాంతి ర్యాలీ జిల్లా కమిటీ సభ్యులు చలమాల**

**నవతెలంగాణ-వేంసూరు**

ప్రపంచ శాంతికి మద్దతిద్దామని సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు చలమాల విఠల్‌రావు పిలుపునిచ్చారు. పాలస్తీనాకు మద్దతుగా సీపీఐ(ఎం) రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు మండల పరిధిలోని శంభునిగూడెం గ్రామ శాఖ ఆధ్వర్యంలో బుధవారం ప్రపంచ శాంతి వర్ధిల్లాలని కోరుతూ గ్రామంలో ప్రదర్శన నిర్వహించారు. ఈ సందర్భంగా సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు చలమాల విఠల్‌రావు మాట్లాడుతూ ఇజ్రాయిల్ దేశం చేస్తున్న భౌతిక దాడులకు హత్యలను ఖండిస్తూ రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు కార్యక్రమాలు చేపట్టినట్టు తెలిపారు. ప్రపంచ శాంతిని కోరుతూ శాంతి ప్రదర్శనలు నిర్వహిస్తున్నామన్నారు. కేంద్ర ప్రభుత్వం మౌనం పాలస్తీనాకు మద్దతు తెలపాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) మండల కార్యదర్శి అరవపల్లి జగన్ మోహన్‌రావు, సీనియర్ నాయకులు అరవపల్లి గోపాలరావు, వల్లూరి చంద్రశేఖర్, నున్న సత్యం, సాయిని వెంకటేశ్వరరావు, గడిపర్తి మోహన్‌రావు తదితరులు పాల్గొన్నారు.

# అమెరికాకు మన సంక్రాంతి రవి



**ఉమ్మడి ఖమ్మం జిల్లా నుండి**

**ఎంపికైన తొలి ఉపాధ్యాయుడు**

**నవతెలంగాణ-కొణిజర్ల**

అమెరికా ప్రభుత్వ విద్యా విభాగం ప్రతి సంవత్సరం 70 దేశాల నుండి ఉపాధ్యాయులను ETEA (Fulbright Teaching Excellence and Acheivement%) కార్యక్రమం కోసం ఎంపిక చేస్తుంది. ఈ సంవత్సరం మన భారత దేశం నుండి ఆరుగురు ఉపాధ్యాయులను ఎంపిక చేయగా, వారిలో ఖమ్మం జిల్లా కొణిజర్ల మండలం లాలాపురానికి చెందిన సంక్రాంతి రవికుమార్ అనే ఆంగ్ల ఉపాధ్యాయుడు ఎంపికయ్యారు. ఈ కార్యక్రమానికి ఉమ్మడి ఖమ్మం జిల్లా నుండి ఎంపిక అయిన తొలి ఉపాధ్యాయుడు సంక్రాంతి రవి కుమార్ కావడం జిల్లాకు గర్వ కారణం.

అమెరికా ప్రభుత్వ విద్యా శాఖ ప్రతి ఏటా దాదాపు 70 దేశాల నుండి వివిధ సబ్జెక్ట్ లను బోధించే ఉపాధ్యాయులను ఎంపిక చేస్తుంది. ఇలా ఎంపిక చేసుకున్న ఉపాధ్యాయులను Fulbright స్కాలర్‌షిప్ మంజూరు చేసి అమెరికా దేశానికి తీసుకెళ్తారు. అక్కడ ఎశ్వ విద్యాలయాల్లో ఒక దానిలో వారికి "ఇంటర్నేషనల్ టీచర్స్" 45 రోజుల పాటు సెమినార్లు, వర్క్ షాప్ లు నిర్వహిస్తారు. వీటి ద్వారా వివిధ రకాల ఆధునిక బోధనా పద్ధతులను చర్చించడం జరుగుతుంది. బోధనా సామగ్రి తయారు చేయడం వాటిని ఎలా ఉపయోగించాలో చర్చించడం జరుగుతుంది....అమెరికా ప్రభుత్వ పాఠశాలలో తరగతులను పరిశీలించడంతో పాటు, అక్కడి విద్యార్థులతో ముచ్చటించడం, అవసరమైన చోట బోధన కూడా చేయించడం ఈ కార్యక్రమం లో బాగం.అంతే కాకుండా వివిధ దేశాల నుండి వచ్చిన ఉపాధ్యాయుల బోధనానుభవాలను పంచుకోవడం తద్వారా వాటిలోని అనుకూల అంశాలను తెలుసుకొని స్వదేశానికి వచ్చిన తర్వాత తమ తమ తరగతిలో అమలు చేసే అవకాశం వారికి కలుగుతుంది. అలాగే వివిధ దేశాల్లో ఉపాధ్యాయ, విద్యార్థి నిష్పత్తి ఏ విధంగా ఉందో తెలుసుకోవనే అవకాశం ఉంటుంది. ఈ కార్యక్రమంలో ప్రధానంగా శాస్త్ర, సాంకేతిక పరికరాలను తరగతి ! అనుసంధానించడం ద్వారా వివిధ సబ్జెక్ట్ లను ఎలా బోధించ వచ్చో అనేది చర్చించడం జరుగుతుంది. విద్యా రంగంలో బాలికల కోసం ప్రత్యేకంగా ఎలాంటి చర్యలు తీసుకోవాలో, ఈ విషయంలో వివిధ దేశాల అనుభవాలను అందరితో పంచుకోవడం ద్వారా బాలికా విద్య అభివృద్ధికి ఎలా కృషి చేయాలో చర్చించడం జరుగుతుంది. దీని కోసం ప్రత్యేకంగా ఒక కార్యక్రమం రూపొందించబడింది. వివిధ దేశాల సంస్కృతుల ను ప్రతిబింబించేలా, ప్రదర్శించేలా ఆయా సంస్కృతులను గౌరవించే అవకాశం కలిగించడం ఈ పర్యటనలో మరొక ముఖ్యమైన అంశం. తద్వారా వివిధ దేశాల సంస్కృతుల పట్ల సామరస్యం పెంపొందించడం దీనిలో ప్రధానమైంది.అమెరికా నుంది తిరిగి వచ్చిన తర్వాత వివిధ సందర్భాల్లో అమెరికా ప్రభుత్వ ప్రాయోజిత విద్యా సంబంధిత ప్రాజెక్ట్ లు ఏమైనా స్వదేశం లో చేయడానికి, దానికి సంబంధించిన గ్రాంటుల కోసం వీరు పోటీ పడవచ్చు...ఎంపిక విధానం: ప్రతి సంవత్సరం లేదా ప్రతి రెండు సంవత్సరాలకు ఒకసారి అమెరికా ప్రభుత్వ విద్యా విభాగం IREX ఈ FTEA కార్యక్రమంలో పాల్గొనే అర్హత కలిగిన ఉపాధ్యాయుల ఎంపిక కోసం ఒక నోటిఫికేషన్ విడుదల చేస్తుంది. ఆసక్తి కలిగిన హైస్కూల్ స్థాయి ఉపాధ్యాయులు ఆన్లైన్ పద్ధతిలో దరఖాస్తు చేసుకుంటారు. నిర్దీత సమయంలో వచ్చిన ఎలాటి దరఖాస్తులలో కేవలం 30 మందిని మాత్రమే 1:5 నిష్పత్తిలో ఇంటర్వ్యూకి ఎంపిక చేస్తారు. వారిలో కేవలం 10 మందిని మాత్రమే తర్వాతి దశకు ఎంపిక చేసి వారిని TOEFL పరీక్ష రాయిస్తారు. తర్వాత వారిలో కేవలం 6 గురు మాత్రమే అమెరికా వెళ్ళి అవకాశం అందుకుంటారు. అమెరికా పర్యటనకు బయలుదేరి ముందు వీరికి రెండు సార్లు ఆయా కార్యక్రమాల పైన అవగాహనా సదస్సులు నిర్వహిస్తారు.

**జిల్లా విద్యా శాఖకు గర్వ కారణం: డీఈవో సోమ శేఖర శర్మ**

అమెరికా ప్రభుత్వం నిర్వహించే అత్యంత ప్రతిష్టాత్మకమైన FTEA కార్యక్రమానికి భారత దేశ నుండి ఎంపిక అయిన ఆరుగురు ఉపాధ్యాయులతో జిల్లాకి చెందిన ప్రభుత్వ ఉపాధ్యాయుడు సంక్రాంతి రవి కుమార్ ఉండటం జిల్లా విద్యా రంగానికి గర్వకారణం అన్నారు. ఈ ఎంపిక ప్రభుత్వ ఉపాధ్యాయుల స్థాయిని తెలియచేస్తుంది అని అన్నారు. ఉపాధ్యాయుల బోధనా సామర్థ్యాలను పెంచడానికి ప్రభుత్వం నిరంతరం శిక్షణా కార్యక్రమాలను నిర్వహిస్తోందని, వాటి వలన ఉపాధ్యాయుల బోధనా సామర్థ్యం పెరుగుతోంది అనడానికి ఈ ఎంపిక ఒక నిదర్శనం అన్నారు. రవికుమార్ ఆంగ్ల బాషా బోధన కు సంబంధించిన అనేక శిక్షణ కార్యక్రమాలలో రాష్ట్ర మరియు ఇల్లా స్థాయి రిసోర్స్ పర్సన్‌గా సేవలు అందించారని, ఇప్పుడు అంతర్జాతీయ స్థాయి కార్యక్రమానికి ఎంపిక అవడం సంతోషకరం అన్నారు. అంతర్జాతీయ స్థాయి వేదికల నుండి నేర్చుకున్న..విషయాలను స్థానిక అవసరాలకు అన్వయించి మన ఉపాధ్యాయులకు, విద్యార్థులకు ఉపయోగ పడేలా కృషి చేయాలని రవి కుమార్‌ను కోరారు.

**మరింత బాధ్యతను పెంచింది : రవికుమార్**

అమెరికా ప్రభుత్వ కార్యక్రమానికి ఎంపిక కావడం బోధనలో మరింత బాధ్యతాయుతంగా వ్యవహరించే లా చేస్తుంది. బోధన పద్ధతులలోని వస్తున్న నవీన మరియు సృజనాత్మక పద్ధతులను ఈ కార్యక్రమం ద్వారా తెలుసుకునే అవకాశం దక్కుతుంది అని ఆశిస్తున్నా. కూసుమంచి ఉన్నత పాఠశాల లో విద్యార్థులకు ఉపయోగపడే వివిధ కార్యక్రమాల నిర్వహణ, పాఠశాల అభివృద్ధిలో కమ్యూనిటీ – భాగస్వామ్యం పెరిగేలా సహకరించడం, బోధన లో నూతన పద్ధతులు అనుసరించడు అనేక సంవత్సరాలుగా ఉపాధ్యాయ శిక్షణలలో రిసోర్స్ పర్సన్‌గా రాష్ట్ర, జిల్లా స్థాయిలో వ్యవహరించడం, జిల్లాకు చెందిన ఆంగ్ల ఉపాధ్యాయుల సహకారంతోపాటు అన్ని కలిసి నా ఎంపికకు దోహదం చేశాయి. ఈ క్రమంలో తోడ్పాటు అందించిన జాతీయ ఉత్తమ ఉపాధ్యాయురాలు బి. ఆశా రాణి, ELTA రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె. వినయదర్ రాజు, సహ ఉపాధ్యాయులు, విద్యార్థులు, అధికారులు అందరికి ధన్యవాదాలు తెలిపారు.